# మీ రూపం ద్వారా బాబా రూపాన్ని ప్రత్యక్షం చేయండి అప్పుడే ప్రత్యక్షత యొక్క నగాడా మ్రోగుతుంది ... 18-1-97

ఈరోజు బాప్‌దాదా రెండు విశాలసభలను చూస్తున్నారు. 1. సాకారంలో మీరందరు ఎదురుగా ఉన్నారు మరియు 2. అవ్యక్తరూపం యొక్క విశాలసభను చూస్తున్నారు. నలువైపుల పిల్లలందరు ఈ సమయంలో అవ్యక్తరూపంలో బాబాని సన్ముఖంగా (ఎదురుగా) చూస్తున్నారు మరియు వింటున్నారు. రెండు సభలు ఒకదానికంటే ఒకటి ప్రియమైనవి. ఈరోజు విశేషంగా అందరి మనస్సులో బ్రహ్మాబాబా యొక్క స్మృతి నిండి ఉంది. ఎందుకంటే బ్రహ్మాబాబాకి ఈ డ్రామాలో విశేషమైన పాత్ర ఉంది. అందరికి మనస్సులో బ్రహ్మాబాబాపై స్నేహం ఉంది ఎందుకంటే బ్రహ్మాబాబాకి కూడా ఒక్కొక్క బిడ్డ అంటే చాలా ఇష్టం. ఎలా అయితే పిల్లలైన మీరు ఇక్కడ సాకారంలో బ్రహ్మాబాబా యొక్క గుణాలు మరియు కర్తవ్యం స్మృతి చేస్తున్నారో అదేవిధంగా బ్రహ్మాబాబా కూడా పిల్లలైన మీ యొక్క విశేషతలు గురించి, సేవ గురించి మహిమ చేస్తున్నారు. కనుక బ్రహ్మాబాబా యొక్క అవ్యక్తధ్వని మీ  అందరికీ చేరుకుంటుందా? మీరందరు అమృతవేళ నుండి ఏవైతే మధురాతి మధురమైన విషయాలు లేక మధురమైన నిందలు కూడా ఇస్తున్నారు. అవన్నీ వింటూ బ్రహ్మాబాబా నవ్వుకుంటున్నారు మరియు ఏమి గుణాలు పాడుతున్నారు? ఓహో నా యొక్క ప్రియమైన, గారాభమైన పిల్లలూ! బాబాని ప్రత్యక్షం చేసే పిల్లలూ ఓహో!!. బ్రహ్మాబాబా ఇప్పుడు పిల్లలపై ఏమి శుభ ఆశలు పెట్టుకుంటున్నారో తెలుసా?

బాబా ఇదే కోరుకుంటున్నారు - నా యొక్క ప్రతి బిడ్డ తన యొక్క మూర్తి ద్వారా బాబా చిత్రాన్ని చూపించాలి. ఎవరు చూసినా, ఎవరు సంబంధంలోకి వచ్చినా వారు మిమ్మల్ని చూసి మిమ్మల్ని మర్చిపోవాలి, బాబా కనిపించాలి. అప్పుడే సమయం  సమాప్తి అవుతుంది. అందరి మనస్సు నుండి ఇదే ధ్వని కావాలి - మా  బాబా వచ్చారు, మా తండ్రి అని. బ్రహ్మాకుమారీల బాబా కాదు, మా బాబా అని రావాలి. ఎప్పుడైతే అందరి మనస్సుల నుండి నా బాబా అనే మాట వస్తుందో ఈ ధ్వనియే నలువైపుల నగాధా మ్రోగిస్తుంది. విజ్ఞాన సాధనాలు ఏవైతే ఉన్నాయో ఆ సాధనాల ద్వారా కూడా ఈ నగాధా మ్రోగుతుంది - మా  తండ్రి వచ్చారు అని. ఇప్పుడు ఏదైతే చేస్తున్నారో చాలా మంచిగా చేసారు మరియు చేస్తున్నారు. కానీ ఇప్పుడు అందరు కలిసి నగాధా మ్రోగించాలి. ఎక్కడ ధ్వని వింటున్నా ఒకే ధ్వని వింటారు. రావలసిన వారు వచ్చేసారు అనే మాట రావటాన్నే బాబా యొక్క స్పష్ట ప్రత్యక్షత అని అంటారు. ఇప్పుడు పేరు ప్రత్యక్షం అయ్యింది. మొదటి అడుగు పేరు ప్రసిద్ధం అయ్యింది, బ్రహ్మాకుమారీ , బ్రహ్మాకుమారులు మంచి పని చేస్తున్నారు అని. విద్యాలయం యొక్క లేదా కార్యం యొక్క  జ్ఞానం యొక్క మహిమ ఇప్పుడు చేస్తున్నారు, సంతోషిస్తున్నారు. ఇలాంటి కార్యం ఎవరూ చేయలేరు అని భావిస్తున్నారు. ఇంతవరకు చేరుకున్నారు. ఈ విషయం స్పష్టం అయ్యింది. నలువైపుల ఈ విషయానికి మహిమ జరుగుతుంది. ఇప్పుడు కొద్దికొద్దిగా పరదా తెరుచుకుంటుంది కానీ స్పష్టంగా తెరుచుకోలేదు. వీరి వెన్నెముకగా ఏదో శక్తి ఉంది అనుకుంటున్నారు, కానీ  వారే బాప్‌దాదా మరియు మనం కూడా బాబా నుండి వారసత్వం తీసుకోవాలి అని ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి రావాలి, ఇప్పుడు ఇది జరగాలి. ఒక అడుగు వేస్తున్నారు. ఆ ఒక అడుగు - సహయోగం యొక్క అడుగు. సహయోగి అయ్యారు అనే ప్రమాణ

Created by Universal Document Converter

లోపల కలుగుతుంది. ఇప్పుడు రెండవ అడుగు – స్వయం వారసత్వం తీసుకోవడానికి ఉత్సాహంతో రావాలి. ఎప్పుడైతే ఈ రెండు అడుగులు కలుస్తాయో అప్పుడే నలువైపుల బాజాలు మ్రోగుతాయి. ఏమి బాజా మ్రోగుతుంది? – "నా బాబా". మీ బాబా కాదు, నా బాబా అని. ఎలా అయితే కార్యం యొక్క మహిమ చేస్తారో అదేవిధంగా చేసి చేయించే బాబా యొక్క మహిమ పాడాలి. ఇది జరగనున్నదే. మీకు కూడా ఈ దృశ్యం కళ్ళ ఎదురుగా వస్తుందా? మనస్సులోకి, బుద్ధిలోకి కూడా వస్తుంది కదా! ఎందుకంటే పిల్లలందరికి వారసత్వం ఇవ్వడానికి బాబా మరియు దాదా వచ్చారు. ముక్తి అయినా, జీవన్ముక్తి అయినా వారసత్వం తప్పకుండా లభిస్తుంది. ఎవరు వంచితంగా ఉండరు ఎందుకంటే బాబా బేహద్ తండ్రి, బేహద్ యజమాని కనుక బేహద్‌గా అందరూ వారసత్వం తీసుకోవలసిందే. యోగబలం ద్వారా తమ జన్మజన్మల పాపాలు తొలగించుకోలేకపోవచ్చు కానీ కేవలం బాబా వచ్చారు అని ఇంతవరకు అయితే తెలుసుకున్నారు కనుక ఇలా ఏదోకవిధంగా తెలుసుకోవడం ద్వారా, గ్రహించటం ద్వారా వారసత్వానికి అధికారిగా అయిపోతారు. ఎలా అయితే బాబాకి బేహద్‌వారసత్వం ఇవ్వాలనే సంకల్పం ఉంది మరియు నిశ్చితం కూడా అయిపోయింది. అదేవిధంగా మీ అందరి మనస్సులో మన యొక్క సోదరి సోదరులందరు బేహద్ వారసత్వానికి అధికారిగా కావాలనే శుభభావన, శుభకామన ఉత్పన్నం అవుతుందా? ఈ శుభభావన, శుభకామన ఎప్పటివరకు ప్రత్యక్షం చేస్తారు? దీని తారీఖు మొదట మీ మనస్సులో నిర్ణయించుకోండి. సంఘటన కంటే ముందు మనస్సులో నిర్ణయించుకోండి. తర్వాత సంఘటనలోకి తీసుకువస్తే వినాశనం యొక్క తారీఖు స్వతహాగానే స్పష్టం అయిపోతుంది. దీని గురించి చింతించకండి. దయ వస్తుందా లేక మేమైతే అధికారి అయిపోయాము అనే ఆనందంలో ఉంటున్నారా? ఆనందంలో ఉండండి, చాలా మంచిది కానీ దయాహృదయుడైన తండ్రి యొక్క పిల్లలు కనుక బేహద్ ఆత్మలపై దయ చూపించండి. ఎప్పుడైతే ఇతరులపై దయ వస్తుందో అప్పుడు స్వయంపై స్వయానికి దయ మొదటే వస్తుంది. ఇక మరల చిన్న విషయం గురించి మీరు ఏదైతే పురుషార్థం చేస్తున్నారో అది చేయవలసిన అవసరం ఉండదు. మాస్టర్ దయాహృదయులు అవ్వండి. ఈ గుణాన్ని ప్రత్యక్షం చేయండి. ఇతరులపై దయ చూపించటం ద్వారా స్వయంపై స్వతహాగానే దయ వచ్చేస్తుంది.

బాప్‌దాదా ఇంతకుముందు కూడా చెప్పారు – బాప్‌దాదాకి పిల్లల యొక్క ఒక విషయం మంచిగా అనిపించటంలేదు అని అది ఏమిటో తెలుసా? బాప్‌దాదాకి పిల్లలు శ్రమ చేయటం లేదా మాటిమాటికి యుద్ధం చేయటం మంచిగా అనిపించటంలేదు. బాబా కూడా ఓ నా యొక్క యోగీ పిల్లలు అంటున్నారు కానీ యుద్ధం చేసే వీరులు అనటంలేదు. యోగి పిల్లల యొక్క పని ఏమిటి? యుద్ధం చేయటం మంచిగా అనిపిస్తుందా? అలజడి కూడా అయిపోతున్నారు మరియు మరలా యుద్ధం చేస్తున్నారు. ఈరోజు యుద్ధం చేయము అని ప్రతిజ్ఞ చేస్తున్నారు మరియు మరలా యుద్ధం కూడా చేస్తున్నారు. ఈరోజు యుద్ధం చేయము అని ప్రతిజ్ఞ చేస్తున్నారు మరలా కొంచెం సమయం తర్వాత యోగికి బదులు యుద్ధవీరులుగా అయిపోతున్నారు. ఇది ఎందుకు? బాప్‌దాదా చెప్తున్నారు, పిల్లలకి యోగంతో ప్రేమ తక్కువగా ఉంది, యుద్ధంతో ప్రేమ ఎక్కువగా ఉంది అని. కనుక ఈరోజు నుండి ఏమి చేస్తారు? వీరులుగా అవుతారా లేక నిరంతర యోగి అవుతారా?

Created by Universal Document Converter

బాప్‌దాదా చూస్తున్నారు - జనవరి 18తారీఖులు ఎన్ని గడిచిపోయినవి! మరియు విశేషంగా బ్రహ్మాబాబా పిల్లలైన మిమ్మల్ని ఆహ్వానం చేస్తున్నారు, నా యొక్క గారాభ పిల్లలూ, నా సమానంగా తయారయ్యి వతనానికి రండి అని. వతనం ఇష్టం అనిపించటం లేదా? యుద్ధం చేయడమే ఇష్టం అనిపిస్తుందా? యుద్ధం చేయకండి. ఈరోజు నుండి యుద్ధం చేయటం సమాప్తి చేయండి. చేస్తారా? అలాగే అని చెప్పండి.మరలా అక్కడికి వెళ్ళి మాయ వచ్చేసింది, యుద్ధం చేసి ప్రారద్రోలాము అని ఉత్తరాలు వ్రాయకండి. కొంతమందికి స్వయం యొక్క మాయ వస్తుంది మరికొంతమంది ఇతరుల మాయ చూసి స్వయం కూడా మాయా ప్రభావంలోకి వచ్చేస్తున్నారు. ఇది ఎందుకు, ఇది ఏమిటి..... ఇలా ఇతరుల మాయ తమలోకి తీసుకువస్తున్నారు. ఇది కూడా చేయకూడదు. మాయ నుండి విడిపించటం బాబా యొక్క పని, మీరు స్వ పురుషార్ధంలో తీవ్రంగా అవ్వండి. మీ యొక్క తరంగాల ద్వారా, సంకల్పం ద్వారా, శుభ భావన ద్వారా ఇతరుల మాయ స్వతహాగానే పారిపోతుంది. ఒకవేళ ఎందుకు, ఏమిటి అనే విషయాలలోకి వెళ్తే మీ యొక్క మాయ తొలగదు మరియు ఇతరుల యొక్క మాయ కూడా తొలగదు. ఎలా అయితే ఇప్పుడు క్రొత్త సంవత్సరంలో పాత సంవత్సరానికి వీడ్కోలు ఇచ్చారు కదా! ఇప్పుడు 96 సంవత్సరం అనరు 97 అంటారు కదా! ఎవరైనా పొరపాటుగా 96 అని అన్నా కాదు 97 అంటారు కదా! అదేవిధంగా ఈరోజు ఎందుకు, ఏమిటి, ఇలా, అలా ఈ మాటలకు వీడ్కోలు ఇచ్చేయండి. ప్రశ్నార్ధకం పెట్టకండి, బిందువు పెట్టండి. ప్రశ్నార్ధకం పెట్టారు అంటే వ్యర్ధఖాతా ప్రారంభం అవుతుంది మరియు ఎప్పుడైతే వ్యర్ధఖాతా ప్రారంభం అవుతుందో ఇక సమర్ధఖాతా సమాప్తి అయిపోతుంది. మరియు ఎక్కడ సమర్ధత సమాప్తి అయిపోతుందో అక్కడ రకరకాల రూపాల ద్వారా, రకరకాల పరిస్థితుల ద్వారా మాయ తన యొక్క గ్రాహకులుగా తయారు చేస్తుంది. మరలా ఎలా అవుతున్నారు? యోగిగా అవుతున్నారా లేదా వీరులుగా అవుతున్నారా? వీరులుగా అవ్వకూడదు. పక్కా ప్రతిజ్ఞ చేసుకున్నారా? లేదా బాప్‌దాదా చెప్తుంటే అవును అంటున్నారా? పక్కాగా చేసుకున్నారా? మరలా మీ దేశానికి వెళ్ళిన తర్వాత పచ్చిగా అయిపోతారా? శక్తులు ఏమి అంటున్నారు? అవుతారా లేక లేదా? అందరు అవును అనటం లేదు అంటే కొద్దిగా ఏదైనా ఉందా! (అందరు అలాగే అన్నారు) చూసుకోండి. టి.విలో ఫోటో వచ్చేస్తుంది. తర్వాత బాప్‌దాదా టి.వి క్యాసెట్ పంపిస్తారు. ఎందుకంటే బాబా ప్రతి పిల్లవాడి వెంట ఉంటారు. క్రొత్తవారైనా, పాత వారైనా కానీ ఎవరైతే మనస్సుతో నా బాబా అంటున్నారో కేవలం వినటమే కాదు కానీ అంగీకరించారు మరియు అంగీకరించి నడుస్తున్నారో వారందరితో బాబాకి మనస్పూర్వక ప్రేమ ఉంది. కేవలం మాట మాత్రపు ప్రేమ కాదు. బాప్‌దాదా పిల్లల యొక్క ఆటలు చాలా చూస్తూంటారు - ఈరోజు అంటారు, బాబా, ఓ నా బాబా, ఓ నా మధురమైన బాబా, ఏం చెప్పను, నీవే నా ప్రపంచం... ఇలా చాలా మధురాతి మధురమైన విషయాలు చెప్తున్నారు. మరియు మరలా రెండు నాలుగు గంటల తర్వాత ఏదైనా విషయం వస్తే భూతం వచ్చేస్తుంది. విషయం రావటంలేదు, భూతం వచ్చేస్తుంది. భూతాలతో ఉన్నప్పటి అందరి ఫోటోలు బాప్‌దాదా దగ్గర ఉన్నాయి. చూడండి భూతనాధుని స్మృతిచిహ్నం కూడా ఉంది కదా! కనుక బాప్‌దాదా భూతాలను కూడా చూస్తున్నారు - ఎక్కడి నుండి వచ్చింది, ఎలా వచ్చింది మరియు ఎలా పారద్రోలుతున్నారు అని. ఈ ఆట కూడా ఆడుతున్నారు. కొంతమంది అయితే భయపడి బలహీనం కూడా అయిపోతున్నారు. మరలా

Created by Universal Document Converter

బాప్‌దాదాకి ఇదే శుభసంకల్పం వస్తుంది - వీరికి ఎవరోకరి ద్వారా సంజీవని మూలిక తినిపించి బ్రతికించాలి అని. కానీ వారు ఏవిధంగా మూర్ఛపోతున్నారంటే ఆ సంజీవని మూలికను చూడను కూడా చూడటంలేదు. ఇలా అవ్వకండి. మొత్తం తెలివిని పోగొట్టుకోకూడదు. కొంచెం ఉంచుకోవాలి. కొద్దిగా తెలివి ఉన్నా రక్షించుకోగలరు.

ఈరోజు విశేషంగా ప్రతి బిడ్డ యొక్క ఫలితం చూస్తున్నారు. ఎందుకంటే ఈరోజు విశేషంగా స్మృతిదినోత్సవం నుండి సమర్ధదినోత్సవం అంటారు. బ్రహ్మాబాబా చూస్తున్నారు - ఎన్నో సమర్ధదినోత్సవాలు జరుపుకుంటున్నారు కానీ సదాకాలిక సమర్ధత ఎంతవరకు వచ్చింది అని. ఏమి చూసారు? ఇప్పుడు ఫలితం అనుసరించి బాబా యొక్క జ్ఞానం ద్వారా జ్ఞానస్వరూపంగా ఎంతమంది ఉన్నారు అని! మాయ యొక్క జ్ఞానంలో కూడా జ్ఞానస్వరూపంగా అవ్వాలి అంటే మాయను దూరం నుంచే గ్రహించాలి. ఈరోజు ఏదో పేపర్ వస్తుంది అని ముందే తెలుసుకోవటం ద్వారా సమర్ధంగా అయిపోతారు. సమాచారంలో ఏమి వ్రాస్తారు? మాయ వచ్చింది, మాయను పారద్రోలాము, మరలా పారద్రోలాము కానీ ఎందుకు వచ్చింది? అప్పుడప్పుడు వస్తూ ఉండు అని మాయకి అవకాశం ఇస్తున్నారా? అవకాశం ఇవ్వకుండా ఎవరూ రారు. కనుక దానిని రానిస్తున్నారా? అర్ధకల్పం నుంచి మాయ సహయోగి కదా అని ఆలోచించి దయ చూపించటం లేదు కదా? మాయపై దయ చూపించకూడదు. మొత్తం విశ్వంలో ఆత్మలపై దయ చూపించండి. కనుక ఫలితంలో మొదటి నెంబర్‌లో మరియు రెండవ నెంబర్‌లో 50 -50 శాతం చూసారు. కేవలం మొదటి నెంబర్‌లో కాదు; మొదటి నెంబర్ మరియు రెండవ నెంబర్ రెండూ కలిసి 50 శాతం చూసారు. కానీ బాప్‌దాదాకి ఒక విషయం గురించి చాలా సంతోషంగా ఉంది, పిల్లలు బాబాపై స్నేహంతో విజయీగా అవ్వవలసిందే ఇప్పుడు అందరి మస్తకంలో విజయీ తిలకం ఎంత స్పష్టంగా కనిపించాలంటే ఇతరులు కూడా అనుభవం చేసుకోవాలి - వీరు విజయీరత్నాలు అని.

బాప్‌దాదా ముందే చెప్పారు - ఈ అంతిమ చదువులో ప్రతి ఒక్కరు మూడు సర్టిఫికెట్‌లు తీసుకోవాలి. 1. స్వయం యొక్క సర్టిఫికెట్ అంటే స్వయం యొక్క సంతుష్టత 2. బాప్‌దాదా ద్వారా సర్టిఫికెట్ మరియు 3. పరివారం ద్వారా, సంబంధ, సంపర్కంలోకి వచ్చేవారి ద్వారా సర్టిఫికెట్. ఈ మూడు సర్టిఫికెట్‌లు లభించినప్పుడే చదువు పూర్తి అయినట్లు. బాప్‌దాదా అయితే మా గురించి సంతుష్టంగానే ఉన్నారు అనుకోకండి కానీ మూడు సర్టిఫికెట్‌లు కావాలి, ఒకటి సరిపోదు. కనుక 3 సరిఫికెట్‌లలో ఎన్ని సర్టిఫికెట్‌లు లభించాయి? అని పరిశీలించుకోండి. బాబా యొక్క సర్టిఫికెట్ లభించకుండా ఇక ఏమి లభించవు. కానీ పరివారం యొక్క సర్టిఫికెట్ ద్వారా కూడా చాలా లభిస్తుంది. ఎవరికైతే పరివారంలో ఎన్ని ఆత్మల ద్వారా సర్టిఫికెట్ లభిస్తుందో అంటే ఎంతమంది బ్రాహ్మణులు సంతుష్టం అవుతారో అంతగానే భక్తులు కూడా మీ యొక్క పూజ సంతుష్టతతో చేస్తారు, పైపైకి చూపించడానికి కాదు, మనస్సుతో చేస్తారు. ఇక్కడ బ్రాహ్మణజీవితంలో ఎంతమంది బ్రాహ్మణులు మీ పట్ల స్నేహం, గౌరవం ఉంచుకుని మనస్సుతో సంతుష్టం అవుతారో అంతగానే పూజ్యులుగా అవుతారు. పూజ కొరకు స్నేహం మరియు గౌరవం కావాలి. ఎంతగా జడచిత్రాలకు పూజ జరుగుతుందో అంతగా స్నేహం మరియు గౌరవం లభిస్తాయి. మొత్త కల్పం యొక్క ప్రాలబ్ధం ఇప్పుడు తయారుచేసుకోవాలి. కేవలం అర్ధకల్పం యొక్క రాజ్యప్రాలబ్ధమే కాదు.
Created by Universal Document Converter

పూజ యొక్క ప్రాలబ్ధం కూడా ఇప్పుడు తయారవుతుంది. మా పని కేవలం బాబా ద్వారా జరిగిపోతుంది అనుకోకండి. కానీ బాబాకి పరివారంపై ఎంత ప్రేమ ఉంది! కనుక బాబాని ఫాలో చేయండి. బ్రహ్మాబాబాని చూడండి - ఎటువంటి బిడ్డ అయినా కానీ శిక్షాదాత అయ్యి శిక్షణ కూడా ఇచ్చేవారు మరియు శిక్షణతో పాటు మనస్సులో ప్రేమ కూడా పెట్టుకునేవారు. ప్రేమ అంటే కేవలం చేతులతో కాదు కానీ ప్రేమకి గుర్తు - తన యొక్క శుభభావన, శుభకామన ద్వారా ఎలాంటి మాయకి వశమైన ఆత్మనైనా పరివర్తన చేయాలి. ఎవరు ఎలా ఉన్నా అసహ్య భావన రాకూడదు. వీరు మారరు, వీరు ఇంతే అనకూడదు. ఇప్పుడు దయాహృదయులు అయ్యే అవసరం ఉంది.ఎందుకంటే కొంతమంది పిల్లలు బలహీనంగా ఉన్న కారణంగా స్వయం యొక్క శక్తి ద్వారా ఏ పెద్ద సమస్యను దాటలేకపోతున్నారు. కనుక మీరు సహయోగి అవ్వండి. కేవలం శిక్షణ ద్వారా కాదు, ఈరోజుల్లో ప్రేమ లేదా శుభభావన లేకుండా శిక్షణరూపంలో చెప్తే ఎవరూ వినటంలేదు. ఇది అంతిమ ఫలితం. శిక్షణ పని చేయటంలేదు. కానీ శిక్షణతో పాటు శుభభావన కలిగి దయాహృదయులు అవ్వండి ఇది సహజంగా పని చేస్తుంది. బ్రహ్మాబాబాని చూడండి - ఈరోజు ఫలానా బిడ్డ తప్పు చేసారని తెలుసు అయినప్పటికీ కూడా ఆ బిడ్డకి శిక్షణ కూడా పద్ధతితో, యుక్తితో ఇచ్చేవారు మరియు వారికి చాలా ప్రేమ ఇచ్చేవారు. దాని ద్వారా బాబాకి మాపై ప్రేమ ఉంది అని అర్ధంచేసుకుని మరియు ఆ ప్రేమలో పొరపాటుని అనుభవం చేసుకునే శక్తి కూడా వారిలో వస్తుంది. ఈరోజు బ్రహ్మాబాబాని చాలా స్మృతి చేసారు కదా! కనుక బాబాని అనుసరించండి.. బాబా సమానంగా అయ్యే ధైర్యం ఉందా? ధైర్యానికి శుభాకాంక్షలు. బాప్‌దాదా మీ మనస్సు యొక్క చప్పట్లు మొదటినుండే వింటున్నారు. మీరు సంతోషంతో చప్పట్లు కొడుతున్నారు కానీ బాబాకి మనస్సు యొక్క చప్పట్లు మొదటే చేరుకుంటున్నాయి.

బాప్‌దాదా కూడా నవ్వు వచ్చే విషయం వినిపిస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క ఆత్మికసంభాషణ జరిగింది. బ్రహ్మాబాబా చెప్తున్నారు - నాకు ఒక విషయంలో తారీఖు అభిమానం ఉంది అని. పిల్లలకు తారీఖు అభిమాని అవ్వకండి అని చెప్తున్నారు కానీ బ్రహ్మాబాబా ఒక విషయంలో తారీఖు అభిమానిగా ఉన్నారు ఏ తారీఖు? నా యొక్క ఒక్కొక్క పిల్లవాడు జీవన్ముక్తులుగా ఎప్పుడు అవుతారు అని. అంతిమంలో జీవన్ముక్తులుగా అవుతాము అని అనకండి. చాలాకాలం యొక్క జీవన్ముక్తిస్థితి యొక్క అభ్యాసం చాలాకాలం యొక్క జీవన్ముక్తి రాజ్యభాగ్యానికి అధికారిగా చేస్తుంది. దానికంటే ముందు మీరందరు ఎప్పుడైతే జీవన్ముక్తులుగా అయిపోతారో మీ జీవన్ముక్తిస్థితి యొక్క ప్రభావం జీవనబంధన ఆత్మల యొక్క బంధన సమాప్తి చేస్తుంది. ఈ సేవ చేయరా ఏమిటి? చేయాలి కదా! బ్రహ్మాబాబా యొక్క తారీఖుకు జవాబు ఇవ్వండి. అందరు జీవన్ముక్తులుగా అయ్యే తారీఖు ఎప్పుడు వస్తుంది? ఏ బంధన ఉండకూడదు. బంధనాల యొక్క లిస్ట్ వర్ణన చేస్తారు కదా! క్లాసులు కూడా చేస్తున్నారు. మరి ఆ బంధనాలను తొలగించుకుంటున్నారా? కానీ బాబా చెప్తున్నారు అన్ని బంధనాలలో మొట్టమొదటి బంధన - దేహాభిమానం యొక్క బంధన. దాని నుండి ముక్తి అవ్వండి. దేహం లేకపోతే ఇతర బంధనాలు స్వతహాగానే సమాప్తి అయిపోతాయి. వర్తమాన సమయంలో మిమ్మల్ని మీరు నేను టీచర్‌ను, నేను విద్యార్థిని, నేను సేవాధారిని ఇలా భావించడానికి బదులు అమృతవేళ నుండి ఈ అభ్యాసం చేయండి - నేను శ్రేష్టాత్మను,పై నుండి ఈ పాత శరీరంలోకి, పాత ప్రపంచంలోకి సేవ కోసం వచ్చాను అని. నేను ఆత్మను - ఈ పాఠం ఇప్పుడు ఇంకా

Created by Universal Document Converter

గట్టిగా చేసుకోండి. మీరు ఆత్మ యొక్క అభిమానాన్ని ధారణ చేస్తే ఈ ఆత్మిక అభిమానం మాయ యొక్క అభిమానాన్ని సదాకాలికంగా సమాప్తి చేస్తుంది. కానీ ఈ ఆత్మాభిమాని స్థితి నడుస్తూ, తిరుగుతూ స్మృతిలో ఉండాలి. ఇప్పుడు ఇది ఇంకా ఉండాలి. బ్రహ్మాబాబా ఆది నుండి ఆత్మ యొక్క పాఠం ఎంత గట్టిగా చేసుకున్నారు! గోడలపై కూడా "నేను ఆత్మ" పరివారం వారు ఆత్మలు. ఒక్కొక్కరి పేరుతో గోడలపై ఈ పాఠం ఫక్కా చేసుకున్నారు. డైరీలు కూడా నింపారు. నేను ఆత్మను, వీరు కూడా ఆత్మ అని. ఆత్మ యొక్క పాఠాన్ని ఇంత గట్టిగా చేసుకున్నారా? నేను సేవాధారిని ఈ పాఠం పక్కా చేసుకుంటున్నారు కానీ నేను ఆత్మ సేవాధారిని ఇలా స్మృతి ఉంటే జీవన్ముక్తులుగా అయిపోతారు. రోజు శరీరంలోకి పై నుండి అవతరించిన " నేను అవతారాన్ని" ఈ శరీరంలో అవతరించిన ఆత్మను ఇలా భావించటం ద్వారా ఇక యుద్ధం చేయవలసిన అవసరం ఉండదు. ఆత్మ బిందువు కదా? కనుక అన్ని విషయాలలో బిందువు పెట్టగలరు. ఎటువంటి ఆత్మను? ఇలా రోజూ ఒక క్రొత్త క్రొత్త టైటిల్ స్మృతిలో ఉంచుకోండి నేను ఈ విధమైన శ్రేష్ట ఆత్మను అని. సహజమా లేక కష్టమా? ఆత్మ బిందురూపంలో ఉంటుంది కదా? అప్పుడు డ్రామా బిందువు కూడా ఉపయోగపడుతుంది మరియు సమస్యలకు కూడా సెకనులో బిందువు పెట్టగలరు. మరియు బిందువు అయ్యి పరంధామంలోకి బిందువుగా వెళ్ళగలరు. పరంధామం వెళ్ళాలా లేదా డైరెక్ట్‌గా స్వర్గంలోకి వెళ్ళిపోతారా? ఎక్కడికి వెళ్తారు? మొదట ఇంటికి వెళ్తారా లేదా రాజ్యంలోకి వెళ్ళిపోతారా? బాబాతో పాటు ఇంటి వరకు అయితే వెళ్ళాలి కదా లేదా డైరెక్ట్‌గా స్వర్గంలోకి వెళ్ళిపోతారా, బాబాని అడగవలసిన అవసరం లేదా! బిందువు బాబాతో పాటు బిందువు అయ్యి మొదట ఇంటికి వెళ్ళాలి లేకపోతే రాజ్యం యొక్క పాస్‌పోర్ట్ లభించదు. పరంధామం నుండి రాజ్యంలోకి వెళ్ళే పాస్‌పోర్ట్ స్వతహాగానే లభిస్తుంది. ఎవరూ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎంత సమీపంగా ఉంటారో అంత నెంబర్‌వార్‌గా పరంధామం నుండి రాజ్యంలోకి వస్తారు. పరంధామం నుండి మొదట ఏ ఆత్మ వెళ్తుంది? ఎవరితో వెళ్తారు? బ్రహ్మాబాబా వెంట వెళ్తారా? అందరు రాజ్యంలో కూడా వెంట వెళ్తారా లేక రెండవ జన్మలో, మూడవ జన్మలో వస్తారా? వెళ్ళాలి కదా? ప్రేమ ఉంది కదా? బ్రహ్మాబాబాని వదిలి పెట్టేయరు కదా? వెంట వెళ్తారా? కనుక బాప్‌దాదాకి తారీఖు చెప్తారా లేక లేదా? (బాప్‌దాదా చెప్పాలి) బాప్‌దాదా అయితే చెప్తున్నారు - ఇప్పుడే తయారవ్వండి అని. బాబా కూడా ఆ తారీఖులోకి మారిపోతారు. చూడండి. బ్రహ్మాబాబా రేపటి గురించి చూసారా? తక్షణమే మహాదానం చేసారు. తీవ్ర పురుషార్థం, మొదటి నెంబర్ పురుషార్థం చేసారు. రేపటి గురించి చూడలేదు. రేపు ఏమౌతుంది! పరవారం ఎలా నడుస్తుంది! ఇలా ఆలోచించారా? ఈరోజు ఏదైతే జరుగుతుందో అది మంచిది మరియు రేపు జరగబోయేది కూడా మంచిదే. ఇలా తక్షణమే దానం చేసి మహాపుణ్యాన్ని సంపాదించుకున్నారు మరియు మొదటి నెంబర్ యొక్క మహాన్‌గా అయ్యారు. ఇప్పుడు పిల్లలు కూడా తక్షణమే దాని అవ్వాలి. సంకల్పం చేసి, తక్షణమే దానం చేసి మహాబలి అయ్యారు. మొదటి డివిజన్‌లోకి ఎవరు వస్తారు? అని చేతులు ఎత్తిస్తే అందరు చేతులు ఎత్తుతారు. ఇప్పుడు ఎత్తమన్నా అందరు ఎత్తుతారు. బాప్‌దాదాకి తెలుసు ఎవరూ చేతులు కిందకి దించరు. మొదటి డివిజన్‌లోకి రావాలంటే మొదటి నెంబర్‌ని అనుసరించండి. అనుసరించడం సహజం, కేవలం బ్రహ్మాబాబా యొక్క అడుగుపై అడుగు వేయండి కాపీ చేయండి. కాపీ చేయటం కూడా రావటంలేదా? అనుసరించటం వస్తుందా? కనుక

Created by Universal Document Converter

అనుసరించండి.ఇక ఏమి చేయాలి? విశాల సభను చూసి సంతోషిస్తున్నారు కదా! (అందరు గట్టిగా చప్పట్లు మ్రోగించారు). అందరికి ఒక చేతితో చప్పట్లు కొట్టడం నేర్పించండి. (అందరు ఒక చేతిని ఊపారు) ఇది బావుంది, మంచిది. ఇప్పుడు ఎవరైతే ఇక్కడ కూర్చున్నారో అందరు ఒక సెకనులో అశరీరి ఆత్మికస్థితిలో స్థితులవ్వండి. శరీరఅభిమానంలోకి రాకండి. ఆత్మ, పరమాత్మతో కలయిక జరుపుకుంటుంది అని అనుభవం చేసుకోండి. (బాప్‌దాదా ఈ వ్యాయామం చేయించారు) ఈ అభ్యాసం మాటిమాటికి కర్మ చేస్తూ కూడా చేస్తూ ఉండండి. స్విచ్ ఆన్ చేయగానే సెకనులో అశరీరి అవ్వాలి. ఈ అభ్యాసం కర్మాతీతస్థితి యొక్క అనుభవం చేయిస్తుంది.

**నలువైపుల ఉన్నటువంటి సదా సమర్థ ఆత్మలకు, సదా బాప్‌దాదాను అనుసరించే సహజపురుషార్థి పిల్లలకు, సదా ఒకే బాబా, ఏకాగ్రబుద్ధి, ఏకీరస్థితిలో స్థితులు అయ్యేవారికి, బిందువు అయ్యి బాబా వెంట నడిచేవారికి, ఇలా బాబా యొక్క స్నేహి, సహయోగి, సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సహచరిని(సాతీ) వెంట ఉంచుకుని సాక్షి మరియు భాగ్యశాలి సింహాసనాధికారిగా అవ్వండి ... 23-2-97

ఈరోజు విశ్వకళ్యాణకారి బాబా విశ్వంలో నలువైపుల ఉన్న తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలందరి స్నేహం మరియు సహయోగం యొక్క రేఖలు ముఖం ద్వారా కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరి మనస్సు నుండి " నా బాబా " అనే పాట బాప్‌దాదా వింటున్నారు. బాప్‌దాదా కూడా జవాబుగా చెప్తున్నారు - " ఓ నా యొక్క అతి ప్రియ, అతి స్నేహి గారాభమైన పిల్లలూ!" అని. ప్రతి ఒక బిడ్డ ప్రియమైనవారు మరియు గారాభమైనవారు కూడా ఎందుకు? కోట్లలో కొద్దిమంది మరియు కొద్దిమందిలో కొద్దిమంది, కనుక గారాభమైనవారు అయ్యారు కదా! కనుక బాప్‌దాదా కూడా గారాభమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు సదా సంతోషంగా నాట్యం చేయటం చూస్తున్నారు మరియు సదా చూడాలనుకుంటున్నారు. సంతోషంలో ఉంటున్నారు కానీ సదా ఉండాలని బాబా అనుకుంటున్నారు. సదా సంతోషంలో ఉంటున్నారా లేదా సంతోషంలో తేడా వస్తుందా? అప్పుడప్పుడు చాలా సంతోషంగా, అప్పుడప్పుడు కొంచెం తక్కువగా మరియు అప్పుడప్పుడు చాలా తక్కువగా ఉంటున్నారా?

బాబా ఇంతకు ముందు కూడా చెప్పారు - వర్తమాన సమయంలో విశ్వంలో ఆత్మలకు పిల్లలైన మీ యొక్క ఈ సేవ అవసరం ఉంది - మీ ముఖం ద్వారా, నయనాల ద్వారా, రెండు మాటల ద్వారా ప్రతి ఆత్మని దు:ఖం నుండి దూరం చేసి సంతోషం ఇవ్వాలి, మిమ్మల్ని చూస్తూనే సంతోషం అయిపోవాలి. అందువలన సంతోషవంతమైన ముఖం లేదా సంతోషకర చిత్రం సదా ఉండాలి. ఎందుకంటే మనస్సు యొక్క సంతోషం ముఖం ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది. ఎవరు ఎంత భ్రమిస్తున్నా, అలజడి, దు:ఖంలోకి వచ్చినా, సంతోషంలో ఉండటం అసంభవం అనుకున్నా కానీ మీ ఎదురుగా వస్తూనే మీ యొక్క మూర్తి, వృత్తి, దృష్టి ఆత్మను పరివర్తన చేయాలి. ఈరోజుల్లో

Created by Universal Document Converter

అనుసరించండి.ఇక ఏమి చేయాలి? విశాల సభను చూసి సంతోషిస్తున్నారు కదా! (అందరు గట్టిగా చప్పట్లు మ్రోగించారు). అందరికి ఒక చేతితో చప్పట్లు కొట్టడం నేర్పించండి. (అందరు ఒక చేతిని ఊపారు) ఇది బావుంది, మంచిది. ఇప్పుడు ఎవరైతే ఇక్కడ కూర్చున్నారో అందరు ఒక సెకనులో అశరీరి ఆత్మికస్థితిలో స్థితులవ్వండి. శరీరఅభిమానంలోకి రాకండి. ఆత్మ, పరమాత్మతో కలయిక జరుపుకుంటుంది అని అనుభవం చేసుకోండి. (బాప్‌దాదా ఈ వ్యాయామం చేయించారు) ఈ అభ్యాసం మాటిమాటికి కర్మ చేస్తూ కూడా చేస్తూ ఉండండి. స్విచ్ ఆన్ చేయగానే సెకనులో అశరీరి అవ్వాలి. ఈ అభ్యాసం కర్మాతీతస్థితి యొక్క అనుభవం చేయిస్తుంది.

**నలువైపుల ఉన్నటువంటి సదా సమర్ధ ఆత్మలకు, సదా బాప్‌దాదాను అనుసరించే సహజపురుషార్ధి పిల్లలకు, సదా ఒకే బాబా, ఏకాగ్రబుద్ధి, ఏకీరస్థితిలో స్థితులు అయ్యేవారికి, బిందువు అయ్యి బాబా వెంట నడిచేవారికి, ఇలా బాబా యొక్క స్నేహి, సహయోగి, సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సహచరిని(సాతీ) వెంట ఉంచుకుని సాక్షి మరియు భాగ్యశాలి సింహాసనాధికారిగా అవ్వండి ... 23-2-97

ఈరోజు విశ్వకళ్యాణకారి బాబా విశ్వంలో నలువైపుల ఉన్న తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలందరి స్నేహం మరియు సహయోగం యొక్క రేఖలు ముఖం ద్వారా కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరి మనస్సు నుండి " నా బాబా " అనే పాట బాప్‌దాదా వింటున్నారు. బాప్‌దాదా కూడా జవాబుగా చెప్తున్నారు – " ఓ నా యొక్క అతి ప్రియ, అతి స్నేహి గారాభమైన పిల్లలూ!" అని. ప్రతి ఒక బిడ్డ ప్రియమైనవారు మరియు గారాభమైనవారు కూడా ఎందుకు? కోట్లలో కొద్దిమంది మరియు కొద్దిమందిలో కొద్దిమంది, కనుక గారాభమైనవారు అయ్యారు కదా! కనుక బాప్‌దాదా కూడా గారాభమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు సదా సంతోషంగా నాట్యం చేయటం చూస్తున్నారు మరియు సదా చూడాలనుకుంటున్నారు. సంతోషంలో ఉంటున్నారు కానీ సదా ఉండాలని బాబా అనుకుంటున్నారు. సదా సంతోషంలో ఉంటున్నారా లేదా సంతోషంలో తేడా వస్తుందా? అప్పుడప్పుడు చాలా సంతోషంగా, అప్పుడప్పుడు కొంచెం తక్కువగా మరియు అప్పుడప్పుడు చాలా తక్కువగా ఉంటున్నారా?

బాబా ఇంతకు ముందు కూడా చెప్పారు – వర్తమాన సమయంలో విశ్వంలో ఆత్మలకు పిల్లలైన మీ యొక్క ఈ సేవ అవసరం ఉంది – మీ ముఖం ద్వారా, నయనాల ద్వారా, రెండు మాటల ద్వారా ప్రతి ఆత్మని దు:ఖం నుండి దూరం చేసి సంతోషం ఇవ్వాలి, మిమ్మల్ని చూస్తూనే సంతోషం అయిపోవాలి. అందువలన సంతోషవంతమైన ముఖం లేదా సంతోషకర చిత్రం సదా ఉండాలి. ఎందుకంటే మనస్సు యొక్క సంతోషం ముఖం ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది. ఎవరు ఎంత భ్రమిస్తున్నా, అలజడి, దు:ఖంలోకి వచ్చినా, సంతోషంలో ఉండటం అసంభవం అనుకున్నా కానీ మీ ఎదురుగా వస్తూనే మీ యొక్క మూర్తి, వృత్తి, దృష్టి ఆత్మను పరివర్తన చేయాలి. ఈరోజుల్లో

Created by Universal Document Converter

మానసిక సంతోషం కోసం ఎంత ఖర్చు చేస్తున్నారు. మనోరంజమైన సాధనాలు ఎన్ని తయారుచేస్తున్నారు! అవి అల్పకాలిక సాధనాలు కానీ మీది సత్యమైన సాధన. కనుక సాధన ఆ ఆత్మలను పరివర్తన చేయాలి. అయ్యో, అయ్యో అంటూ వచ్చినవారు, ఓహో, ఓహో అంటూ వెళ్ళాలి. పరమాత్మ యొక్క అద్భుతం ఓహో అనాలి. ఈ సేవ చేయండి. సమయం అనుసరించి అల్పకాలిక సాధనాలతో అలజడి అయిన సమయంలో మీ యొక్క సంతోషం వారికి తోడు అవుతుంది. ఎందుకంటే మీరు అదృష్టవంతులు. అదృష్టవంతులా, కాదా? సగంలో అయితే లేరు కదా? అదృష్టవంతులే. మీ వంటి అదృష్టవంతులు మొత్తం కల్పంలో ఎవరూ ఉండరు. ఇంత సంతోషాన్ని ముఖం మరియు నడవడిక ద్వారా అనుభవం చేయించండి. చేయిస్తారా లేదా చేయిస్తున్నారు కూడానా? ఒకవేళ బ్రాహ్మణజీవితంలో సంతోషం లేకపోతే బ్రాహ్మణులుగా అయ్యి ఏమి చేసినట్లు! బ్రాహ్మణ జీవితం అంటేనే సంతోష జీవితం.బాప్‌దాదా చూస్తున్నారు - అప్పుడప్పుడు కొంతమంది ముఖం ఏమౌతుంది అంటే కొద్దిగా..... ఏమౌతుంది? అనేది మీకు బాగా తెలుసు, అందుకే నవ్వుతున్నారు. బాప్‌దాదాకి అటువంటి ముఖం చూసి దయ కూడా వస్తుంది మరియు ఆశ్చర్యం కూడా కలుగుతుంది. నా పిల్లలు ఉదాశీనంగా ఉండటం ఏంటి! అని. అలా జరుగుతుందా? జరగదు కదా! ఉదాశీనంగా అవ్వటం అంటే మాయకు దాసి అవ్వటం, కానీ మీరు మాస్టర్ మాయాపతులు. మాయ మీ ముందు ఏమిటి? చీమ కూడా కాదు, చనిపోయిన చీమ. దూరం నుండి జీవించిన్నట్లు ఉంటుంది కానీ చనిపోయి ఉంది. కేవలం దూరం నుండే పరిశీలించేశక్తి ఉండాలి. ఎలా అయితే బాబా యొక్క జ్ఞానాన్ని విస్తారంగా తెలుసుకుంటున్నారో అదేవిధంగా మాయ యొక్క బహురూపాలను కూడా గ్రహించే జ్ఞానాన్ని కూడా బాగా తెలుసుకోండి. అది కేవలం భయపెడుతుంది. చిన్న పిల్లలను నిర్భయంగా చేయడానికి తల్లితండ్రులు సరదాగా భయపెడుతూ ఉంటారు కదా! వారిని ఏమీ చేయరు కానీ సరదాకి భయపడుతూ ఉంటారు. అదేవిధంగా మాయ కూడా తనవారిగా చేసుకోవడానికి బహురూపాలను దరిస్తుంది. అది ఎప్పుడైతే బహురూపాలు ధారణ చేస్తుందో మీరు కూడా బహురూపి అయ్యి పరిశీలించండి. పరిశీలించలేక పోతున్నారు కదా! ఏమి ఆట ఆడుతున్నారు? అయ్యో మాయ వచ్చేసింది అని యుద్ధం చేయటం ప్రారంభిస్తున్నారు, అలా యుద్ధం చేయటం ద్వారా మనస్సు, బుద్ధి అలసిపోతున్నాయి. మరలా అలసటతో ఏమి అంటున్నారు? మాయ చాలా ప్రబలమైనది, మాయ చాలా తీవ్రమైనది అని అంటున్నారు. మీ యొక్క బలహీనత రకరకాల మాయా రూపంగా అవుతుంది.

బాప్‌దాదా సదా ప్రతి ఒక బిడ్డని అదృష్టం యొక్క నషాలో, సంతోషవంతమైన ముఖంతో మరియు సంతోషం అనే ఆహారం తీసుకుని ఆరోగ్యంగా మరియు సదా సంతోషాలఖజానాతో సంపన్నంగా చూడాలనుకుంటున్నారు. జీవితంలో కావలసినది ఏమిటి? ఆహారం మరియు ఖజానా ఇంకేమి కావాలి? కనుక మీ దగ్గర సంతోషం అనే ఆహారం ఉందా లేక అప్పుడప్పుడు ఆ స్టాక్ సమాప్తి అయిపోతుందా? తరుగని సంతోష ఖజానా ఉంది. లెక్కలేనంత ఉంది కదా? మరియు ఎంత ఖర్చు పెడితే అంత పెరుగుతుంది. ఒకవేళ ఎవరైనా ఏమీ పురుషార్థం చేయలేకపోయినా కానీ కేవలం ఒక లక్ష్యం పెట్టుకోండి - ఏది ఏమైనా, మీ మనస్సు యొక్క స్థితి ద్వారా అయినా, ఇతర ఆత్మల ద్వారా అయినా, ప్రకృతి ద్వారా అయినా, వాయుమండలం ద్వారా అయినా ఏమైనా కానీ నేను మాత్రం సంతోషం వదలను - ఇది సహజపురుషార్థం కదా. [illegible]
Created by Universal Document Converter

అయిపోతుందా? సహజమా లేదా అప్పుడప్పుడు కష్టమనిపిస్తుందా? ధృఢసంకల్పం పెట్టుకోండి మరియు ఇతర విషయాలు మర్చిపోండి. ఒక విషయం గట్టిగా ఉంచుకోండి – నేను సంతోషంగా ఉండాలి. అప్పుడు విషయాలు ఏమి అనిపిస్తాయి? ఆట. మరియు ఆట చూడడానికి సాక్షిస్థితి అనే ఆసనంపై ఆసీనులు అయ్యి ఉండండి. ఎవరు మిమ్మల్ని అవమానపరిచినా, మిమ్మల్ని అలజడి చేసి మీ సాక్షిస్థితి యొక్క గౌరవం నుండి కిందకి దింపేసేనా కానీ మీరు సాక్షిస్థితి అసనం నుండి క్రిందకి దిగకండి. క్రిందకి వచ్చినప్పుడే సంతోషం తక్కువ అయిపోతుంది.

బాప్‌దాదా మొదట కూడా రెండు మాటలు చెప్పారు – సాతీ (సహచరి ) మరియు సాక్షి. బాప్‌దాదా ఎప్పుడైతే వెంట ఉంటారో సాక్షిస్థితి యొక్క సీట్ గట్టిగా ఉంటుంది. అందరూ అంటారు – బాప్‌దాదా తోడు ఉన్నారు. బాప్‌దాదా తోడు ఉన్నారు అని కానీ మాయ యొక్క ప్రభావం కూడా పడుతూ ఉంటుంది. మరలా అనడానికి బాప్‌దాదా తోడు ఉన్నారు, బాప్‌దాదా తోడు ఉన్నారు అంటారు. తోడు ఉన్నారు కానీ తోడును ఆ సమయంలో ఉపయోగించుకోవటం లేదు, తొలగించేస్తున్నారు. ఎలా అయితే ఎవరైనా వెంట ఉన్నా కానీ ఒకోసారి ఏదైనా పనిలో కానీ లేక ఏదైనా విషయంలో ఉన్నప్పుడు ఆ సహయోగి యొక్క ఆలోచన కూడా ఉండదు, విషయాలలో పడిపోతారు, అలాగే బాబా వెంట ఉన్నారు అని అంగీకరిస్తున్నారు అనుభవం కూడా చేసుకుంటు న్నారు. ఎవరైనా మాకు తోడు లేరు అని చెప్తారా? ఎవరూ చెప్పరు. ప్రతి ఒక్కరు నా తోడు ఉన్నారు అంటారు. నీ తోడు ఉన్నారు అని అనరు, ప్రతి ఒక్కరు నా తోడు ఉన్నారు అని చెప్తారు. మనస్సుతో చెప్తున్నారా లేదా నోటితో చెప్తున్నారా? మనస్సుతో చెప్తున్నారా?

బాప్‌దాదా ఆట చూస్తున్నారు, బాబా మీ వెంట కూర్చున్నారు కానీ మీరు పరిస్థితులలో లేదా వాటిని ఎదుర్కోవటంలో ఎంత లీనం అయిపోతున్నారంటే వెంట ఎవరు ఉన్నారో కూడా మర్చిపోతున్నారు. కనుక బాబా కూడా ఏమి చేస్తున్నారు? బాబా కూడా సాతీ నుండి సాక్షి అయ్యి ఆట చూస్తున్నారు. ఇలా అయితే చేయరు కదా! ఎప్పుడైతే సాతీ అంటున్నారో తోడు నిలుపుకోండి. ఎందుకు తొలగించేస్తున్నారు? బాబాకి ఇష్టం అనిపించటంలేదు. బాబా ఇంకొక శుభ ఆశ ఇదే పెట్టుకుంటున్నారు – ఒక్కొక్క పిల్లవాడు స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారి అవ్వాలి అని. మీరు ప్రజలా? ప్రజలుగా అయితే కాకూడదు కదా? రాజులు, మహారాజులు, విశ్వరాజులు కదా! ప్రజలు తయారు చేసుకునేవారు, ప్రజలుగా అయ్యేవారు కాదు కదా! రాజుగా అయ్యేవారా, ప్రజలుగా అయ్యేవారా! రాజు ఎక్కడ కూర్చుంటారు? సింహాసనంపై కూర్చుంటారు కదా! ప్రత్యక్షంలో రాజు యొక్క సంతోషంలో ఉంటే సింహాసనంపై కూర్చుంటారు కదా! సాక్షి స్థితి యొక్క సింహాసనాన్ని వదలకండి. వేరువేరుగా పురుషార్థం చేసి అలసిపోతున్నారు. ఈరోజు మనస్సు గురించి చేసాము, రేపు వాచా గురించి చేస్తాము, సంబంధ, సంపర్కాల గురించి చేస్తాము ఇలా అలసిపోతున్నారు. ఒకే పురుషార్థం చేయండి – సాక్షి మరియు సంతోషవంతమైన సింహాసనాధికారిగా ఉండాలి. ఈ సింహాసనం ఎప్పుడూ వదలకూడదు. ఎవరైనా రాజు సీరియస్‌గా సింహాసనంపై కూర్చుంటే బావుంటుందా? కూర్చున్నది సింహాసనంపైనే కానీ చాలా క్రోధంతో, గంభీరంగా ఉంటే బావుంటుందా? వీరు రాజు కానే కాదు అంటారు. మీరు సదా సింహాసనాధికారులు కదా! ప్రాపంచిక రాజు అయితే అప్పుడప్పుడు సింహాసనంపై కూర్చుంటారు, అప్పుడప్పుడు కూర్చోరు. కానీ సాక్షిస్థితి యొక్క సింహాసనం ఎలాంటిదంటే ప్రతి కార్యం చేస్తూ సింహాసనాధికారిగా ఉండవచ్చు, క్రిందకి

Created by Universal Document Converter

దిగవలసిన అవసరం ఉండదు. నడుస్తూ, తిరుగుతూ, సంబంధ, సంపర్కంలోకి వస్తూ, నిద్రపోతూ కూడా సింహాసనాధికారిగా ఉండవచ్చు. సింహాసనంపై కూర్చోవటం వస్తుందా లేదా కూర్చోవటం రాక దిగిపోతున్నారా? సాక్షి స్థితి యొక్క సింహాసనాధికారిగా ఉన్న ఆత్మ ఎప్పుడు ఏ సమస్యలలో అలజడి అవ్వదు. సమస్య సింహాసనం క్రింద ఉండిపోతుంది మరియు మీరు సింహాసనాధికారిగా పైన ఉంటారు. సమస్య మీ దగ్గర తల ఎత్తలేదు, క్రిందే అణిగి ఉంటుంది, మిమ్మల్ని అలజడి చేయదు. ఎవరినైనా అణిచివేస్తే లోలోపలే సమాప్తి అయిపోతారు కదా! బాప్‌దాదాకి అలాంటి సమయంలో ఆశ్చర్యం అనిపిస్తుంది. మీరు ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. మీ గురించి మీరు ఆశ్చర్యపడండి, ఇతరుల గురించి ఆశ్చర్యపడకండి. ఆశ్చర్యం అనిపిస్తుంది - నా పిల్లలు ఏమి చేస్తున్నారు అని! సింహాసనం నుండి దిగిపోతున్నారు. ఎప్పుడైతే ఇప్పటి నుండి సింహాసనాధికారి అయ్యే సంస్కారం ఉంటుందో అప్పుడే విశ్వ సింహాసనంపై కూర్చోగలరు. ఇక్కడ సదాకాలిక సింహాసనాధికారి అవ్వకపోతే కనుక అక్కడ కూడా సదా అంటే ఎంత సమయం పూర్తిగా ఉండరో అంత సమయం కూర్చోలేరు. అన్ని సంస్కారాలు ఇప్పుడే నింపుకోవాలి. మరలా ఇక్కడ నింపుకున్న సంస్కారాలే సత్యయుగంలో పని చేస్తాయి. రాయల్టీ యొక్క సంస్కారం ఇప్పటినుండే నింపుకోవాలి. ఇప్పుడు ఇంకా కొంచెం సమయం ఉంది. ఇంతలో ఇంకా వినాశనం అవ్వదు అని ఆలోచించకండి. వినాశనం అకస్మాత్తుగా అయిపోతుంది. తయారయిపోయారా అని అడిగి ఏమీ రాదు, అన్నీ అకస్మాత్తుగా జరుగుతాయి. మీరు కూడా బ్రాహ్మణులుగా ఎలా అయ్యారు? అకస్మాత్తుగానే సందేశం లభించింది, ప్రదర్శని చూసారు. సంబంధ, సంపర్కంలోకి వచ్చారు మారిపోయారు. ఈ తారీఖుకు బ్రాహ్మణులు అవుతాము అని ఆలోచించారా? అకస్మాత్తుగా అయిపోయారు కదా? కనుక పరివర్తన కూడా అకస్మాత్తుగా జరుగుతుంది. మిమ్మల్ని మొదట మాయ ఇంకా సోమరితనంగా తయారుచేస్తుంది. మేము 2000 సం॥లు అని ఆలోచించాము అది కూడా పూర్తయిపోయింది ఇప్పుడు కొంచెం విశ్రాంతి తీసుకుందాము ఇలా ఆలోచించకండి. మొదట మాయ తన యొక్క గారడీ వ్యాపింపచేసి సోమరితనంగా తయారుచేస్తుంది. ఏవిషయంలో అయినా, సేవలో అయినా, యోగంలో అయినా, ధారణలో అయినా, సంబంధ, సంపర్కంలో అయినా ఇది నడుస్తూనే ఉంటుంది, ఇది జరుగుతూనే ఉంటుంది..... ఇలా మొదట మాయ సోమరిగా చేసే ప్రయత్నం చేస్తుంది. తర్వాత అకస్మాత్తుగా వినాశనం అయిపోతుంది. మరలా బాప్‌దాదా ఇది చెప్పలేదు, ఇలా కూడా జరుగుతుందా అని అనకండి. అందువలన ముందే చెప్తున్నాను - ఎప్పుడు, ఏ విషయంలో సోమరిగా కాకూడదు. 4 సబ్జెక్టులలో అలర్ట్‌గా ఉండాలి. ఇప్పుడు కూడా ఏది జరిగినా అలర్ట్‌గా ఉండాలి. ఆ సమయంలో బాప్‌దాదాని ఇప్పుడు రండి. తోడు నిలబెట్టండి, ఇప్పుడు శక్తి ఇవ్వండి అని అడిగినా ఆ సమయంలో ఇవ్వరు. ఇప్పుడు ఎంత శక్తి కావాలంటే ఎలా కావాలంటే అలా అంత జమ చేసుకోండి. అందరికీ పూర్తి అవకాశం ఉంది. తెరిచి ఉన్న ఖజానా, ఎంత శక్తి, ఏ శక్తి కావాలంటే ఆ శక్తి తీసుకోండి. పరీక్ష సమయంలో టీచర్ లేదా ప్రిన్స్‌పాల్ ఎవరూ సహాయం చేయరు.

డబల్ విదేశీ పిల్లలను చూసి బాబా కూడా డబల్ సంతోషంతో ఉంటారు. ఎందుకు? ఎందుకంటే డబల్ విదేశీయులకు స్వయాన్ని పరివర్తన చేసుకోవటంలో డబల్ శ్రమ చేయవలసి వస్తుంది. అందువలన బాప్‌దాదా డబల్ విదేశీ పిల్లలను చూసి డబల్ సంతోషం వస్తుంది.

Created by Universal Document Converter

ఓహో! నా యొక్క డబల్ విదేశీ పిల్లలు ఓహో!! అని. డబల్ విదేశీయులు చేతులు ఎత్తండి! (ప్రపంచంలోని అనేక దేశాల నుండి అన్నయ్యలు, అక్కయ్యలు ఒక వేయి మంది సభలో ఉపస్థితులై ఉన్నారు) ఓహో చాలా బావుంది. డబల్ చప్పట్లు మ్రోగించండి. బాప్‌దాదా విదేశీ సేవా సమాచారం వింటూ ఉంటారు, చూస్తూ ఉంటారు కూడా, ఫలితంలో సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు చాలా బావున్నాయి కేవలం అప్పుడప్పుడు తమపై కొద్దిగా సేవ యొక్క బరువు పెట్టుకుంటున్నారు, బరువు పెట్టుకోకండి, బరువు బాబాకి ఇచ్చేయండి. బాబాకి అయితే ఆ బరువు ఏమీ అనిపించదు. కానీ మీరు సేవ యొక్క బరువు ఎత్తుకుని అలసిపోతున్నారు. సేవ చాలా బాగా చేస్తున్నారు. సేవ చేసే సమయంలో అలసిపోవటంలేదు. ఆ సమయంలో చాలా మంచి ముఖాలతో ఫోటో తీసేవిధంగా ఉంటున్నారు. కానీ కొంతమంది (అందరూ కాదు) సేవ చేసిన తర్వాత కొద్దిగా అలిసిన ముఖంతో కనిపిస్తున్నారు. బాబా చెప్తున్నారు - బరువు ఎందుకు ఎత్తుతున్నారు? బరువు ఎత్తటం ఇష్టమనిపిస్తుందా లేదా అలవాటు అయిపోయిందా? బరువు ఎత్తకండి. బాబా వెంట లేనప్పుడు బరువు అనిపిస్తుంది. నేను చేసాను, నేను చేస్తున్నాను, నేను చేస్తాను, ఇలా అనుకుంటే బరువు అనిపిస్తుంది. బాబా తోడు ఉన్నారు, బాబా యొక్క కార్యం, బాబా చేయిస్తున్నారు అనుకుంటే బరువు అనిపించదు, తేలికగా నాట్యం చేస్తారు. నాట్యం బాగా చేస్తారు కదా! డబల్ విదేశీయుల నాట్యం చూడండి, చాలా బావుంటుంది. స్వయం అలసిపోరు, ఫరిస్తాల వలె చేస్తారు. భారతవాసీయులు చేసే నాట్యంతో పాదాలు, చేతులు కూడా అలసిపోతాయి. కానీ విదేశీయులు నాట్యం కూడా తేలికగా చేస్తారు, అలాగే సేవ కూడా ఒక నాట్యంలా, ఆటగా భావించండి, అలసిపోకండి. బాప్‌దాదాకి ఆ ఫోటో మంచిగా అనిపించటం లేదు. సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు మంచిగా ఉన్నాయి. చిన్న విషయానికే అలజడిలోకి తక్కువ శాతంగా వస్తున్నారు. ఎక్కువమంది బావున్నారు, కొద్దిమంది మాత్రం అప్పుడప్పుడు కొద్దిపాటి అలజడిలో కనిపిస్తున్నారు. ఆదిలో ఫలితం మరియు ప్రస్తుత ఫలితంలో చాలా తేడా ఉంది. తేడా వచ్చినట్లు కనిపిస్తుంది కదా? నాజూకు స్థితిని ఇప్పుడు వదిలేస్తూ ఉన్నారు. ఈ ఫలితం చూసి బాప్‌దాదాకి సంతోషంగా ఉంది.

ఇప్పుడు చిన్న - చిన్న మైకులు కూడా తయారుచేస్తున్నారు. ఇలా చిన్నవారి నుండి పెదవారిని తయారుచేసే వరకు కూడా వస్తారు. బాప్‌దాదాకి జ్ఞాపకం ఉంది, ఆదిలో విదేశీ టీచర్స్ చెప్పేవారు, వి.ఐ.పిలను కలుసుకోవటమే కష్టం అని రావటం విషయం వదిలేయండి కలుసుకోవడమే కష్టం అని. ఇప్పుడది సహజం అయిపోయింది. ఎందుకంటే మీరు కూడా వి.వి.వి.ఐ.పి లు అయిపోయారు. కనుక మీ ముందు వి.ఐ.పిలు ఏమిటి! మొత్తం విదేశం యొక్క ఫలితం బావుంది. వృద్ధిని పొందుతూ వెళ్తున్నారు. సెంటర్స్ కూడా మంచిగా ఉన్నాయి. భారతదేశంలో హేండ్స్ (సహయోగులు) లేరు లేకపోతే భారతదేశంలో కూడా సేవాకేంద్రాలు తయారయ్యేవి. ఒక్కొక్క జోన్ వారు హేండ్స్ (సహయోగులు) లేరు అని చెప్తున్నారు. కనుక ఈ సంవత్సరం హేండ్స్‌ను తయారుచేసే సేవ చేయండి. హేండ్స్‌ను అడగటం కాదు, తయారు చేయండి. ఇంకా దాన, పుణ్యాలు చేయండి.

విదేశంలో ఇది చాలా మంచి పద్ధతి - ఎక్కడ సెంటర్ తెరుస్తారో అక్కడే లౌకిక కార్యం (ఉద్యోగం) కూడా చేస్తారు. సెంటర్ కూడా నడిపిస్తారు. దీనిద్వారా సేవాకేంద్రం ఎలా నడుస్తుంది,

Created by Universal Document Converter

ఎవరు నడిపిస్తారు అనే సమస్య తక్కువగా ఉంటుంది. మీరు మేము లౌకిక పని ఎందుకు చేయాలి అని ఆలోచించకండి. ఇది మీ యొక్క సేవా సాధనం. లౌకికపని చేయటంలేదు కానీ అలౌకిక కార్యానికి నిమిత్తంగా అవ్వడానికి లౌకికకార్యం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్తున్నా సెంటర్ తెరవాలనే ఉత్సాహం ఉంటుంది కదా! కనుక లౌకిక కార్యం ఎంతవరకు చేస్తాము అని ఆలోచించకండి. లౌకిక కార్యం కూడా అలౌకిక కార్య నిమిత్తం చేస్తే సమర్పణ అయినట్లే. లౌకికస్థితి ఉండకూడదు. లౌకిక కార్యంలో కూడా అలౌకికత ఉంటే సమర్పణ అయినట్లే. లౌకిక కార్యం వదిలేసి సమర్పణ సమారోహం జరుపుకోవాలని ఏమీ లేదు. అలా చేయటం ద్వారా వృద్ధి ఎలా అవుతుంది! అందువలనే లౌకిక కార్యం చేస్తూ అలౌకిక కార్యానికి నిమిత్తం అవుతున్నారు. లౌకికంలో నిమిత్తంగా భావించి అలౌకికతలో ఉంటున్నారు. ఇలాంటి ఆత్మలకు డబల్ ఏమిటి కోటానుకోట్ల శుభాకాంక్షలు. అర్థమైందా! అందువలన దాదీ! మమ్మల్ని ఈ లౌకికం నుండి విడిపించండి, విడిపించండి అని అనకండి. ఇలా కాదు. ఇంకా డబల్ ప్రాప్తి తయారుచేసుకుంటున్నారు. ఒకవేళ అవసరం అనుకుంటే వారే విడిపిస్తారు. మీకేంటి! దాదీలకు బాధ్యత ఉంది. మీరు మీ యొక్క లౌకికంలో అలౌకికత తీసుకురండి. అలసిపోకండి. లౌకిక పని చేస్తూ ఏమి చేయము అలసిపోతున్నాము అంటున్నారు. సంతోషంతో రెండూ నిలుపుకోండి. ఎందుకంటే డబల్ విదేశీయులకు రెండు వైపుల కార్యం చేసే శక్తి బాబాకి కనిపిస్తుంది. కనుక మీ యొక్క శక్తిని కార్యంలో ఉపయోగించుకోండి. ఎప్పుడు వదిలి పెట్టేస్తాము, ఏమౌతుంది.... అని ఆలోచించకండి. ఇక్కడ బాబా మరియు దాదీలు ఎవరైతే నిమిత్తం అయ్యారో వారిపై వదిలి పెట్టేయండి, మీరు ఆలోచించకండి. లౌకిక కార్యం చేస్తూ సెంటర్ సంభాళించేవారు ఎవరెవరో చేతులు ఎత్తండి. చాలా బావుంది, నిశ్చింతగా ఉండండి. రోజంతా సేవ చేసేవారికి ఏ నెంబరు లభిస్తుందో మీకు కూడా ఆ నెంబరే లభిస్తుంది, కనుక కేవలం నిమిత్తమాత్రంగా చేయండి, నేను అనే భావంలోకి రాకండి. నేను ఇంత పని చేస్తున్నాను ఇలా నేను అనేది ఉండకూడదు. చేయించేవారు చేయిస్తున్నారు, నేను పరికరాన్ని, పవర్ (బాబా శక్తి) ఆధారంగా నడుస్తున్నాను అని స్మృతి ఉండాలి.

మంచిది - ఒక సెకనులో పూర్తిగా బాబా సమానంగా అశరీరిగా కాగలరా? ఒక సెకనులో ఫుల్‌స్టాప్ పెట్టేయండి మరియు అశరీరి స్థితిలో స్థితులవ్వండి. (బాప్‌దాదా 3 నిమిషాలు డ్రిల్ చేయించారు). మంచిది - రోజంతటిలో మాటిమాటికి ఈ అభ్యాసం చేస్తూ ఉండండి.

**నలువైపుల ఉన్న సర్వ మాయాజీత్‌లకు, ప్రకృతి జీత్‌లకు, సాక్షి స్థితి యొక్క సింహాసనాధికారులకు, సహయోగి యొక్క తోడు సదా అనుభవం చేసుకునే వారికి, సదా ధృడత ద్వారా సఫలతను కంఠహారంగా చేసుకునేవారికి, సదా బాబా సమానంగా తేలికగా ఉండేవారికి, సదా మీ యొక్క శక్తి ద్వారా విశ్వాన్ని దు:ఖం, అశాంతి యొక్క బలహీనత నుండి విడిపించే మాస్టర్ సుఖసాగరులకు, ఆనందసాగరుడు, ప్రేమసాగరుడు, జ్ఞానసాగరుడు అయిన తండ్రి సమాన పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# శివజయంతి యొక్క బహుమతి - శ్రమను వదిలి ప్రేమ యొక్క ఊయలలో ఊగండి ... 6-3-97

ఈరోజు స్వయం శివపిత నలువైపుల నుండి వచ్చిన తన పిల్లలతో తన జయంతిని జరుపుకోవడానికి వచ్చారు. పిల్లలకు ఎంత భాగ్యం అంటే, స్వయంగా బాబా మిమ్మల్ని కలుసుకోవడానికి, మీతో జరుపుకోవడానికి వచ్చారు. ప్రపంచం వారు అయితే రండి! అని పిలుస్తూ ఉంటారు, ఎప్పుడు వస్తారు, ఏ రూపంలో వస్తారు అనుకుంటూ ఆహ్వానం చేస్తూ ఉంటారు. కానీ పిల్లలైన మీతో జరుపుకోవడానికి స్వయంగా బాబాయే వచ్చారు. ఇలాంటి విచిత్ర దృశ్యాన్ని ఎప్పుడూ కలలో కూడా ఆలోచించి ఉండరు. కానీ ఈరోజు సాకార రూపంలో జరుపుకోవడానికి పరుగుపరుగున చేరుకున్నారు. బాబా కూడా నలువైపుల ఉన్న పిల్లలను చూసి సంతోషిస్తున్నారు - ఓహో సాలిగ్రామ పిల్లలు ఓహో! ఓహో సాకారస్వరూపధారి కానున్న ఫరిస్తా నుండి దేవతా పిల్లలు ఓహో! భక్తి పిల్లలు మరియు జ్ఞానీ ఆత్మలైన పిల్లలలో ఎంత తేడా ఉంది. భక్తులు భావనకి అల్పకాలిక ఫలం పొంది సంతోషం అయిపోతున్నారు. ఓహో,ఓహో అనే పాట పాడుతున్నారు మరియు జ్ఞానీ ఆత్మలైన మీరు కొద్దిగా అల్పకాలిక ఫలం పొందటం లేదు కానీ బాబా నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకుని వారసత్వానికి అధికారిగా అవుతున్నారు. కనుక భక్తి ఆత్మలలో మరియు జ్ఞానీ ఆత్మలలో ఎంత తేడా ఉంది! భక్తులు కూడా జరుపుకుంటున్నారు మరియు మీరు కూడా జరుపుకుంటున్నారు కానీ జరుపుకోవటంలో ఎంత తేడా ఉంది!

శివజయంతి జరుపుకోవడానికి వచ్చారు కదా! పరుగుపెట్టుకుంటూ వచ్చారు. కొంతమంది అమెరికా నుండి, కొంతమంది లండన్ నుండి, కొంతమంది ఆస్ట్రేలియా నుండి, కొంతమంది అసియా నుండి, ఎంత స్నేహంతో చేరుకున్నారు! తండ్రి యొక్క పుట్టినరోజుతో పాటూ పిల్లల యొక్క పుట్టినరోజు కూడా, బాబాతో పాటు పిల్లలకు కూడా పుట్టినరోజు యొక్క శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఎందుకంటే సాకార ప్రపంచంలో పిల్లలు లేకుండా బాబా కూడా ఏ కార్యం చేయలేరు; పిల్లలపై అంత ప్రేమ, ఒంటరిగా చేయలేరు. మొదట పిల్లలను నిమిత్తం చేసి తర్వాత వెన్నెముక అయ్యి, కంబైండ్‌గా ఉంటూ, చేయించేవారిగా అయ్యి నిమిత్తంగా పిల్లలతో కార్యం చేయిస్తున్నారు. బాబాకి సాకారప్రపంచంలో ఒంటరిగా పిల్లలు లేకుండా ఉండటం ఇష్టం ఉండదు. నిరాకారి ప్రపంచంలో బాబాని ఒంటరిగా వదిలేసి మీరు వెళ్ళిపోతారు. బాబా ఆజ్ఞతోనే వెళ్తున్నారు కానీ సాకార ప్రపంచంలో బాబా పిల్లలు లేకుండా ఉండలేరు. పిల్లలు తప్పక తోడు ఉండాలి. వెంట ఉంటాం, వెంట వెళ్తాం అని పిల్లలు ప్రతిజ్ఞ చేస్తున్నారు కానీ కేవలం నిరాకారి ప్రపంచం వరకే. బాప్‌దాదా చూస్తున్నారు - పిల్లలందరు బాబా యొక్క పుట్టినరోజు జరుపుకోవడానికి ఎంతో ఉత్సాహ, ఉల్లాసాలలో ఉన్నారు కనుక బాబా కూడా పిల్లల యొక్క స్నేహంలో మీతో పాటు సాకారశరీరాన్ని అద్దెకు తీసుకుని వచ్చారు.దీనినే అలౌకిక ప్రేమ అంటారు. పిల్లలు బాబా లేకుండా ఉండలేరు మరియు బాబా పిల్లలు లేకుండా ఉండలేరు. బాబాకి అతి ప్రేమ ఉంటుంది అతి అతీతస్థితి కూడా ఉంటుంది. అందువలనే అతీతం మరియు అతిప్రియం అనేది బాబా యొక్క మహిమ. పిల్లలు కూడా బాబా కోసం చాలా రకాలైన బహుమతులు, కార్డులు, ఏవోక వస్తువులు, మనస్సు యొక్క ఉత్సాహభరిత ఉత్తరాలు పంపితే తెచ్చారో అప్పటి

Created by Universal Document Converter

ఈరోజు వతనంలో బాబా దగ్గర గిఫ్ట్ మ్యూజియంలో పెట్టి ఉన్నాయి. మీది సేవామ్యూజియం మరియు బాబాది స్నేహమ్యూజియం. ఏవైతే అందరు తెచ్చారో లేదా పంపించారో అందరి స్నేహ సంపన్న బహుమతులు బాబా దగ్గర ఇప్పుడు కూడా మ్యూజియంలో పెట్టబడి ఉన్నాయి. వాటిని చూసి బాబా సంతోషిస్తున్నారు. వస్తువు పెద్దది కాదు కానీ వస్తువులో స్నేహం నిండి ఉంటే ఆ చిన్న వస్తువు కూడా గొప్పది అయిపోతుంది. కనుక బాప్‌దాదా వస్తువుని చూడటంలేదు, కాగితపు కార్డులను లేక ఉత్తరాలను చూడటంలేదు వాటిలో నిండి ఉన్న మనస్సు యొక్క స్నేహాన్ని చూస్తున్నారు. అందువలనే బాబా దగ్గర స్నేహ  మ్యూజియం ఉంది అని చెప్పారు. ఇలాంటి మ్యూజియం మీ  ప్రపంచంలో లేదు. ఇలాంటి మ్యూజియం ఉందా? లేదు. బాబా ఒక్కొక్కరి ప్రేమపూర్వక బహుమతిని చూస్తుంటే చూస్తూనే పిల్లల యొక్క ముఖం దానిలో కనిపిస్తుంది. మీ దగ్గర ఇలాంటి కెమేరా ఉందా? లేదు. బహుమతిని చూస్తూ బాబాకి ఒక శుభసంకల్పం వచ్చింది చెప్పమంటారా? చేయవలసివస్తుంది. చేస్తారా, తయారుగా ఉన్నారా? ఆలోచించకూడదు.

బాప్‌దాదాకి సంకల్పం వచ్చింది - ఈ బహుమతి అయితే  బాబా దగ్గరకి చేరుకుంది కానీ బాప్‌దాదాకి వెనువెంట ఇంకొక బహుమతి కూడా కావాలి. మీ యొక్క బహుమతి చాలా బావుంది కానీ బాప్‌దాదాకి ఇంకొకటి కూడా కావాలి. బహుమతి ఇస్తారా? ఏదైతే స్మృతిచిహ్నం జరుపుకుంటున్నారో, శివజయంతి అంటే ఏదోకటి అర్పణ చేస్తారు, బలిహారం అవుతారు. బాప్‌దాదా ఆలోచిస్తున్నారు - పిల్లలందరు బలిహారం అయ్యారు. బలిహారం అయిపోయారా లేక ఇప్పుడు కొద్ది, కొద్దిగా మీ దగ్గర జాగ్రత్తగా ఉంచుకుంటున్నారా? ఈరోజు వ్రతం కూడా తీసుకుంటారు. బాప్‌దాదాకి సంకల్పం వచ్చింది - పిల్లలు అప్పుడప్పుడు నడుస్తూ, నడుస్తూ కొద్దిగా అలసిపోతున్నారు. చాలా శ్రమ అనుభవం చేసుకుంటున్నారు. లేదా నిరంతరం యోగం జోడించటం కష్టంగా అనుభవం చేసుకుంటున్నారు. అయిపోతుంది అని ఆలోచిస్తున్నారు..... బాబాకి కూడా నమ్మకం ఇప్పిస్తున్నారు, నువ్వు చింతించకు, అయిపోతుంది అని కానీ బాప్‌దాదాకి పిల్లల యొక్క అలసట లేదా ఒంటరితనం లేదా అప్పుడప్పుడు, కొద్దిమంది బలహీనం కూడా అయిపోతున్నారు. మా భాగ్యంలో ఉందో, లేదో తెలియదు ...... అప్పుడప్పుడు ఇలా ఆలోచిస్తున్నారు ఇది బాబాకి ఇష్టమనిపించటంలేదు. అన్నింటికంటే ఎక్కువగా బాబాకి పిల్లల యొక్క శ్రమ ఇష్టమని పించటంలేదు. యజమానులు మీరు కానీ శ్రమ చేస్తున్నారు. బాబాకి  పిల్లలు మరియు పిల్లల నుండి  యజమానులు. భగవంతునికి కూడా యజమానులు కానీ మరలా శ్రమ చేస్తున్నారు! మంచిగా అనిపిస్తుందా? వినడానికి కూడా మంచిగా అనిపించటంలేదు. కనుక బాబాకి సంకల్పం వచ్చింది, పిల్లలు పుట్టినరోజు బహుమతి తప్పకుండా ఇస్తారు కదా కనుక ఈ రోజు పిల్లలు ఇది ఎందుకు బహుమతిగా ఇవ్వలేదు అని. స్థూల బహుమతి ఏదైతే ఇచ్చారో అది వతనంలో ప్రత్యక్షంగా ఉంది  కానీ నిరాకారి ప్రపంచంలో  ఈ బహుమతి ప్రత్యక్షం అవ్వదు. అక్కడికి సంకల్పం యొక్క బహుమతియే చేరుతుంది. కనుక బాబాకి సంకల్పం వచ్చింది ఈరోజు పిల్లల నుండి ఈ బహుమతి తీసుకోవాలి అని. కనుక బహుమతి ఇస్తారా లేదా ఇచ్చి మరలా అక్కడికి వెళ్ళి తిరిగి తీసేసుకుంటారా? మధువనంలో మధువనంవారిగా, మీ దేశంలో మీ దేశంవారిగా ఉండరు కదా! పిల్లలు చాలా చతురులు అయిపోయారు. మేము తిరిగివస్తుంది అని అనుకోలేదు కానీ వచ్చేస్తుంది అని బాబాకి చెప్తున్నారు. వచ్చేస్తుంటే మీరు ఎందుకు స్వీకరిస్తున్నారు? అది వచ్చేస్తుంది

Created by Universal Document Converter

అనేది నిజమే కానీ మీకు ఇష్టంలేని వస్తువు ఎవరైనా మీకు బలవంతంగా ఇస్తే దానిని మీరు తీసుకుంటారా లేక తిరిగి ఇచ్చేస్తారా? తిరిగి ఇచ్చేస్తారు కదా? ఎందుకు స్వీకరిస్తున్నారు? మాయ తిరిగి తీసుకువస్తుంది కానీ మీరు స్వీకరించకండి. ఇంత ధైర్యం ఉందా? ఆలోచించి చెప్పండి. మరలా అక్కడికి వెళ్ళి బాబా ఏమి చేయము, అనుకోవటంలేదు కానీ అయిపోతుంది అని అనకండి. ఇలాంటి ఉత్తరాలు వ్రాయరు కదా? మీకు ధైర్యం ఉంటే బాబా సహాయం చేస్తారు. ధైర్యం తక్కువ చేసుకోకండి అప్పుడు చూడండి బాబా యొక్క సహాయం లభిస్తుందో, లేదో! అందరికీ అనుభవం కూడా ఉంది. ధైర్యం పెట్టుకోవటం ద్వారా సమయానికి బాబా యొక్క సహాయం లభిస్తుంది మరియు లభించవలసిందే, ఇది గ్యారంటీ. ధైర్యం మీది; సహాయం బాబాది. సంకల్పం ఏమి అయ్యింది? ధైర్యం ఉందా లేదా అని ముఖం చూస్తున్నారు. ధైర్యం ఉన్నవారే ఎందుకంటే ధైర్యం లేకపోతే బాబా వారిగా కాలేరు. బాబా వారిగా అయ్యారు కనుక దీని ద్వారా ధైర్యం ఉంది అని రుజువు అవుతుంది. కేవలం ఒక చిన్న విషయం చేస్తున్నారు సమయానికి కొద్దిగా ధైర్యాన్ని మర్చిపోతున్నారు. ఎప్పుడైనా ఏదైనా జరిగినప్పుడు ధైర్యం, సహాయం తర్వాత జ్ఞాపకం వస్తున్నాయి. సమయానికి అన్ని శక్తులను ఉపయోగించేవారినే జ్ఞానీ ఆత్మ, యోగీ ఆత్మ అంటారు.

బాప్‌దాదాకి ఒక విషయంలో చాలా సంతోషం ఉంది, ఏ విషయంలో తెలుసా? చెప్పండి. (చాలా మంది చెప్పారు) అందరు బాగా చెప్తున్నారు, కానీ బాబా సంకల్పం ఇంకొకటి ఉంది. మీరు చాలా గుహ్యంగా చెప్తున్నారు, జ్ఞానసాగరులుగా అయిపోయారు కదా! బాప్‌దాదా సంతోషిస్తున్నారు - చాలా మంది పిల్లలు ఉత్తరాలు మరియు చీటీ వ్రాసారు, మేము 108 లోకి వస్తాము అని, చాలా చీటీలు వచ్చాయి. ఇంతమంది 108 లోకి వచ్చేస్తే కనుక 108 మాల 5 పేటలు మాల తయారుచేయవలసి వస్తుంది అని బాబా ఆలోచిస్తున్నారు. 5-6 లేదా 7-8 పేటలు మాల తయారుచేయాలి కదా? ఎవరైతే సంకల్పం చేసారో, లక్ష్యం పెట్టుకున్నారో చాలా మంచిది కానీ మధ్యమధ్యలో ఈ సంకల్పాన్ని ధృడం చేసుకుంటూ ఉండాలి, బలహీనం చేసుకోకూడదు. మరలా మాయ వచ్చేసింది, వస్తామో, రామో తెలియదు అని అనకండి. తెలియదు, తెలియదు...అని అనకూడదు. రావలసిందే ఇలా ధృడత యొక్క ముద్ర వేసుకుంటూ ఉండాలి. అవును నేను రావలసిందే. ఏది ఏమైనా కానీ నా నిశ్చయం మాత్రం స్థిరంగా, తెగిపోనిది అని ఈవిధమైన స్థిరమైన, తెగిపోని నిశ్చయం ఉందా? కదిలించడానికి మాయని పంపించనా? వద్దా? భయపడుతున్నారా? మిమ్మల్ని చూసి మాయ భయపడుతుందా లేదా మాయను చూసి మీరు భయపడుతున్నారా? మాయ మీ తలుపు చూస్తుంది, ఇక్కడ తెరిచి ఉందా, అక్కడ తెరిచి ఉందా అని తిరుగుతూ ఉంటుంది. మీరు ఎందుకు భయపడుతున్నారు? మాయ అనేది ఏమీ లేదు. ఏమీ లేదు అనుకుంటే ఏమీ అవ్వదు. రాదు, రాదు అనుకుంటే రాదు. ఏమి చేయము ......?అని మాయకి తలుపు తెరిస్తే మాయని ఆహ్వానించినట్లు. చాలామంది పిల్లలు 108 లోకి వచ్చే ప్రతిజ్ఞ చేసారు చాలా మంచిది. చేసారు కదా? ఎవరైతే మేము 108లోకి వస్తాము అంటారో వారు పెద్దగా చేతులు ఎత్తండి... మంచిగా వ్యాయామం చేయండి. చాలా మంచిది, శుభాకాంక్షలు. 108 లోకి ఎంతమంది వస్తారు, నేను ఎక్కడ వస్తాను ఇలా ఆలోచించకండి. దాదీ వస్తారు, దీదీ వస్తారు, దాదా కూడా వస్తారు, ఎడ్వాన్స్ పార్టీ వారు కూడా వస్తారు ఇలా మొదట నుండి లెక్కలు

Created by Universal Document Converter

పెడుతున్నారు. మా నెంబర్ వస్తుందో, లేదో తెలియదు అని అనుకోకండి. బాప్‌దాదా చెప్పారు కదా అవసరం అయితే బాప్‌దాదా 8-10 పేటల మాలను కూడా తయారు చేస్తారు మీరు చింతించవలసిన అవసరం లేదు. ఇతరులను చూడకండి, మీకు నెంబర్ లభించవలసిందే ఇది బాబా యొక్క గ్యారంటీ. మీరు తొలగిపోకూడదు. మాల మధ్యలో దారాన్ని ఖాళీగా ఉంచకూడదు. ఒక పూస మధ్యలో తెగిపోయినా లేదా తొలగిపోయినా బావుండదు. మీరు ఇలా చేయకండి. మీరు తప్పకుండా వస్తారు అని బాబా గ్యారంటీ ఇస్తున్నారు.

ఈరోజు జరుపుకోవడానికి వచ్చారు మురళి కొద్దిగానే చెప్పడానికి వచ్చాను. ఎవరు మాలలోకి రావాలంటే వారు రండి 108 మాలలో అందరికీ స్వాగతమే. భక్తిమార్గం వారే 108 మాలను తయారుచేసారు. బాప్‌దాదా అయితే ఎంత అయినా పెంచగలరు. బాబా తప్పక బహుమతి తీసుకుంటారు, బహుమతి వదిలిపెట్టరు. చిన్న బహుమతే పెద్దది ఏమీ కాదు. ఎందుకంటే బాప్‌దాదా పిల్లలందరి 6 నెలల చార్ట్ చూసారు. ఏమి చూసి ఉంటారు? కొంతమంది పిల్లలు కొద్దిగా పైకి, కిందకి అవుతున్నారు, అచంచలం నుండి చంచలం అవుతున్నారు. దానికి ముఖ్యంగా 3 కారణాలు ఉన్నాయి ఆ 3 విషయాలే రకరకాల సమస్యలు, లేక పరిస్థితులుగా అయ్యి వస్తున్నాయి. ఆ 3 విషయాలు ఏమిటి?

అశుభం లేదా వ్యర్థం ఆలోచించటం, అశుభం లేదా వ్యర్థం మాట్లాడటం మరియు అశుభం లేదా వ్యర్థకర్మ చేయటం. ఆలోచించటం, మాట్లాడటం, చేయటం - దీనిలో సమయం చాలా వ్యర్థం అయిపోతుంది. ఇప్పుడు వికర్మలు తక్కువగా జరుగుతున్నాయి కానీ వ్యర్థకర్మ ఎక్కువగా జరుగుతుంది. వ్యర్థం యొక్క తుఫాను చలింపచేస్తుంది. వ్యర్థం అనేది మొదట ఆలోచనలోకి వస్తుంది, తర్వాత మాటలోకి వస్తుంది, ఆ తర్వాత కర్మలోకి వస్తుంది. కానీ ఆలోచనలోకి చాలా వస్తాయి. తయారయ్యే సమయం అంతా ఆలోచించటంలోనే గడిచిపోతుంది. కనుక బాప్‌దాదా ఈరోజు ఈ 3 విషయాలు అంటే ఆలోచించటం, మాట్లాడటం, చేయటం - వీటి యొక్క బహుమతి తీసుకోవాలనుకుంటున్నారు. అందరూ తయారేనా? ఎవరైతే బహుమతి ఇచ్చేశారో వారు చేతులు ఎత్తండి! ఒకొక్కవైపు నుండి ఈ చేతులన్నింటినీ వీడియో తీయండి. చేతులు పెద్దగా ఎత్తండి. డ్రిల్ (వ్యాయామం) చేయటంలేదు అందువలనే లావుగా అయిపోతున్నారు. మంచిది - అందరూ ఇచ్చేశారు, తిరిగి తీసుకోకూడదు. నోటి నుంచి వచ్చేసింది ఏమి చేయము? అని అనకూడదు. నోటికి ధృఢసంకల్పం అనే బటన్ పెట్టేయండి. ధృఢసంకల్పం యొక్క బటన్ ఉంది కదా? ఎందుకంటే బాబాకి పిల్లలంటే ఇష్టం. ప్రేమకి గుర్తు - ప్రేమ ఉన్నవారి శ్రమ చూడలేరు. ఆ సమయంలో బాప్‌దాదా అనుకుంటున్నారు ఒకసారి సాకారంలో వెళ్ళి వారికి చెప్పాలి అని, కానీ ఇప్పుడు ఆకారి, నిరాకారి కదా! పూర్తిగా అందరు శ్రమనుండి దూరం అయ్యి ప్రేమ యొక్క ఊయలలో ఊగుతూ ఉండండి. ఎప్పుడైతే ప్రేమ యొక్క ఊయలలో ఊగుతారో అప్పుడు శ్రమ సమాప్తి అయిపోతుంది. శ్రమ సమాప్తి అవ్వాలి, శ్రమ సమాప్తి అవ్వాలి అని ఆలోచించకండి. కేవలం ప్రేమ యొక్క ఊయలలో కూర్చోండి, శ్రమ దానంతట అదే సమాప్తి అయిపోతుంది. విడిపించుకునే ప్రయత్నం చేయకండి. ప్రేమ యొక్క ఊయలలో కూర్చునే, ఊగే ప్రయత్నం చేయండి.

శివజయంతి అంటే పిల్లల శ్రమ యొక్క సమాప్తి జయంతి. బావున్నారు కదా? బాబాకి కూడా పిల్లలపైన నమ్మకం ఉంది. కొంతమంది ఎలా తొలగిస్తున్నారంటే బాబాకి కూడా

Created by Universal Document Converter

తెలియటంలేదు. ఛత్రఛాయలో కూర్చుని ఉండండి. బ్రాహ్మణజీవితం యొక్క అర్థమే ఊగటం, మాయలో కాదు. మాయ కూడా ఊపుతుంది. అమృతవేళ చూడండి - మాయ ఎలా ఊపుతుంది అంటే సూక్ష్మవంతనంలోకి వెళ్ళడానికి బదులు, నిరాకారిలోకంలోకి వెళ్ళడానికి బదులు నిద్రాలోకంలోకి వెళ్ళిపోతున్నారు. యోగం డబల్‌లైట్‌గా చేయిస్తుంది అంటున్నారు కానీ తల బరువు అయిపోతుంది. మాయ కూడా ఊయలలో ఊపుతుంది కానీ మాయ యొక్క ఊయలలో ఊగకండి. అర్ధకల్పం మాయ యొక్క ఊయలలో చాలా ఊగి చూసారు కదా! ఏమి లభించింది? ఏమైనా లభించిందా? అలసిపోయారు కదా! ఇప్పుడు అతీంద్రియసుఖం యొక్క ఊయలలో ఊగండి, సంతోషం యొక్క ఊయలలో ఊగండి, శక్తుల అనుభూతుల యొక్క ఊయలలో ఊగండి. ఇన్ని ఊయలలు మీకు లభించాయి. ఇవి ఇక్కడ రాజా, రాణీకి కూడా ఉండవు. ఏ ఊయలలో కావాలంటే ఆ ఊయలలో ఊగండి. అప్పుడప్పుడు ప్రేమ యొక్క ఊయలలో ఊగండి. అప్పుడప్పుడు ఆనందం యొక్క ఊయలలో ఊగండి. అప్పుడప్పుడు జ్ఞానం యొక్క ఊయలలో ఊగండి! లెక్కలేనన్ని ఉన్నాయి. ఊయల నుండి క్రిందికి దిగకండి. ఎవరైతే గారాభమైన పిల్లలు ఉంటారో వారి గురించి తల్లి, తండ్రి అనుకుంటారు - పిల్లల పాదం మట్టిలో ఉండకూడదు, ఒడిలో లేదా ఊయలలో లేదా తివాచీపై ఉండాలి అనుకుంటారు. అలా అనుకుంటారు కదా? మరి మీరు ఎంత గారాభమైన పిల్లలు! మీవంటి గారాభమైన పిల్లలు ఇంకెవరైనా ఉంటారా? పరమాత్మకి ప్రియమైన పిల్లలు దేహాభిమానంలోకి వస్తే దేహం ఏమిటి? మట్టి కదా! దేహం గురించి ఏమంటారు? మట్టి, మట్టి మట్టిలో కలిసిపోతుంది అంటారు కదా! మరి ఇది మట్టి కదా. మట్టిలో పాదం ఎందుకు పెడుతున్నారు? మట్టి బావుందనిపిస్తుందా? కొంతమంది పిల్లలకు మట్టి మంచిగా అనిపిస్తుంది, కొంతమంది మట్టిని తింటారు కూడా! కానీ మీరు తినకండి, పాదం కూడా పెట్టకండి. సంకల్పం రావటం అంటే పాదం పెట్టడం. సంకల్పంలో కూడా దేహాభిమానం రాకూడదు. మేము ఎంత ప్రియమైన వారము, ఎవరికి ప్రియమైన వారము అని ఆలోచించుకోండి. సత్యయుగంలో కూడా పరమాత్మకి ప్రియమైన వారిగా ఉండరు. దివ్య ఆత్మలకి ప్రియంగా ఉంటారు. కానీ ఈ సమయంలో పరమాత్మకి ప్రియమైనవారు. కనుక పిల్లలు ధైర్యం యొక్క బహుమతి ఇచ్చారు దానికి బాప్‌దాదా ధన్యవాదాలు చెప్తున్నారు. ధన్యవాదాలు, ధన్యవాదాలు.

మంచిది - ఈరోజు డబల్ విదేశీయులకి విశేషమైన రోజు. డబల్ విదేశీయులు ఎవరైతే కూర్చున్నారో వారు చేతులు ఎత్తండి! హాల్‌లో ముప్పావు వంతు డబల్ విదేశీయులే ఉన్నారు. బాబా కూడా స్వాగతిస్తున్నారు, వచ్చారు సంతోషం, సదా రండి అని. చూడండి ఎంతగా పిల్లలు పెరుగుతూ ఉంటారో అంత భూమి ఇంకా చిన్నది అయిపోతుంది. ఈ హాల్ తయారు చేసేటప్పుడు ఈ హాల్ నిండుతుందా అని అనుకున్నారు కదా? ఇప్పుడు హాల్ ఏమిటి, కానీ క్రింద కూడా ఎన్ని గీతాపాఠశాలలు తయారయ్యాయి. చాలామంది పిల్లలు క్రింద కూర్చున్నారు. (మధువనంలో కూర్చుని మురళి వింటున్నారు) ఇప్పుడు క్రింద హాల్ (శాంతివనం) తయారుచేసినప్పుడు ఎక్కువ సంఖ్యకి అవకాశం ఇవ్వాలి అని అడుగుతున్నారు. ఇంత పెద్ద హాల్ ఎందుకు తయారుచేసారు? సంఖ్యను పెంచడానికా లేక స్వేచ్ఛ ఇవ్వడానికా? దీని ద్వారా ఏమి రుజువు అవుతుంది? మీరందరు విశ్వానికి యజమానులుగా అవ్వాలి. విశ్వానికి యజమానులు అయ్యేవారికి ఇంత పెద్దవి కూడా చిన్నవి అయిపోతాయి. ఈ హాల్ ఏమిటి, మొత్తం విశ్వం మీకు లభిస్తుంది.

Created by Universal Document Converter

(బాప్‌దాదా డ్రిల్ చేయించారు) మనస్సుకు యజమానులు కదా! కనుక సెకనులో స్టాప్ అనగానే స్టాప్ అయిపోవాలి.  మీరు స్టాప్ అంటే మనస్సు నడుస్తూ ఉంటే దీని ద్వారా యజమాని స్థితి యొక్క శక్తి తక్కువగా ఉన్నట్లు రుజువు అవుతుంది కనుక ఈవిధంగా ఉండకూడదు. యజమాని శక్తిశాలిగా ఉంటే యజమాని యొక్క డైరెక్షన్ లేకుండా మనస్సు ఒక సంకల్పం కూడా చేయదు. స్టాప్ అనగానే స్టాప్ అవ్వాలి, నడవమనగానే నడవాలి. ఎక్కడ నడిపించాలంటే అక్కడ నడిపించగలగాలి. మనస్సుకి చాలా సమయం నుండి వ్యర్థం వైపు నడిచే అభ్యాసం ఉంటే మీరు శుద్ధసంకల్పాల వైపు నడిపించినా మనస్సు వ్యర్థం వైపు వెళ్ళిపోతుంది అంటే యజమానికి యజమాని స్థితిలో  నడిపించటం రావటంలేదు, ఇలా ఉండకూడదు. కనుక ఈ అభ్యాసం చేయండి. స్టాప్ అనగా స్టాప్ అవుతుందా లేదా కొంచెం నడిచిన తర్వాత  స్టాప్ అవుతుందా? ఇది పరిశీలించుకోండి. ఒకవేళ బండికి బ్రేక్ వేయవలసి వచ్చినప్పుడు  కొంచెం సమయం తర్వాత బ్రేక్ పడితే ఆ బండి పనిచేస్తుందా?  డ్రైవ్ చేసేవారు యోగ్యమైనవారేనా లేక యాక్సిడెంట్ చేసేవారా? బ్రేక్ వేయగానే వెంటనే బ్రేక్ పడాలి. ఈ అభ్యాసమే కర్మాతీతస్థితికి సమీపంగా తీసుకువెళ్తుంది. సంకల్పం చేయగానే కర్మలో కూడా ఫుల్ పాస్ అవ్వాలి. కర్మాతీతం అంటే ప్రతి సబక్టులో పూర్తిగా పాస్ అవ్వటం అని అర్థం. 75%, 90% కూడా కాదు. పూర్తిగా పాస్ అవ్వాలి. ఈ స్థితి ఎప్పుడైతే తయారవుతుందో అప్పుడు మీ జీవితంలో సర్వశక్తులు ప్రత్యక్షంగా అనుభవంలోకి వచ్చినట్లు. ఇంతకు ముందు కూడా చెప్పాను - సర్వశక్తులు బాబా ఇచ్చారు, మీరు తీసుకున్నారు కానీ సమయానికి ఉపయోగిస్తున్నారా, లేదా? కేవలం స్టాక్ ఉంది అంతేనా! స్టాక్ ఉన్నా కానీ సమయానికి ఉపయోగించకపోతే అది ఉన్నా, లేకపోయినా ఒకటే. పరిస్థితి  ఎంత  నాజూకుగా ఉన్నా మనస్సు, బుద్ధికి ఆజ్ఞ ఇవ్వగానే అతీతం అయ్యి ఆ పరిస్థితిని ఆట వలె చూస్తే కనుక ఆ పరిస్థితి మీ అచంచల స్థితి యొక్క ఆసనం క్రింద అణిగిపోతుంది. ఈ అనుభవం చేసుకోండి, ఆ పరిస్థితి మిమ్మల్ని ఎదుర్కోలేదు. ఆసనం వదలకండి. ఆసనంపై కూర్చునే అభ్యాసమే సింహాసనాన్ని ప్రాప్తింపచేస్తుంది. ఒకవేళ ఆసనంపై పూర్తిగా కూర్చోవటం రాకపోతే అప్పుడప్పుడు కూర్చుంటే అక్కడ సింహాసనంపై కూడా అప్పుడప్పుడు కూర్చుంటారు. ఆసనమే సింహాసనాన్ని ప్రాప్తింపచేస్తుంది. ఇప్పుడు ఆసనం, తర్వాత సింహాసనం. అలజడిలో అయ్యేవారు సింహాసనంపై ఏకాగ్రంగా కూర్చోలేరు. అందువలన ఎక్కడ వ్యర్థం, అశుభం సమాప్తి  అయిపోతాయో అక్కడ అచంచలంగా ఉండగలరు మరియు అచంచలస్థితి ద్వారా ఆసనంపై సహజంగా మరియు సదా స్థితులు కాగలరు. మీ అందరి స్మృతి చిహ్నామే అచల్‌ఘర్, అచల్‌ఘర్ చూసారు కదా? ఇది ఎవరి స్మృతిచిహ్నాం? మీ అందరి స్థితికి స్మృతిచిహ్నామే ఈ అచల్‌ఘర్, అనుభవం చేసుకోండి. ఉపయోగిస్తూ వెళ్ళండి, అన్ని శక్తులు ఉన్నాయి అని అనుకోవటం కాదు, సమయానికి  ఉపయోగించాలి. ఉపయోగించకపోతే సమయానికి మోసపోతారు. అందువలన చిన్న ,పెద్ద పరిస్థితులలో ఉపయోగించి చూడండి. పరిస్థితులు అయితే రావలసిందే, వస్తాయి కూడా! మొదటే బాప్‌దాదా చెప్పారు - వర్తమాన సమయాన్ని అనుభవం చేసుకుంటూ నడవండి. ప్రతి శక్తిని అనుభవం చేసుకోండి. ప్రతి గుణాన్ని అనుభవం చేసుకోండి. ఏ ఆత్మ అయినా మీ దగ్గరకి రాగానే మీ అనుభవం యొక్క సహాయం ద్వారా ఆ ఆత్మకి ప్రాప్తి లభించాలి. ఈవిధమైన అనుభవీమూర్తి అవ్వండి. రోజురోజుకి ఆత్మలు శక్తిహీనం అయిపోతున్నాయి, అవుతూ ఉంటాయి. అటువంటి ఆత్మలకు మీరు మీ శక్తుల యొక్క

Created by Universal Document Converter

అనుభూతుల సహాయాన్నిచ్చి అనుభవం చేయించాలి. మంచిది! యజమానులు కదా! యజమానులకు నమస్కారం అని బాబా చెప్తున్నారు. మంచిది.

నలువైపుల ఉన్న చాలా చాలా భాగ్యవాన్ పిల్లలు ఎవరైతే శివబాబాతో శివజయంతి జరుపుకుంటున్నారో, అటువంటి వారికి కోటానుకోట్ల రెట్లు ఏమిటి, ఇంకా ఎంత ఎక్కువ చెప్పినా అది కూడా తక్కువే ఈవిధమైన మహాన్ భాగ్యవాన్ ఆత్మలకు, సదా బాబా యొక్క ఆజ్ఞపై ప్రతి అడుగు వేసే బాబాకి స్నేహి మరియు సమీప ఆత్మలకు, సదా యజమాని స్థితి యొక్క అచంచల ఆసనం నుండి భవిష్య సింహాసనాధికారి అయ్యే శ్రేష్ఠ ఆత్మలకు, సదా బాబాతో పాటు ఆనందంతో ప్రేమ యొక్క ఊయలలో ఊగుతూ వెంట నడిచే పిల్లలకు, బాప్‌దాదాకి సహయోగి పిల్లలకు బాప్‌దాదా పుట్టినరోజు యొక్క శుభాకాంక్షలు మరియు ప్రియస్మృతులు స్వీకరించండి. యజమానులందరికీ బాబా యొక్క నమస్తే.

## పాత సంస్కారాలను సమాప్తి చేసుకుని మీ యొక్క నిజసంస్కారాలను ధారణ చేసి ఎవరెడీ అవ్వండి ... 3-4-97

ఈరోజు బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్నటువంటి విశ్వపిత యొక్క ప్రేమలో లవలీనమైన మరియు అదృష్టవంతులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ యొక్క భాగ్యం చూసి బాబాకి కూడా గర్వంగా ఉంది - నా పిల్లలు వర్తమాన సమయంలో ఎంత గొప్పవారంటే కల్పమంతటిలో దేవతా స్వరూపంలో ఉన్నా, ధర్మాత్మల రూపంలో ఉన్నా, మహాత్మల రూపంలో ఉన్నా, కోటానుకోట్లకు అధిపతి రూపంలో ఉన్నా బ్రాహ్మణ ఆత్మలైన మీకు ఉన్న భాగ్యంమరెవరికి లేదు.ఇలా మీ యొక్క శ్రేష్ఠ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుంటున్నారా? ఓహో భాగ్యవిధాత బాబా! మరియు ఓహో నా శ్రేష్ఠ ఆత్మ యొక్క భాగ్యం! అని ఈ హద్దులేని పాట సదా పాడుతూ ఉంటున్నారు కదా. భాగ్యం యొక్క ఈ పాట సదా స్వతహాగా మ్రోగుతూ ఉంటుందా? బాబా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు కూడా సంతోషిస్తున్నారు కానీ మధ్యమధ్యలో భాగ్యాన్ని ప్రత్యక్షం చేయడానికి బదులు గుప్తం చేసేస్తున్నారు. బాబా చూస్తున్నారు - పిల్లలలో సౌభాగ్యం యొక్క నషా మరియు నిశ్చయం గుప్తం అయిపోతే ఏమంటారు? డ్రామా. కానీ బాప్‌దాదా పిల్లలను భాగ్యం యొక్క స్మృతిస్వరూపులుగా చూడాలనుకుంటున్నారు. మీరందరు అనుకుంటున్నారు "కానీ"....అనేది మధ్యలో వచ్చేస్తుంది. ఏ బిడ్డను అడిగినా అందరూ - నేను బాబా సమానంగా తయారవ్వవలసిందే అనే లక్ష్యం పెట్టుకుని నడుస్తున్నారు. లక్ష్యం చాలా మంచిగా ఉంది. లక్ష్యం శ్రేష్ఠంగా మరియు చాలా మంచిగా ఉంది కానీ అప్పుడప్పుడు ప్రత్యక్ష రూపంలో, అప్పుడప్పుడు గుప్తరూపంలో ఎందుకు ఉంటుంది? కారణం ఏమిటి? బాప్‌దాదాతో ఇంత మంచి, మంచి ప్రతిజ్ఞలు చేస్తున్నారు, ఆత్మికసంభాషణ కూడా చేస్తున్నారు మరలా లక్ష్యం మరియు లక్షణాలలో తేడా ఎందుకు వస్తుంది? బాప్‌దాదా ఫలితంలో చూసారు - కారణం ఏమిటి? అని. అలాగే మీ అందరికి కూడా తెలుసు, క్రొత్త విషయం కాదు, అయినప్పటికీ బాప్‌దాదా రివైజ్ చేయిస్తున్నారు.

బాప్‌దాదా 3 విషయాలు చూసారు 1. ఆలోచించటం అంటే సంకల్పం చేయటం

Created by Universal Document Converter

అనుభూతుల సహాయాన్నిచ్చి అనుభవం చేయించాలి. మంచిది! యజమానులు కదా! యజమానులకు నమస్కారం అని బాబా చెప్తున్నారు. మంచిది.

నలువైపుల ఉన్న చాలా చాలా భాగ్యవాన్ పిల్లలు ఎవరైతే శివబాబాతో శివజయంతి జరుపుకుంటున్నారో, అటువంటి వారికి కోటానుకోట్ల రెట్లు ఏమిటి, ఇంకా ఎంత ఎక్కువ చెప్పినా అది కూడా తక్కువే ఈవిధమైన మహాన్ భాగ్యవాన్ ఆత్మలకు, సదా బాబా యొక్క ఆజ్ఞపై ప్రతి అడుగు వేసే బాబాకి స్నేహి మరియు సమీప ఆత్మలకు, సదా యజమాని స్థితి యొక్క అచంచల ఆసనం నుండి భవిష్య సింహాసనాధికారి అయ్యే శ్రేష్ఠ ఆత్మలకు, సదా బాబాతో పాటు ఆనందంతో ప్రేమ యొక్క ఊయలలో ఊగుతూ వెంట నడిచే పిల్లలకు, బాప్‌దాదాకి సహయోగి పిల్లలకు బాప్‌దాదా పుట్టినరోజు యొక్క శుభాకాంక్షలు మరియు ప్రియస్మృతులు స్వీకరించండి. యజమానులందరికీ బాబా యొక్క నమస్తే.

## పాత సంస్కారాలను సమాప్తి చేసుకుని మీ యొక్క నిజసంస్కారాలను ధారణ చేసి ఎవరెడీ అవ్వండి ... 3-4-97

ఈరోజు బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్నటువంటి విశ్వపిత యొక్క ప్రేమలో లవలీనమైన మరియు అదృష్టవంతులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ యొక్క భాగ్యం చూసి బాబాకి కూడా గర్వంగా ఉంది - నా పిల్లలు వర్తమాన సమయంలో ఎంత గొప్పవారంటే కల్పమంతటిలో దేవతా స్వరూపంలో ఉన్నా, ధర్మాత్మల రూపంలో ఉన్నా, మహాత్మల రూపంలో ఉన్నా, కోటానుకోట్లకు అధిపతి రూపంలో ఉన్నా బ్రాహ్మణ ఆత్మలైన మీకు ఉన్న భాగ్యంమరెవరికి లేదు.ఇలా మీ యొక్క శ్రేష్ఠ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుంటున్నారా? ఓహో భాగ్యవిధాత బాబా! మరియు ఓహో నా శ్రేష్ఠ ఆత్మ యొక్క భాగ్యం! అని ఈ హద్దులేని పాట సదా పాడుతూ ఉంటున్నారు కదా. భాగ్యం యొక్క ఈ పాట సదా స్వతహాగా మ్రోగుతూ ఉంటుందా? బాబా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు కూడా సంతోషిస్తున్నారు కానీ మధ్యమధ్యలో భాగ్యాన్ని ప్రత్యక్షం చేయడానికి బదులు గుప్తం చేసేస్తున్నారు. బాబా చూస్తున్నారు - పిల్లలలో సౌభాగ్యం యొక్క నషా మరియు నిశ్చయం గుప్తం అయిపోతే ఏమంటారు? డ్రామా. కానీ బాప్‌దాదా పిల్లలను భాగ్యం యొక్క స్మృతిస్వరూపులుగా చూడాలనుకుంటున్నారు. మీరందరు అనుకుంటున్నారు "కానీ"....అనేది మధ్యలో వచ్చేస్తుంది. ఏ బిడ్డను అడిగినా అందరూ - నేను బాబా సమానంగా తయారవ్వవలసిందే అనే లక్ష్యం పెట్టుకుని నడుస్తున్నారు. లక్ష్యం చాలా మంచిగా ఉంది. లక్ష్యం శ్రేష్ఠంగా మరియు చాలా మంచిగా ఉంది కానీ అప్పుడప్పుడు ప్రత్యక్ష రూపంలో, అప్పుడప్పుడు గుప్తరూపంలో ఎందుకు ఉంటుంది? కారణం ఏమిటి? బాప్‌దాదాతో ఇంత మంచి, మంచి ప్రతిజ్ఞలు చేస్తున్నారు, ఆత్మికసంభాషణ కూడా చేస్తున్నారు మరలా లక్ష్యం మరియు లక్షణాలలో తేడా ఎందుకు వస్తుంది? బాప్‌దాదా ఫలితంలో చూసారు - కారణం ఏమిటి? అని. అలాగే మీ అందరికి కూడా తెలుసు, క్రొత్త విషయం కాదు, అయినప్పటికీ బాప్‌దాదా రివైజ్ చేయిస్తున్నారు.

బాప్‌దాదా 3 విషయాలు చూసారు 1. ఆలోచించటం అంటే సంకల్పం చేయటం

Created by Universal Document Converter

2. మాట్లాడటం అంటే వర్ణన చేయటం 3. కర్మలో ప్రత్యక్ష అనుభవంలోకి మరియు నడవడికలోకి తీసుకురావటం అంటే కర్మలోకి తీసుకురావటం. మూడింటి సమానత తక్కువగా ఉంది. సమానత మంచిగా ఉంటే నిశ్చయం మరియు నషా ప్రత్యక్షం అవుతాయి; సమానత తక్కువ అయితే నిశ్చయం మరియు నషా గుప్తం అయిపోతాయి. ఫలితంలో చూస్తే ఆలోచించే విధానం చాలా మంచిగా కూడా ఉంది మరియు తీవ్రంగా కూడా ఉంది. మాట్లాడేటువంటి వేగం మరియు నషా కూడా 75 శాతం మంచిగా ఉంది. మాట్లాడటంలో ఎక్కువమంది తెలివైన వారిగా కూడా ఉన్నారు కానీ ప్రత్యక్ష నడవడికలోకి తీసుకురావటంలో మొత్తం మార్కులు తక్కువగా ఉన్నాయి. రెండు విషయాలలో బావున్నారు కానీ మూడవ విషయంలో చాలా తక్కువగా ఉన్నారు. కారణం ఏమిటి? సంకల్పం కూడా బావుంది, మాట కూడా చాలా సుందర రూపంలో ఉంది. మరలా ప్రత్యక్షంలో తక్కువ ఎందుకు అవుతుంది? కారణం ఏమిటి తెలుసా? అవునా లేక కాదా చెప్పండి. అన్నీ బాగా తెలుసు. ఒకవేళ ఎవరికైనా ఈ టాఫిక్‌పై ఉపన్యాసం చెప్పండి లేదా క్లాస్ చేయండి అంటే ఎంత మంచిగా క్లాస్ చేస్తారు! మరియు చాలా నిశ్చయంతో, నషాతో ఉపన్యాసం కూడా చెప్తారు, క్లాస్ కూడా చేస్తారు, చేయిస్తారు. బాప్‌దాదా అందరి క్లాసులు వింటున్నారు ఏమేమి చెప్తున్నారు అని. ఓహో! పిల్లలు ఓహో!! అని నవ్వుకుంటున్నారు.

ముఖ్యమైన విషయం – రివైజ్ కోర్స్ నడుస్తుంది అని బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు . బాబా చెప్తున్నారు కారణం ఒకటే ఉంది, ఎక్కువ కూడా లేవు. ఒకటే కారణం మరియు నివారణ చేసుకోవటం కూడా కష్టం కాదు చాలా సహజం కానీ సహజాన్ని కూడా కష్టంగా చేసుకుంటున్నారు. అసలు కష్టమే కాదు, కష్టంగా ఎందుకు చేసుకుంటున్నారు? నషా గుప్తం అయిపోతుంది. ఒకటే కారణం – ధారణ విషయాలు ఏవైతే వింటున్నారో, చేస్తున్నారో, శక్తుల రూపంలో, గుణాల రూపంలో, చాలామంచి మంచి విషయాలు చేస్తున్నారు, ఎంత మంచిగా చేస్తున్నారు అంటే వినేవారు అంటే జ్ఞానీఆత్మలైనా, అజ్ఞానీఆత్మలైనా విని చాలా మంచిది, చాలా బావుంది, చాలా బాగా చెప్పారు అంటూ చప్పట్లు కొడుతున్నారు. కానీ ఎన్నిసార్లు " కానీ " అనే మాట వచ్చింది? ఈ " కానీ " అనే మాటయే విఘ్నం వేస్తుంది. " కానీ " అనే మాట సమాప్తి అవ్వటం అంటే బాబా సమానతకి సమీపంగా రావటం మరియు బాబాకి సమీపంగా రావటం అంటే సమయాన్ని సమీపంగా తీసుకురావటం. కానీ ఇప్పటివరకు "కానీ" అనే మాట అంటున్నారు. కానీ అనటం బాబాకి ఇష్టం అనిపించటం లేదు. కారణం ఏమిటి? ఏదైతే చెప్తున్నారో, ధారణ కూడా చేస్తున్నారో, ధారణ రూపంలో ధారణ చేస్తున్నారు. మరియు ఆ ధారణ కొందరికి కొద్ది సమయం, కొందరికి ఎక్కువ సమయం నడుస్తుంది కానీ ధారణ ప్రత్యక్షంలో సదా పెరుగుతూ ఉండాలి. దాని కొరకు ముఖ్యవిషయం ఇదే ఎలా అయితే ద్వాపరయుగం నుండి అంతిమజన్మ వరకు ఏవైతే అవగుణాలు లేదా బలహీనతలు ఉన్నాయో వాటి ధారణ సంస్కార రూపంలో అయిపోయింది మరియు సంస్కారం అయిపోయిన కారణంగా శ్రమ చేయవలసిన అవసరం ఉండటంలేదు. వదలాలి అనుకుంటున్నారు, మంచిగా అనిపించటంలేదు, మరలా ఏమి చేయము, నా సంస్కారమే అంత అంటున్నారు. మీరు చెడుగా అనుకోవద్దు, నా సంస్కారమే అంత అంటున్నారు. ఆ సంస్కారం ఎలా తయారయ్యింది? తయారుచేసుకుంటేనే తయారయ్యింది కదా! ద్వాపరయుగం నుండి తయారైన వ్యతిరేఖ సంస్కారాలతో బలహీనం కూడా అవుతున్నారు. మరలా ఏమి చేయము

Created by Universal Document Converter

సంస్కారం అని కూడా అంటున్నారు. ఆ సంస్కారం సహజంగా, అవసరం లేనప్పటికీ ప్రత్యక్షంలోకి వచ్చేస్తుంది కదా! కొంతమందికి క్రోధం వచ్చేస్తుంది, మరలా కొద్ది సమయం తర్వాత అంటున్నారు మీరు చెడుగా అనుకోవద్దు నా సంస్కారమే అంత అని. క్రోధాన్ని సంస్కారంగా చేసుకున్నారు, అవగుణాలను సంస్కారంగా తయారుచేసుకున్నారు మరి గుణాలను ఎందుకు సంస్కారంగా తయారుచేసుకోలేదు? ఎలా అయితే క్రోధం అజ్ఞానీఆత్మల శక్తియో అలాగే జ్ఞానీఆత్మల శక్తి - శాంతి, సహనం. అజ్ఞానుల శక్తి అయిన క్రోధాన్ని చాలా మంచిగా సంస్కారంగా తయారు చేసుకున్నారు మరియు ఆ సంస్కారాన్ని ఉపయోగిస్తున్నారు కూడా మరలా క్షమించమని కూడా అడుగుతున్నారు. క్షమించండి, ఇక ముందు ఇలా జరుగదు అంటున్నారు కానీ ఇంకా ఎక్కువగా జరుగుతుంది, కారణం ఏమిటి? ఎందుకంటే సంస్కారంగా తయారుచేసేసుకున్నారు. బాప్‌దాదా ఒకే విషయం పిల్లలకు మాటిమాటికి చెప్తున్నారు - ఇప్పుడు ప్రతి గుణాన్ని, ప్రతి జ్ఞానం యొక్క విషయాన్ని సంస్కారంగా చేసుకోండి.

బ్రాహ్మణాత్మల యొక్క నిజసంస్కారం ఏమిటి? క్రోధమా లేదా సహనశక్తియా? ఏమిటి? సహనశక్తి, శాంతిశక్తి కదా! అవగుణాలను సంస్కారంగా తయారుచేసుకున్నారు, బాగా దంచి లోపల నింపేసుకున్నారు అందువలనే అవసరం లేనప్పటికీ వచ్చేస్తున్నాయి. అదేవిధంగా ప్రతి గుణాన్ని బాగా దంచి లోపల సంస్కారంగా తయారుచేసుకోండి. నా యొక్క నిజసంస్కారం ఏమిటి? అనేది సదా స్మృతి ఉంచుకోండి. రావణుని ఆస్తిని సంస్కారంగా తయారుచేసుకుంటున్నారు, పరాయి వస్తువులను మీవిగా చేసుకుంటున్నారు. ఇప్పుడు బాబా యొక్క ఖజానాను మీదిగా చేసుకోండి. రావణుని వస్తువులను సంభాళించుకుని ఉంచుకుంటున్నారు మరియు బాబా యొక్క వస్తువులను మాయం చేసేస్తున్నారు ఎందుకు? రావణునితో ప్రేమ ఉందా! రావణుడు మంచిగా అనిపిస్తున్నాడా లేదా బాబా మంచిగా అనిపిస్తున్నారా? అనటం అయితే బాబా మంచిగా అనిపిస్తున్నారు అంటున్నారు.మనస్సుతోనే అంటున్నారు కదా? కానీ ఏ విషయం అయితే బాగా అనిపిస్తుందో అది నిశ్చయంతో మనస్సులో ఉంచుకుంటారు కదా! ఏవోక రావణుని సంస్కారాలకు వశం అయిపోతూ ఉంటున్నారు మరలా బాబా నీతో చాలా ప్రేమ ఉంది, చాలా ప్రేమ ఉంది అని అంటున్నారు. ఎంత ప్రేమ ఉంది అని బాబా అడుగుతున్నారు? ఆకాశం కంటే ఎక్కువగా ఉంది అని చెప్తున్నారు. బాబా అది విని ఎంత భోళా పిల్లలు అని సంతోషిస్తున్నారు. అయినప్పటికీ బాబా చెప్తున్నారు - పిల్లలందరితో శపథం చేస్తున్నారు. ఒకవేళ మనస్సుతో ఒకసారైనా “నా బాబా” అని తర్వాత పిల్లలు మర్చిపోయినా కానీ ఒకసారి మనస్సుతో “ నా బాబా ” అంటే బాబా కూడా అంటున్నారు మీరు ఎవరు ఎలా ఉన్నా నా వారే అని. ఇంటికి తీసుకుని అయితే వెళ్ళాలి కదా! గుంపులో ఒకరిగా రాకూడదు, ప్రేయసిగా అయ్యి రావాలి అని బాబా కోరుకుంటున్నారు. ఇది విని చాలా సంతోషిస్తున్నారు. మీ గురించి మీరే నవ్వుకుంటున్నారు. ఇప్పుడు వినే సమయంలో మీ గురించి మీకు నవ్వు వస్తుంది కదా! కానీ ఆవేశంలోకి వచ్చినప్పుడు ఎర్రగా, పచ్చగా అయిపోతున్నారు. బాబాకి పిల్లల యొక్క ఫలితంలో ఒక విశేషత మంచిగా అనిపించింది అది ఏమిటి? పవిత్రత పాటించటం. దీనిలో ఎంత సహించవలసి వచ్చినా, ఎంత వ్యతిరేఖత వచ్చినా కానీ ఈ విషయంలో 75% మంచిగా ఉన్నారు. కొంతమంది గొప్పలు కూడా చెప్పుకుంటున్నారు అయినప్పటికీ 75% ఈ విషయంలో పాస్ అయ్యి చూపించారు. ఇప్పుడు దీని తర్వాత రెండవ

Created by Universal Document Converter

సబ్జక్టు ఏమిటి? క్రోధం. దేహాభిమానం అనేది మొత్తానికి సంబంధించినది. కానీ క్రోధం యొక్క సబ్జక్టులో చాలా తక్కువమంది పాస్ అవుతున్నారు. క్రోధం వికారం కాదు, శస్త్రం అని భావిస్తున్నారు కానీ క్రోధం జ్ఞానీ ఆత్మలకు మహాశత్రువు. ఎందుకంటే క్రోధం అనేక ఆత్మల సంబంధ, సంపర్కంలోకి రావటం ద్వారా ప్రత్యక్షం అయిపోతుంది. మరియు క్రోధాన్ని చూసి బాబా పేరుకి చాలా గ్లాని (నింద) జరుగుతుంది. జ్ఞానీపిల్లలు కూడా ఇలా ఉంటారు, మేము చూసాము అంటారు. క్రోధానికి చాలా రూపాలు ఉన్నాయి. 1. మహాన్ రూపం గురించి అయితే మీకు తెలుసు – వీరు క్రోధంలో ఉన్నారు అని తెలిసిపోతుంది. 2. క్రోధం యొక్క సూక్ష్మ రూపం. అంటే ఈర్ష్య, ద్వేషం, అసహ్యం లోపల వస్తాయి. ఈ స్వరూపంలో గట్టిగా మాట్లాడటం లేదా పైకి ఏమీ కనిపించదు కానీ బయటికి కనిపించే క్రోధం ఎలా అయితే అగ్ని రూపమో, వారు స్వయం కూడా కాలిపోతూ ఉంటారు, ఇతరులను కూడా కాల్చేసారు. అలాగే ఈ ఈర్ష్య, ద్వేషం, అసహ్యం ఇవి లోలోపలే కాల్చేస్తూ ఉంటాయి. బయటికి ఎర్రగా, పచ్చగా అవ్వరు అలా అయినా మంచిదే కానీ వీరు నల్లగా అయిపోతారు. 3. క్రోధానికి చతురమైన రూపం కూడా ఉంది. అది ఏమిటి? అక్కడక్కడ సీరియస్ అవ్వాలి కదా అని చెప్తారు లేదా భావిస్తారు. అక్కడక్కడ కళ్యాణం కోసం 'లా' (నియమం) తీసుకోవలసి ఉంటుంది అని భావిస్తున్నారు. అది కళ్యాణమా, కాదా అని మిమ్మల్ని మీరు అడగండి. బాబా ఎవరికీ 'లా' చేతిలోకి తీసుకునే అవకాశం ఇవ్వలేదు. క్రోధంలోకి రండి, 'లా' చేతులలోకి తీసుకోండి అని బాబా ఏదైనా మురళీలో చెప్పారా? క్రోధం యొక్క అంశం లోపల ఉన్న కారణంగానే 'లా' చేతులలోకి తీసుకుంటున్నారు. నిమిత్త ఆత్మలు కూడా 'లా' చేతులలోకి తీసుకోరు, కేవలం రివైజ్ చేస్తారు అంతే. 'లా' చేతులలోకి తీసుకోరు కానీ బాబా ద్వారా తయారయిన 'లా' రివైజ్ చేయవలసి వస్తుంది. ఇది కూడా నిమిత్తమైన వారికే అవకాశం ఉంది అందరికి కాదు.

ఈరోజు బాప్‌దాదా కొద్దిగా అధికారికంగా శిక్షణ ఇస్తున్నారు, ప్రేమతో తీసుకోండి. బాప్‌దాదా పిల్లలు వ్రాసి ఇచ్చినటువంటి, చేసినటువంటి ప్రతిజ్ఞలు చూసి, విని నవ్వుకుంటున్నారు. ఇప్పుడు బాప్‌దాదా ప్రతి గుణాన్ని సంస్కారంగా చేసుకోండి అని చెప్పారు, దీనిని అండర్‌లైన్ చేసుకున్నారా? శాంతి స్వరూపంలో ఉండటం, సహనశీలంగా ఉండటం అనేది నా సంస్కారంగా అయిపోయింది అని ఇప్పుడు చెప్పాలి. మరలా బాప్‌దాదా వచ్చే సమయానికి ఈ 5–6 నెలలలో వీటిని మీ నిజ సంస్కారంగా తయారుచేసుకుని చూపించాలి అందువలన ఈరోజు ఫలితం చెప్తున్నాను. క్రోధం యొక్క రిపోర్ట్ చాలా వస్తుంది. చిన్నగా, పెద్దగా, రకరకాల రూపాలతో క్రోధంలోకి వచ్చేస్తున్నారు. ఇప్పుడు బాబా ఎక్కువ వివరంగా చెప్పటం లేదు కానీ కథలు చాలా మజాగా ఉంటున్నాయి. కనుక ఈరోజు నుండి క్రోధాన్ని ఏమి చేస్తారు? వీడ్కోలు ఇచ్చేస్తారా? (అందరూ చప్పట్లు కొట్టారు) చూడండి, చప్పట్లు మ్రోగించటం చాలా సహజం కానీ క్రోధం గురించి చప్పట్లు మ్రోగించలేదు. ఇప్పుడిక బాబా మాటిమాటికి చెప్పకూడదు అని అనుకుంటున్నారు కానీ మరలా దయ వస్తుంది చెప్తున్నారు. బాబా ప్రతిజ్ఞ అయితే చేసాము, కానీ... మరలా వచ్చేసింది, ఏమి చేయము అని ఇప్పుడిక చెప్పకూడదు. అనుకోవటం లేదు కానీ వచ్చేసింది అంటున్నారు. నీవే మాయకి చెప్పు, క్రోధానికి చెప్పు అంటున్నారు. ఈ పురుషార్థం కూడా బాబా చేస్తారు కానీ ప్రాప్తి పిల్లలు తీసుకుంటారా? ఈ శ్రమ కూడా బాబా చేయాలా? ఇలాంటి ప్రతిజ్ఞలు చేయవద్దు, మరలా 5 నెలలు తర్వాత ఫలితం చూస్తారు. మీకు చెప్పినా, చెప్పకపోయినా బాబా దగ్గరకి

Created by Universal Document Converter

చేరుకుంటుంది. ఏమి చేయము, అయిపోతుంది. పరిస్థితులు ఇలా వస్తున్నాయి. విషయం చాలా పెద్దది కదా... ఇలాంటి ఫలితం చెప్పవద్దు. బాబాకి కూడా అర్థం చేయించడానికి ప్రయతిస్తున్నారు. పిల్లలు చాలా తెలివైనవారు అయిపోయారు. బాబా చిన్న పెద్ద విషయాలను దాటుతున్నాము కదా. ఇది చాలా పెద్ద విషయం అని అంటున్నారు. ఇప్పుడు దోషం ఎవరిపై పెట్టారు? విషయంపై పెడుతున్నారు మరియు విషయం ఏమి చేస్తుంది? వస్తుంది మరియు వెళ్ళిపోతుంది. 5 వేల సంవత్సరాల తర్వాత మరలా వస్తుంది. 5 వేల సంవత్సరాల తర్వాత వచ్చే విషయంపై దోషం పెడుతున్నారు. ఇలా చేయకూడదు. ఏమిచేయము ...... అనేది సంకల్పంలో కూడా రాకూడదు బాప్‌దాదా క్రోధం గురించి విశేషంగా ఎందుకు చెప్తున్నారు? ఎందుకంటే క్రోధానికి మీరు వీడ్కోలు ఇచ్చేస్తే దీనిలో లోభం, కోరిక అన్నీ వచ్చేస్తాయి. లోభం అంటే కేవలం సంపాదన గురించి లేదా తినటం గురించే ఉండదు, రకరకాలుగా ఉంటుంది. జ్ఞానీ ఆత్మలకైనా, అజ్ఞానీ ఆత్మలకైనా ఏదైనా కోరిక ఉంటే అది కూడా లోభమే. క్రోధాన్ని సమాప్తి చేయటం ద్వారా లోభం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది, అహంకారం కూడా సమాప్తి అయిపోతుంది. అభిమానం వస్తుంది కదా - నేను పెద్దవాడిని, నేను తెలివైనవాడిని, నాకు అన్నీ తెలుసు వీరు చెప్పేది ఏమిటి! ఇలా అనుకున్నప్పుడే క్రోధం వస్తుంది. కనుక క్రోధానికి వీడ్కోలు ఇచ్చేస్తే అభిమానం మరియు లోభం కూడా వెనువెంట వీడ్కోలు ఇచ్చేస్తాయి. అందువలనే బాబా విశేషంగా లోభం గురించి చెప్పకుండా క్రోధం గురించి అండర్‌లైన్ చేయిస్తున్నారు. కనుక సంస్కారాన్ని తయారు చేసుకుంటారా? ఇప్పుడు అందరు చేతులు ఎత్తండి మరియు అందరి ఫోటో తీయండి. (అందరు చేతులు ఎత్తారు) ఇప్పుడు కొద్దిగానే శుభాకాంక్షలు ఇస్తున్నాను. చాలా కాదు ఫలితం చూసిన తర్వాత వతనం యొక్క దేవతలు, స్వర్గం యొక్క దేవతలు కూడా ఓహో! ఓహో!! అంటూ మీపై పూలవర్షం కురిపిస్తారు.

ఈరోజు నుండి ఎవరికి వారు చూసుకోండి, ఇతరులను చూడటం కాదు. ఇతరులలో ఈ విషయాలు చూసే నేత్రాన్ని మూసేయండి. స్థూల కళ్ళు అయితే మూసుకుని ఉండలేరు కదా కనుక మనస్సు యొక్క నేత్రాన్ని మూసి ఉంచండి - రెండవ వారు చేస్తున్నారా, మూడవ వారు చేస్తున్నారా అని నేను చూడకూడదు అనుకోండి. బాబా ఇంకా గట్టిగా చెప్తున్నారు - ఒకవేళ ఎవరైనా మహారథులు బలహీనంగా ఉన్నా ఆ బలహీనతలు వినటంలో మరియు చూడటంలో మనస్సుని అంతర్ముఖిగా చేసుకోండి. నవ్వు వచ్చే విషయం ఒకటి చెప్పనా - బాప్‌దాదా ఈరోజు కొంచెం స్పష్టంగా చెప్తున్నారు, మరోలా అనుకోకండి. మంచిది - ఇంకొక విషయం కూడా స్పష్టంగా చెప్తున్నాను - బాప్‌దాదా చూసారు, చాలామంది సమయం అనుసరించి, సదా కాదు అప్పుడప్పుడు మహారథుల యొక్క విశేషతలు తక్కువ చూస్తున్నారు మరియు బలహీనతలు చాలా లోతుగా చూస్తున్నారు మరియు అనుసరిస్తున్నారు కూడా, ఒకొరికొకరు వర్ణన కూడా చేసుకుంటున్నారు. అందరిలో చూసాము అంటున్నారు. మహారథులు కూడా చేస్తున్నారు. మేము అయితే వెనుక వచ్చాము అంటున్నారు. ఇప్పుడు మహారథీలు మారిపోతే మేము కూడా మారిపోతాము అంటున్నారు. కానీ మహారథీల తపస్సు, మహారథీల చాలాకాలం యొక్క పురుషార్థానికి వారికి ఎగ్స్ట్రా మార్కులు ఇచ్చి పాస్ విత్ ఆనర్ చేస్తాను కానీ మీరు మహారథులు మారితే మేము మారిపోతాము అని అదే నిరీక్షణలో ఉండిపోతారు, మోసపోతారు. అందువలన మనస్సుని అంతర్ముఖిగా చేసుకోండి. అర్థమైందా? అది చూసాము, ఇది చూసాము... అని

Created by Universal Document Converter

ఇలాంటి విషయాలు బాబా చాలా వింటున్నారు. మాకు కూడా కళ్ళు ఉన్నాయి కదా, మాకు కూడా చెవులు ఉన్నాయి కదా, మేము కూడా చాలా వింటున్నాము అని అంటున్నారు. కానీ ఈ విషయంలో మహారథీలతో పోటీ చేయకండి. మంచిలో పోటీ పడండి. చెడుతో పోటీ చేయకండి లేకపోతే మోసపోతారు. బాబాకి దయ వస్తుంది - మహారథీల యొక్క పునాది నిశ్చయం తెగిపోనిదిగా, అచంచలంగా ఉంది కనుక వారికి మరిన్ని ఆశీర్వాదాలు లభిస్తాయి. మనస్సు యొక్క నేత్రాన్ని ఈ విషయాల గురించి తెరిచి ఉంచకండి, మూసేయండి. వినడానికి బదులు మనస్సుని అంతర్ముఖిగా చేసుకోండి. అర్ధమైందా!

ఈరోజు వేడి వేడి హల్వా తిన్నారు కానీ నిజ సంస్కారంగా తయారుచేసుకోండి. శ్రమ చేస్తున్నారు ఇది కూడా బాబాకి మంచిగా అనిపించటం లేదు. బాప్‌దాదా పిల్లల యొక్క ఒక అద్భుత చిత్రం చూసారు. ఆ చిత్రం చూస్తారా! వినాలనుకుంటున్నారా, లేదా చాలా హల్వా తిన్నారా! అద్భుతమైన చిత్రం. బాప్‌దాదాకి కూడా అద్భుతం అనిపిస్తుంది. ఆ చిత్రం ఏమిటి? పిల్లలు చెప్పేది ఒకటి, చేసేది ఇంకొకటి, నోటితో మేము లక్ష్మీనారాయణులుగా అవుతాము, సీతారాములుగా కాదు అని చెప్తున్నారు కానీ చేసేది ఏమిటి? చెప్పటం అయితే లక్ష్మీ,నారాయణులు అవుతాము అని చెప్తున్నారు. చెప్పేవారి నోటిలో గులాబ్‌జామ్. కానీ చేసేది ఏమిటి? పక్కాగా లక్ష్మీ నారాయణులు అవుతారా అంటే 100 శాతం అవుతాము అని చెప్తారు. కానీ చిత్రం ఏమి చూపిస్తున్నారు? త్రేతాయుగీ రాముని సమానంగా యుద్ధం చేస్తున్నారు, చేతిలో సదా బాణాలు ఉంటున్నాయి. అనటం లక్ష్మీ, నారాయణులు అవుతాము అంటున్నారు కానీ త్రేతాయుగీ రాముని సమానంగా యుద్ధం చేస్తున్నారు. సగం సమయం యుద్ధంలో, సగం సమయం యోగంలో ఉంటున్నారు. అందరూ కాదు కానీ చాలామంది అలా ఉంటున్నారు. బాప్‌దాదాకి ఈ చిత్రం చూసి అద్భుతంగా అనిపిస్తుంది. ఏదైతే చెప్తున్నారో, ఏవైతే మంచి, మంచి విషయాలు ఆలోచిస్తున్నారో అవే చేయాలి. దానికి సహజ విధి వినిపించాను కదా - అసలైన సంస్కారాలను ప్రత్యక్షం చేయండి. సంస్కారం ద్వారా స్వతహాగానే కర్మ జరుగుతుంది. శ్రమ తక్కువ, ఫలితం ఎక్కువ ఉంటుంది, శ్రమ నుండి రక్షించబడతారు. ఎలా అయితే అర్ధకల్పం విశ్వ మహారాజుగా అయితే కొన్ని రకాలైన శ్రమ నుండి విడిపించబడతారో అదేవిధంగా ఈ సమయంలో నిజ సంస్కారాలను, సంస్కారంగా చేసుకోవటం ద్వారా స్వతహాగా శ్రమ నుండి విడిపించబడతారు. ఇక సమయం అనుసరించి బాణాలు ఉపయోగించి, యుద్ధం చేయవలసిన అవసరం ఉండదు. నిరంతరయోగి, కర్మయోగి, రాజయోగిగా స్వతహాగానే అయిపోతారు. యోగం జోడించవలసిన అవసరం ఉండదు. ప్రతి సెకను, ప్రతి సమయం యోగి జీవితం తయారైపోతుంది. ఇలాగే అవ్వాలి అనుకుంటున్నారు కదా?

జ్ఞానం, యోగం, ధారణ మరియు సేవ ఈ 4 సబ్జక్ట్స్ యొక్క సారం రెండు మాటలలో ఉంది. 1. బాబాయే నా ప్రపంచం. 2. ప్రతి గుణం, ప్రతి శక్తి నా యొక్క నిజసంస్కారం. కనుక ఈ రెండు మాటలు స్మృతిలో ఉంచుకోవాలి - ప్రపంచం మరియు సంస్కారం (సంసార్ ఔర్ సంస్కార్). కష్టమేమైనా ఉందా? కొద్దికొద్దిగా కష్టం అనిపిస్తుందా? ఎప్పుడైనా ఏదైనా విషయం వస్తే కష్టం అనిపిస్తుందా? కానీ విషయం మీ ముందు ఏమిటి? విషయం పెద్దదా లేక బాబా పెద్దవారా? ఎవరు పెద్ద? కానీ ఆ సమయంలో విషయం పెద్దదిగా అనిపిస్తుంది. బాబాయా

Created by Universal Document Converter

దగ్గర ఆ సమయంలో పిల్లల యొక్క ఫోటోలు చాలా ఉన్నాయి. మ్యూజియం ఉంది. ఎప్పుడైనా వస్తే చూడవచ్చు. మీ ఫోటో చూసుకోండి కానీ ఇప్పుడు సమాప్తి సమారోహం జరుపుకోండి. ఎప్పుడైతే మీరు సమాప్తి సమారోహం జరుపుకుంటారో అప్పుడు విశ్వ పరివర్తనా సమారోహం మీ ఎదురుగా వస్తుంది.

మరోవిషయం చెప్పనా, వినడానికి తయారుగా ఉన్నారా? పిల్లలే యజమానులు కదా! కనుక యజమానుల నుండి ఆజ్ఞ తీసుకుని చెప్పవలసి వస్తుంది. బేహద్ హాల్ కదా! రుద్రమాల చూపిస్తారు కదా, అలాగే ఇక్కడికి వచ్చి చూస్తే రుద్రమాలలా ఉంది. కేవలం మీ ముఖాలు ఒకటే కనిపిస్తున్నాయి. కనుక ఈ బేహద్ హాల్‌లో బాప్‌దాదా కూడా విశాల హృదయంతో బేహద్ విషయాలు చెప్తున్నారు. నిన్న ఏమి వారం? (బుధవారం) బుధవారం యొక్క విషయం చెప్తున్నాను. ఈరోజు రాత్రి అందరు ఆట చూసి కొద్దిగా అలసిపోయారు కదా! కొద్దిగా అలజడి అయితే అయ్యారు కదా? (రాత్రి తుఫాన్‌తో పాటు వర్షం కూడా వచ్చింది) అంతిమ సమయంలో ఇంకా చాలా జరగనున్నాయి. కొద్దిగా రిహార్సల్ చూపించాలి కదా! బ్యాగ్, బ్యాగేజ్ సర్దుకుని పరుగు పెట్టడం ఇది కూడా ఎక్సర్‌సైజ్ (వ్యాయామం) అయ్యింది కదా! మామూలుగా అయితే పెద్ద పెద్ద మాతలు పరుగుపెట్టలేరు కానీ రాత్రి పెట్టె బెడ్డింగ్ పట్టుకుని పరుగుపెట్టారు కదా! అందువలన ఇది కూడా ఆట. వ్యాయమం అయ్యింది కదా! ఇవి చిన్న చిన్నవి మాత్రమే అంతిమంలో జరిగే వాటిముందు ఇవేమీ గొప్పవి కాదు. ఇది కూడా అభ్యాసం ఉండాలి. బాప్‌దాదా చెప్పారు కదా, ఎవరెడీగా ఉండండి అని.దీనిలో కూడా ఎవరెడీగా ఉండాలి, వర్షం వచ్చింది సెకనులో వెళ్ళిపోయింది. ఎవరైనా అలజడి అయ్యారా? సెకనులో సెట్ అయిపోయారు. బాప్‌దాదా కూడా చెప్పారు - పక్కాగా తయారయ్యేంత వరకు తక్కువ సంఖ్య రండి అని. కానీ ఎంత తక్కువ రమ్మంటే అంత పెరిగిపోతున్నారు. రావద్దు అని ఎర్ర జెండా కూడా చూపిస్తున్నారు అయినా కానీ వస్తున్నారు మరి ఆట చూడండి. బాప్‌దాదా పిల్లల యొక్క స్నేహం చూసి సంతోషిస్తున్నారు - రండి పిల్లలూ! రండి!! అనే సదా పిల్లలకు చెప్తున్నారు. రావద్దు అని ఎలా అంటారు ! అంటారా? ఎంతమంది వచ్చారో అంతమంది సంతోషంతో వచ్చారు. మరియు సంతోషం తీసుకుని వెళ్ళాలి. టోలీతో పాటు వెనువెంట మొదట సంతోషం పంచిపెట్టాలి. దానిలో పాటు టోలీ కూడా పంచిపెట్టాలి. మంచిది.

నిన్నటి విషయం చెప్తున్నాను - నిన్న వతనంలో ఎడ్వాన్స్‌పార్టీ ప్రత్యక్షం అయ్యింది. బాప్‌దాదాతో ఆత్మికసంభాషణ చేస్తున్నారు మరియు బాబాని అడుగుతున్నారు - మమ్మల్ని నిమిత్తంగా ఏ సేవార్థం పంపించారో ఆ సేవ ఎప్పుడు ప్రారంభం అవుతుంది? అని. బాప్‌దాదా ఏమి జవాబు ఇచ్చి ఉంటారు? వారు మాటిమాటికి ఇదే చెప్తున్నారు - ఎడ్వాన్స్ పార్టీలో మాకు ఏదైతే జన్మ లభించిందో అది విశేషకార్యం కోసం ఇచ్చారు, ఎక్కువమంది మంచి, మంచి యోగీ ఆత్మలు, జ్ఞానీ ఆత్మలు, మహావీర్ ఆత్మలు కూడా చాలామంది ఎడ్వాన్స్‌పార్టీలోకి వెళ్ళారు మరియు వారి వెంట వెళ్ళినవారు కూడా చాలామంది స్నేహి, గుప్త యోగీ ఆత్మలు ఉన్నారు, కొంతమందిని మీ లెక్క ప్రకారం మహారథీ అని అనరు, ఎక్కువమంది సాధారణమైనవారే అని అంటారు కానీ అటువంటి వారిలో కూడా స్నేహం మరియు యోగంలో మంచిగా శక్తిశాలిగా ఉన్నవారు ఉన్నారు, విశేషంగా యోగం అనే సబ్జెక్టులో ముందు ఉండే అటువంటి ఆత్మలు యోగబలం ద్వారా

Created by Universal Document Converter

జన్మనిచ్చేటందుకు నిమిత్తులై కొత్తసృష్టిని స్థాపిస్తారు. అటువంటి వారు మా సేవ ఎప్పుడు ప్రారంభం అవుతుంది అని అడుగుతున్నారు? ఇలా వెళ్ళిపోయిన వారిలో కూడా కొన్ని ఆత్మలకి వేరే పాత్ర కూడా ఉంది. అందరి పాత్ర ఒకేవిధంగా ఉండదు. కానీ ఎక్కువమందికి కొత్త సృష్టి యొక్క స్థాపనాపాత్ర ఉంది. ఇలా ఆత్మిక సంభాషణ జరుగుతుంది. బాప్‌దాదా నవ్వుకుంటూ వారిని వేరే వేరే విషయాలలో బిజీ చేసేసారు. ఎందుకంటే ఎప్పుడు అనే దానికి జవాబు బాబా ఒక్కరే చెప్పేది కాదు, మీరందరు కూడా చెప్పాలి. మీరు ఎప్పుడైతే ఎవరెడీ అంటారో అప్పుడు వారి సేవ ప్రారంభం అవుతుంది. అందువలనే వినాశనం యొక్క సమయం ఎప్పుడూ నిర్ణయం అవ్వదు, అకస్మాత్తుగా జరుగుతుంది. బాప్‌దాదా మొదటే సైగ చేస్తున్నారు, తర్వాత ఇక మరలా బాబాని నిందించవద్దు సైగ అయినా చేయలేదు అని. అకస్మాత్తుగా జరుగుతుంది, ఎవరెడీగా ఉండాలి. దీని కొరకే ఒక నిమిత్త మహారథిని ఉదాహరణగా చేసాను. (చంద్రమణి దాదీ). డ్రామానుసారం జరిగింది కానీ ఏదోక విశాల సేవకి నిమిత్తం అవుతారు. అందువలన ఏమి చేస్తారు? బాప్‌దాదాని కలిసినప్పుడు అందరు మనస్సుతో చెప్పాలి, కాగితంపై వ్రాసి ఇచ్చే ప్రతిజ్ఞ లేదా నోటితో చేసే ప్రతిజ్ఞ కాదు, మనస్సుతో ప్రతిజ్ఞ చేసి చూపించాలి. " మేమందరం అన్ని పాత సంస్కారాలను తొలగించుకుని మా యొక్క నిజ సంస్కారాలను ధారణ చేసే ఎవరెడీ ఆత్మలం" అని. మంచిదేనా? చేస్తారా? చిన్న, చిన్న విషయాలు సమాప్తి చేయండి. 60 సం॥లు కలిగిన వారు చిన్న పిల్లల వలె బంతితో ఆడుకుంటే బావుండదు కదా. అలాగే మీరు కూడా బంతితో ఏమిటి, మట్టితో కూడా ఆడుకుంటున్నారు. దేహాభిమానం అనే మట్టితో ఆడుకుంటున్నారు. ఇప్పుడు జ్ఞాన రత్నాలతో ఆడుకోండి, గుణాలతో ఆడుకోండి, శక్తులతో ఆడుకోండి, మట్టితో కాదు. ఏరకంగా అయినా దేహాభిమానంలోకి వస్తే మట్టితో ఆడుకుంటున్నట్లే. వతనం యొక్క సమాచారం విన్నారా!

ఈరోజు విశేషంగా యజ్ఞమాత, సరస్వతి మాత పిల్లలందరికీ ప్రియస్మృతులు ఇచ్చారు. అందరూ ఇచ్చారు కానీ విశేషంగా యజ్ఞమాత మీ అందరికీ మనస్సుతో చాలా, చాలా ప్రియస్మృతులు ఇచ్చారు మరియు ఇదే మహామంత్రం స్మృతి ఇప్పిస్తున్నారు ఇప్పుడు ఇంటికి వెళ్ళడానికి తయారవ్వండి అని. హద్దులను వదిలేయండి, ఎగిరిపోండి అని. యజ్ఞమాతతో ప్రేమ ఉంది కదా! మంచిది!

ఈరోజు చాలా విషయాలు వినిపించాను, ఇప్పుడు ఒక సెకనులో ఒక్కసారిగా మనస్సు, బుద్ధిని స్పష్టంగా చేసుకుని ఒకే బాబాతో సర్వ సంబంధాల యొక్క , బాబాయే ప్రపంచం - వ్యక్తులైనా, సంబంధం అయినా, ప్రాప్తులు అయినా .... అన్నీ ఒక బాబాయే ఇలా బాబా స్మృతిలో, ఈ రూపంలో, ఈ రసంలో, ఈ అనుభవంలో లీనం అవ్వండి. (ఇలా బాప్‌దాదా 3 నిమిషాలు డ్రిల్ చేయించారు) మంచిది!

**నలువైపుల ఉన్న బాబా యొక్క ప్రేమలో లవలీనం అయ్యే ఆత్మలకి, బాబా యొక్క సేవాధారి పిల్లలకి, సహజ పురుషార్థిగా అయ్యే శ్రేష్ఠ ఆత్మలకి, సదా బాబా సమానంగా అయ్యే లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా తయారుచేసుకునేవారికి, బాబా యొక్క సమీప ఆత్మలకు, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సంగమయుగి ప్రాప్తుల యొక్క ప్రాలబ్ధాన్ని అనుభవం చేసుకోండి, మాస్టర్ దాత, మహా సహయోగి అవ్వండి ... 13-11-97

ఈరోజు భాగ్యవిధాత బాబా తన యొక్క శ్రేష్ట భాగ్యవాన్ పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క భాగ్యరేఖలు చూసి భాగ్యవిధాత బాబా కూడా సంతోషిస్తున్నారు. ఎందుకంటే కల్పమంతటిలో మీ వంటి శ్రేష్టభాగ్యం ఏ ధర్మాత్మకి కానీ. మహాన్ ఆత్మకి కానీ, రాజ్యాధికారి ఆత్మకి కానీ, ఎవరికీ కూడా ఇంత భాగ్యం లేదు. సంగమయుగి శ్రేష్ట ఆత్మలకి ఉన్న భాగ్యం ఇంకెవ్వరికి లేదు. మస్తకం ద్వారా మీ భాగ్యరేఖలు చూసుకుంటున్నారా? బాప్‌దాదా ప్రతి ఒక బిడ్డ మస్తకంలో మెరుస్తున్న జ్యోతి యొక్క శ్రేష్ట రేఖను చూస్తున్నారు. మీరందరు కూడా మీ యొక్క శ్రేష్టరేఖలను చూసుకుంటున్నారా? నయనాలలో చూస్తే స్నేహం మరియు శక్తి యొక్క రేఖలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నోటి ద్వారా మధుర శ్రేష్టవాణీ యొక్క రేఖలు మెరుస్తున్నాయి. పెదవులపై చూస్తే ఆత్మిక చిరునవ్వు, ఆత్మిక సంతోషం యొక్క రేఖ స్పష్టంగా కనిపిస్తుంది. హృదయంలో చూస్తే, మనస్సులో చూస్తే మనోభిరాముని ప్రేమలో లవలీనం అయిన రేఖ స్పష్టంగా కనిపిస్తుంది. చేతులలో చూస్తే సర్వఖజానాల సంపన్నత యొక్క రేఖ స్పష్టంగా కనిపిస్తుంది. పాదాలలో చూస్తే ప్రతి అడుగులో కోట్ల సంపాదన యొక్క రేఖ స్పష్టంగా కనిపిస్తుంది. ఎంత ఉన్నతమైన భాగ్యం!

భాగ్యవిధాత బాబా ప్రతి ఒక్క బిడ్డకి పురుషార్థం ద్వారా, శ్రేష్టకర్మల యొక్క కలం ద్వారా ఈ అన్ని రేఖలు గీసుకోవడానికి విశాలహృదయంతో, విశాలమైన అవకాశం ఇచ్చారు. ఎంత పెద్ద రేఖ కావాలంటే అంత పెద్ద రేఖ గీసుకోండి కానీ సమయం లోపలే గీసుకోవాలి. బాబా కలం మీ చేతికి ఇచ్చారు ఎంత పెద్దది కావాలంటే అంత పెద్దది గీసుకోండి. ఆ రేఖ గీసుకోవటం వస్తుందా? గీసుకున్నారా లేక గీసుకోవటం రావటంలేదా? అందరికీ వస్తుందా? (వస్తుంది) చాలా మంచిది. చూడండి, ఇప్పటి మీ శ్రేష్ట భాగ్య రేఖ మొత్తం కల్పం కూడా శ్రేష్టంగా తయారుచేస్తుంది, 21 జన్మలు సదా సంపన్నంగా మరియు సుఖీగా ఉండే రేఖ ఉంటుంది మరియు ద్వాపర, కలియుగాలలో కూడా పూజ్యులుగా అయ్యే రేఖ శ్రేష్టంగా ఉంటుంది. ఈ సమయం యొక్క రేఖ కల్పం అంతా సదా వెంట వస్తుంది ఎందుకంటే అవినాశి బాబా యొక్క అవినాశి రేఖ. మీ భాగ్య రేఖ సదా స్మృతిలో ఉంటుందా? స్మృతి ఉంటుంది కానీ సదా ప్రత్యక్షంగా ఉంటుందా లేక గుప్తంగా ఉంటుందా? సదా ప్రత్యక్షంగా ఉంటుందా? దీనిలో తక్కువగా చేతులు ఎత్తుతున్నారు. సదా ప్రత్యక్షంగా ఉండాలి. ప్రత్యక్షంగా ఉన్నదానికి గుర్తు - పాత స్మృతులు. పాత సంస్కారాల యొక్క రేఖలు గుప్తంగా ఉంటాయి. గుప్తం అయిపోతూ, అయిపోతూ సమాప్తి అయిపోతాయి. ఎక్కడ శ్రేష్టభాగ్యం యొక్క రేఖలు ప్రత్యక్షం అవుతాయో అక్కడ పాత రేఖలు ప్రత్యక్షం అవ్వటం అసంభవం. ఒకవేళ ప్రత్యక్షం అవుతున్నాయి అంటే శ్రేష్టభాగ్యరేఖ ఇంకా ప్రత్యక్షం అవ్వలేనట్లు రుజువు అవుతుంది. ఏమని భావిస్తున్నారు? ఇంత శ్రేష్టభాగ్యం యొక్క రేఖలు ప్రత్యక్షం అవ్వాలా లేక గుప్తంగా ఉండాలా? బాప్‌దాదా వర్తమాన సమయంలో పిల్లలందరిని వర్తమాన సంగమయుగి ప్రాప్తులయొక్క ప్రాలబ్ధరూపంలో చూడాలనుకుంటున్నారు. పురుషార్థం చాలా సమయం చేసారు. ఇప్పుడు పురుషార్థం స్వతహాగా నడవాలి. శ్రమతో కూడిన పురుషార్థం

Created by Universal Document Converter

కాదు. అంతిమం వరకు పురుషార్థం యొక్క శ్రమ చేస్తూనే ఉంటారా? సంగమయుగి ప్రాప్తుల యొక్క అనుభవాన్ని ఇప్పుడు చేసుకోకపోతే ఇంకెప్పుడు చేసుకుంటారు! భవిష్య ప్రాలబ్ధం వేరేవిషయం. అది ఇప్పటి పురుషార్థం యొక్క నీడ. అది మీ వెనుక స్వతహాగానే వస్తూ ఉంటుంది. కానీ విశేషమైన విషయం ఏమిటంటే ఈ సమయంలోనే ప్రాలబ్ధం పొందాలి. ఎవరైనా ఎలా ఉన్నారు? పరిస్థితి ఏమిటి? అని అడిగితే ఇప్పటి వరకు ఇంకా పురుషార్థం నడుస్తుంది అని చెప్పకూడదు. పురుషార్థులే కానీ ఇప్పుడు పురుషార్థం యొక్క ప్రాలబ్ధాన్ని అనుభవం చేసుకోండి. సర్వశక్తిసంపన్నం, సర్వజ్ఞానసంపన్నం, సర్వవిఘ్న వినాశకమూర్తి ఇప్పటి ఈ ప్రాప్తులు భవిష్యత్తులో స్వతహాగా లభిస్తాయి. ఎలా అయితే భవిష్యత్తులో కేవలం ప్రాప్తి తప్ప పురుషార్థం ఉండదో అదేవిధంగా ఇప్పుడు మిగిలి ఉన్న ఈ సమయంలో కూడా ప్రాలబ్ధాన్ని అనుభవం చేసుకోండి. చేసిన పురుషార్థం అనుసరించే ప్రాలబ్ధం కూడా ఉంటుంది.

బాప్‌దాదా పిల్లల నుండి ఏమి కోరుకుంటున్నారు? బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు – ఉన్న ఈ కొద్ది సమయంలో పురుషార్థం యొక్క ప్రాలబ్ధస్వరూపంగా అవ్వండి. కాగలరా లేక పురుషార్థం యొక్క శ్రమయే మంచిగా అనిపిస్తుందా? ప్రాలబ్ధం పొందేవారిగా అవుతారా? ఇప్పుడు పురుషార్థం చేస్తున్నాము, పురుషార్థం అయిపోతుంది, చేసి చూపిస్తాము ఈ మాటలు సమాప్తి చేయాలి. చేసి చూపిస్తారా, ఎప్పుడు చేసి చూపిస్తారు వినాశన సమయానికి చేసి చూపిస్తారా? దీనికి చాలా సహజవిధి ఉంది – ఇప్పుడు మాస్టర్ దాత అవ్వండి. బాబా నుండి తీసుకున్నారు మరియు తీసుకుంటూ ఉండండి, కానీ ఆత్మల నుండి తీసుకునే భావన పెట్టుకోకండి – వీరు చేస్తే ఇలా ఉంటుంది, వీరు మారితే నేను మారతాను ఇవన్నీ తీసుకునే భావన ఉంచుకోవటం. ఇలా ఉంటే అలా ఉంటాము ఇవన్నీ తీసుకునే భావనలు. అలా ఉండాలి కాదు, అలా చేసి చూపించాలి. అవుతుంది కాదు, అవ్వవలసిందే నేను చేయవలసిందే. నేను తరంగాలు ఇవ్వాలి, నేను గుణాల సహయోగం ఇవ్వాలి, నేను శక్తుల సహయోగం ఇవ్వాలి. ఇలా మాస్టర్‌దాత అవ్వండి. తీసుకోవాలంటే ఒకే బాబాతో తీసుకోండి. ఒకవేళ ఇతర ఆత్మలనుండి లభిస్తున్నా కానీ బాబా నుండి తీసుకున్నదే లభిస్తుంది. దాత అయ్యి విశాలహృదయులు అవ్వండి. ఇస్తూ ఉండండి, ఇవ్వటం వస్తుందా? లేదా కేవలం తీసుకోవటమే వస్తుందా? ఇప్పుడు ఏదైతే జమ చేసుకున్నారో అదే ఇవ్వండి. పరస్పరం బ్రాహ్మణ ఆత్మపట్ల కూడా దాత అవ్వండి. ఇతరులు ఇస్తే నేను ఇస్తాను అని కాదు, నేను ఇవ్వాలి అనుకోండి. మీ దగ్గర ఖజానా ఉందా? నిండుగా ఉందా? గుణాలతో నిండుగా ఉన్నారా? శక్తులతో నిండుగా ఉన్నారా? మరి ఎందుకు ఇవ్వటం లేదు? మీ కోసం దాచుకుని ఉంచుకున్నారా? ఖజానాలతో నిండుగా ఉన్నప్పుడు వాటిని ఇస్తూ వెళ్ళండి. వీరు ఎందుకు చేస్తున్నారు? వీరు ఎందుకు అంటున్నారు? అని ఆలోచించకండి. దయాహృదయులై మీ యొక్క గుణాలు, శక్తుల సహయోగం ఇవ్వండి, వీరినే మాస్టర్‌దాత, మహాసహయోగి అంటారు. సహయోగిగా కూడా కాదు; మహాసహయోగి అవ్వండి; మహాదాత అవ్వండి. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అర్థమైందా?

బాప్‌దాదా ఇప్పటివరకు పిల్లల యొక్క శ్రమ చూడలేకపోతున్నారు. డైమండ్ జూబ్లీ సమాప్తి అయిపోయింది మరియు ఇప్పుడు మచ్చలేని వజ్రంగా అయ్యేటందుకు పురుషార్థం చేస్తున్నారు. డైమండ్ జూబ్లీ అంటే ప్రతి బ్రాహ్మణ ఆత్మ వజ్రంగా మెరుస్తూ కనిపించాలి. డైమండ్ జూబ్లీ

Created by Universal Document Converter

మనదికాదు, దాదీలది అని భావిస్తున్నారు. మీదా లేక దాదీలదా? ఎవరిది? యజ్ఞస్థాపన యొక్క డైమండ్‌జూబ్లీ జరిగింది. కేవలం దాదీలదే కాదు. స్థాపనాకార్యం యొక్క డైమండ్‌జూబ్లీ. మీరందరు 2 సం॥ల వారైనా 12 సం॥ల వారైనా, 50 సం॥ల వారైనా కానీ అందరు స్థాపనకి నిమిత్తం అయ్యారు కదా? లేదా? నిమిత్తులేనా? బ్రాహ్మణులు అంటేనే బ్రహ్మాబాబాతో పాటు స్థాపనా కార్యానికి నిమిత్తం అయ్యారు. అటువంటి వారే బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులుగా పిలవబడతారు. అందరూ బ్రహ్మాకుమారీ, కుమారులేనా లేక పురుషార్థి కుమారీ, కుమారులా? ఎవరు? బ్రహ్మాకుమారీ, కుమారులు అంటే జన్మ తీసుకోగానే బ్రహ్మాబాబాతో పాటు స్థాపనకి నిమిత్తం అయ్యారు. మేము ఇప్పుడు క్రొత్తవాళ్ళం, చిన్నవాళ్ళం ఇలా ఆలోచించకండి. కానీ ఇప్పుడు సమయం అనుసరించి సమయం యొక్క సమాప్తి సమీపంగా వస్తుంది కనుక క్రొత్తవారైనా, చిన్నవారైనా తీవ్ర పురుషార్థం చేయాలి. బ్రాహ్మణులు అయితే ఇంత తీవ్ర పురుషార్థం చేయండి, ఒకవేళ క్షత్రియులు అయితే వదిలేయండి. బ్రాహ్మణుల నుండి దేవత అని అంటారు కానీ క్షత్రియుల నుండి దేవత అని అనరు. బ్రాహ్మణఆత్మలే స్థాపనకి నిమిత్తం అవ్వాలి. నిమిత్తమయ్యే ఉన్నారు. అందువలన ఇప్పుడు మాస్టర్ దాత అవ్వండి. దానం చేయకండి కానీ సహయోగం ఇవ్వండి. బ్రాహ్మణులు బ్రాహ్మణులకి దానం చేయరు, సహయోగం ఇస్తారు. కనుక ఏమంటారు? మహాదాత మరియు మహాసహయోగి అవ్వండి. ఇప్పుడు ఒక సంవత్సరంవారైనా బాల్య విషయాలను సమాప్తి చేయండి ఎందుకంటే ఇప్పుడు పిల్లలందరూ వానప్రస్థస్థితికి సమీపంగా ఉన్నారు. సమయం యొక్క సమీపత అనుసరించి, డ్రామా నియమ ప్రమాణంగా ఇప్పుడు అందరూ వానప్రస్థస్థితికి సమీపంగా ఉన్నారు.

బాప్‌దాదాకి తెలుసు పిల్లలకు బాబాపై ప్రాణప్రదమైన స్నేహం ఉంది అని లేదా పైపై స్నేహం ఉందా? మనస్సుతో స్నేహం ఉంది కనుకే పరుగుపెట్టుకుని వచ్చారు కదా? చూడండి, బేహద్ హాల్‌లో, బేహద్ తండ్రి యొక్క పిల్లలు, బేహద్ రూపంలో విరాజమానమై ఉన్నారు. ఈ హాల్ బావుందనిపిస్తుందా లేక దూరంగా అనిపిస్తుందా? కూర్చోవటంలో దూరంగా కూర్చున్నారు కానీ బాప్‌దాదా తన మనస్సు అనే చాలా పెద్ద తెరపై దూరంగా కూర్చున్న పిల్లలను కూడా దగ్గరగా చూస్తున్నారు. దూరంగా చూడటంలేదు. బాప్‌దాదా హృదయం అనే తెర చాలా పెద్దది. ఇప్పటి వరకు వైజ్ఞానికులు కూడా ఇటువంటి తెరను కనిపెట్టలేదు. అందువలనే మీరు దూరంగా కూర్చోలేదు, బాప్‌దాదా హృదయంలో కూర్చున్నారు. ఇలా భావిస్తున్నారా? కుర్చీపై కూర్చున్నారా లేదా తివాచీపై కూర్చున్నారా లేదా బాబా హృదయంలో కూర్చున్నారా? దృశ్యం చాలా బావుంది, పూర్తిగా వెనుక వరకు నిండిపోయింది. ఏదైనా ఖాళీ ఉందా? బాప్‌దాదా చూస్తున్నారు, వెనుక కొద్దిగా ఖాళీ ఉంది.

బాప్‌దాదా మీ అందరికీ పని ఇచ్చారు. మీరు మర్చిపోయి ఉండవచ్చు కానీ బాప్‌దాదా మర్చిపోలేదు. ఏమి పని ఇచ్చారు? (క్రోధముక్తులు అవ్వండి) ఈరోజు అది అడగటంలేదు. మొదటి అవకాశం తీసుకున్నారు కదా కనుక ఈరోజే క్రోధముక్తులుగా అయ్యారా అని అడిగితే బలహీనం అయిపోతారు. బాప్‌దాదాకి ఫలితం తెలుసు, అడుగుతాను. మిమ్మల్ని కూడా అక్కడినుండి ఫలితం అడుగుతాను, ఈరోజు వదిలేస్తున్నాను. 9 లక్షల మందిని తయారుచేయమని పని ఇచ్చాను కదా! ప్రతి జోన్‌కి చెప్పాను జ్ఞాపకం ఉందా? ఏ జోన్ 9 లక్షలు తయారుచేశారు?

Created by Universal Document Converter

బెంగాల్, బీహార్ వారి సేవా సమయం కదా! బెంగాల్, బీహార్ వారు 9 లక్షలు తయారుచేసారా? నిశ్శబ్ధంగా ఉన్నారు. మాట్లాడటంలేదు. ఒక జోన్ కాదు, అన్ని జోన్‌లు కలిసి, దేశం వారు, విదేశం వారు కలిసి 9 లక్షలు తయారుచేసారా? విదేశం వారు చెప్పండి? 9 లక్షల మందిని తయారుచేసారా? బాప్‌దాదా అయితే తను వచ్చే తారీఖు నిర్ణయం చేసుకుంటున్నారు మరియు ఆ తారీఖుకే వస్తున్నారు. మీరు కూడా అన్ని విషయాలకి తారీఖు నిర్ణయం చేసుకుంటున్నారా? ఈ హాల్ ఎప్పుడు తయారవుతుంది, ఫంక్షన్ ఎప్పుడు అని తారీఖు నిర్ణయించుకుంటారు కదా? మరి దీని తారీఖు ఏమిటి? నిర్ణయించారా? వినాశనానికి ముందా లేదా అంతిమంలోనా? ఏమి ఆలోచించారు? ఏ తారీఖు? ఏదైనా తారీఖు ఉందా లేదా ఇప్పుడింకా నిర్ణయించలేదా? ఇది కూడా బాబా నిర్ణయంచాలా? ఇది మీరే నిర్ణయించాలి. బాప్‌దాదా చెప్తారు – శుభకార్యంలో ఆలశ్యం చేయకండి అని మరి ఏమి చేస్తారు? ఈ సీజన్ అంతిమంలో అయిపోయినా పర్వాలేదు. ఇంత ధైర్యం ఉందా ? కేవలం దాతగా అవ్వండి. దాతగా అయితే దాత యొక్క భావన ద్వారా మీ యొక్క ఉన్నతకుటుంబీకులు మరియు సమీపప్రజలు చాలా త్వరగా తయారవుతారు. వారు ఎదురుచూస్తున్నారు, మీరు కేవలం దాత అవ్వండి. దీనిలోనే ఆలశ్యం ఉంది. మహా సహయోగిగా అవ్వటంలో ఆలశ్యం ఉంది. ఖజానాలను ఎక్కువగా స్వయంపట్ల లేదా స్వయం సేవల పట్ల ఉపయోగిస్తున్నారు. మీ సేవల యొక్క బాధ్యతలలో ఎక్కువ ఉపయోగిస్తున్నారు. మహా దాత అయ్యి, బేహద్ దాత అయ్యి, విశ్వం యొక్క గ్లోబ్‌పై నిల్చుని బేహద్ సేవలో తరంగాలు వ్యాపింపచేయండి. విశ్వరాజుగా అవ్వాలి కానీ కేవలం మీ జోన్‌కి మీ సేవాపరిధికి రాజు అవ్వటం కాదు. విశ్వకళ్యాణకారులు కనుక ఇప్పుడు బేహద్‌లోకి వెళ్ళండి. బేహద్‌లోకి వెళ్ళటం ద్వారా హద్దు విషయాలు స్వతహాగానే సమాప్తి అయిపోతాయి. మనోబలం చాలా శ్రేష్టమైన బలం దానిని ఉపయోగించటం లేదు. వాణీ మరియు సంబంధ, సంపర్కాల సేవలో బిజీ అయిపోతున్నారు. ఇప్పుడు మనోబలాన్ని పెంచుకోండి. ఇప్పుడు మీరు వాణీ ద్వారా మరియు సంబంధం ద్వారా, సహయోగం ద్వారా బేహద్‌సేవ చేస్తున్నారు కానీ ఇప్పుడు మనోబలం ద్వారా చేయండి. మనోబలం యొక్క బేహద్ సేవ అంటే మీ యొక్క బేహద్ వృత్తి ద్వారా, మనోబలం ద్వారా విశ్వం యొక్క గోళంపై ఉన్నతస్థితిలో స్థితులైతే, బాబాతో పాటు పరంధామం యొక్క స్థితిలో స్థితులై ఈ సేవ కొద్ది సమయం చేసినా దీనికి ప్రాలబ్ధం అనేక రెట్లు లభిస్తుంది.

ఈనాటి సమయం మరియు పరిస్థితులు అనుసారంగా మనోబలం యొక్క సేవయే అంతిమసేవ. ఈ అభ్యాసం ఇప్పటినుండి చేయండి. వాణీ ద్వారా లేదా సంబంధ, సంపర్కాల ద్వారా సేవ చేస్తున్నారు కానీ ఇప్పుడు ఈ సేవ యొక్క అవసరం ఉంది. కనుక వెనువెంట ఈ అభ్యాసం కూడా చేయండి. ఏమి చేయాలో అర్థమైందా? ఆదిలో బాబా యొక్క మనస్సు ద్వారానే ఆత్మిక ఆకర్షణ పిల్లలను ఆకర్షించింది అలాగే ఆ మనసాసేవ కూడా ఇదే అద్భుతం చూపిస్తుంది. మరియు ఆదిలో మనసాసేవ యొక్క ప్రభావం ఇప్పుడు కూడా చూస్తున్నారు, ఆ ఆత్మలే ఇప్పుడు కూడా పునాదిగా అయ్యారు. డ్రామానుసారంగా ఇది బాబా యొక్క మనసా ఆకర్షణకు రుజువు. ఎంతమంది పక్కాగా అయ్యారు! అంతిమంలో కూడా ఇప్పుడు ఎవరైతే బాబాతో పాటు మీ యొక్క మనసా ఆకర్షణ ద్వారా, మీ యొక్క ఆత్మిక ఆకర్షణ ద్వారా ఎవరైతే ఆత్మలు వస్తారో వారు

Created by Universal Document Converter

సమయం అనుసరించి సమయం తక్కువ, శ్రమ తక్కువ మరియు బ్రాహ్మణ పరివారంలో వృద్ధికి నిమిత్తం అవుతారు. ఆది స్థితియే అంతిమంలో కూడా చూస్తారు. ఆదిలో బ్రహ్మాబాబా యొక్క సాధారణ రూపం చూసేవారు కాదు, కృష్ణుని రూపాన్ని అనుభవం చేసుకునేవారు. సాక్షాత్కారం వేరే విషయం కానీ నడుస్తూ, తిరుగుతూ, సాక్షాత్ స్వరూపంలో కృష్ణుడిని చూసారు. స్థాపన ఆదిలో బాబా ఒక్కరే చేసారు కానీ అంతిమంలో పిల్లలైన మీరు కూడా ఆత్మల ముందు సాక్షాత్తు దేవీదేవతల రూపంలో కనిపిస్తారు. వీరు సాధారణమైనవారు కాదు అని అప్పుడు అందరు అర్థం చేసుకుంటారు. పూజ్యస్థితి యొక్క అనుభవం చేసుకుంటారు. అప్పుడే బాబాతో పాటు మీ యొక్క ప్రత్యక్షతా పరదా తెరుచుకుంటుంది. ఇప్పుడు ఒంటరిగా బాబా ఒక్కరే కాదు పిల్లలతో పాటు ప్రత్యక్షం అవుతారు. ఎలా అయితే ఆదిలో బ్రహ్మాబాబాతో పాటు పిల్లలు కూడా స్థాపనా కార్యానికి నిమిత్తం అయ్యారో అదేవిధంగా అంతిమంలో కూడా బాబాతో పాటు సాటిలేని పిల్లలు కూడా సాక్షాత్తు దేవీ, దేవతలుగా అనుభవం అవుతారు. దీనికొరకు ఈరోజు చెప్పాను కదా - ఇప్పటి నుండి ప్రాలబ్ధ స్వరూపంలో స్థితులవ్వండి. చిన్న చిన్న విషయాల నుండి ఇప్పుడు ఉన్నతంగా వెళ్ళండి. విశేష ప్రాలబ్ధ స్వరూపాన్ని స్వయం కూడా అనుభవం చేసుకోండి మరియు ఇతరులకు కూడా అనుభవం చేయించండి. అర్థమైందా! ఇప్పుడు అందరూ మీ అనాది స్వరూపంలో ఒక సెకనులో స్థితులు కాగలరా? ఎందుకంటే అంతిమంలో ఒక సెకనులో ఈల మ్రోగుతుంది. కనుక ఇప్పటి నుండి అభ్యాసం చేయండి. ఒక సెకనులో ఆ స్వరూపంలో స్థితులైపోవాలి. (డ్రిల్ చేయించారు) మంచిది.అందరూ విశ్రాంతిగా ఉన్నారు కదా? శాంతివనం బావుందా? అందరికీ ఇష్టమేనా? డబల్ విదేశీయులు చేతులు ఎత్తండి? డబల్‌విదేశీయులకు డబల్ సంతోషం ఉందా లేదా కోటానుకోట్ల రెట్లు ఉందా? విదేశంలో అయితే వింటున్నారు కదా? అన్ని దేశాలలో వింటున్నారు. (శాటిలైట్, ఇంటర్‌నెట్ ద్వారా 50 దేశాలకంటే ఎక్కువ దేశాలలో డైరెక్ట్ బాప్‌దాదా యొక్క మురళి వింటున్నారు) చూడండి, విదేశీయుల ఆవిష్కరణ మొదట విదేశీయులకే ఉపయోగపడింది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు విదేశీయులు బాప్‌దాదాని ప్రత్యక్షం చేయటంలో సహయోగి అయ్యారు ఇక ముందు కూడా అవుతారు. బుద్ధి ద్వారా బాగా ఆలోచిస్తారు. ఆవిష్కరణ మంచిగా ప్రారంభించారు అందువలనే మొదటి అవకాశం మీకే లభించింది. ఎవరికి వారు తమతమ దేశాలలో వింటున్నారు. బాప్‌దాదా పిల్లలందరినీ ఈ సభలో ఫరిస్తా రూపంలో చూస్తున్నారు. డబల్ సభను చూస్తున్నారు. 1. సాకారసభ మరియు 2. ఫరిస్తాల సభ. భారతదేశంలో కూడా నలువైపుల పిల్లలు ఈ సమయంలో ఫరిస్తా రూపంలో శాంతివనం చేరుకున్నారు. సాకారరూపధారి పిల్లలకు మొదట లెక్కలేనన్ని ప్రియస్మృతులు ఇస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - కోనకోనలో ఉన్న పిల్లలు శాంతివననివాసీ అయ్యి అవ్యక్త అనుభవం చేసుకుంటున్నారు. చాలా మంచి సాధనాలు లభించాయి. సాధన మరియు సాధనాలు రెండూ వెనువెంట ఉంచుకోవాలి. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి సదా భాగ్య రేఖలను ప్రత్యక్ష రూపంలో స్మృతిలోకి తీసుకువచ్చే వారికి, సదా మీ యొక్క సంగమయుగి సర్వప్రాప్తుల యొక్క ప్రాలబ్ధ స్వరూపాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా మాస్టర్ దాత, మహాసహయోగి ఆత్మలకు, సదా మనసా సేవ ద్వారా విశ్వ ఆత్మలకి కళ్యాణం చేసే కళ్యాణకారి ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# బేహద్ సేవకు సాధనం – ఆత్మిక వ్యక్తిత్వం ద్వారా దృష్టితో అద్భుతం చేయాలి ... 28-11-97

ఈరోజు బాప్‌దాదా అనేక కల్పాలుగా కలుసుకుంటున్న గారాభమైన, ప్రియమైన పిల్లలను మరలా కలుసుకునేటందుకు వచ్చారు. అవ్యక్తకలయిక అయితే సదా జరుపుకుంటూ ఉంటారు కానీ అవ్యక్తం నుండి వ్యక్తంలో కలుసుకునేటందుకు భారతదేశం నుండి, విదేశాల నుండి పిల్లలందరు తమ ఇంటికి మరలా చేరుకున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు – నలువైపుల ఉన్న పిల్లలు తమ తమ స్థానాలలో కూడా కలయిక జరుపుకుంటున్నారు. ఈ కలయిక ఆత్మిక అలౌకిక కలయిక. ఈ కలయిక బాప్‌దాదా మరియు పిల్లల యొక్క స్నేహానికి సాకార స్వరూపం.

ఈరోజు బాప్‌దాదా తన పిల్లల యొక్క ఆత్మిక వ్యక్తిత్వం చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ యొక్క ఆత్మిక వ్యక్తిత్వం ఎంత శ్రేష్టమైనది! ఈవిధమైన ఆత్మిక వ్యక్తిత్వం కల్పమంతటిలో ఎవరికీ ఉండదు. ఎందుకంటే మీ అందరికీ వ్యక్తిత్వాన్ని తయారుచేసేవారు ఉన్నతోన్నతమైన తండ్రి, మీ ఆత్మిక వ్యక్తిత్వం గురించి మీకు కూడా తెలుసు కదా! అన్నింటికంటే ఉన్నతోన్నతమైన వ్యక్తిత్వం – స్వప్నం మరియు సంకల్పంలో కూడా సంపూర్ణపవిత్రత. మీలో కూడా నెంబరువారీగా ఉంటారు కానీ విశ్వంలో ఉన్న సర్వ ఆత్మలకంటే శ్రేష్టమైనవారు. బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంలో వ్యక్తిత్వం యొక్క మెరుపు చూస్తున్నారు. పవిత్రతతో పాటు వెనువెంట అందరి ముఖం మరియు నడవడికలో ఆత్మీయత యొక్క వ్యక్తిత్వం ఉండాలి. మరొక వ్యక్తిత్వం ఏమిటి? ఖజానాలతో సంపన్నంగా ఉన్నవారికి కూడా వ్యక్తిత్వం ఉంటుంది. ఎవరు ఎంత సంపన్న ఆత్మలైనా కానీ మీ ముందు ఆ సంపన్న ఆత్మలు కూడా గొప్ప కాదు. ఎందుకంటే వారు కూడా అవినాశి సుఖశాంతి యొక్క ఖజానాతో ఖాళీ. మీ దగ్గర ఏదైతే సంపత్తి ఉందో దాని ముందు, ఎంత కోట్లాధిపతులైనా బాబా నుండి సుఖం, శాంతి అడిగేవారే. కానీ మీరు సదా అవినాశి ఖజానాలతో సంపన్నులు. ఆ ఖజానా ఈరోజు ఉంటుంది, రేపు ఉండదు కానీ మీ ఖజానాను ఎవరూ దొంగలించలేరు, ఎవరూ కదిలించలేరు, తరగని ఖజానా మరియు అఖండ ఖజానా. ఇటువంటి వ్యక్తిత్వం గల పిల్లలు మీరు. ప్రాపంచికంగా అయితే అందరికంటే ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగినవారు కూడా ఆత్మల ద్వారా, వినాశీ ధనం ద్వారా, వినాశీ వృత్తి ద్వారా వ్యక్తిత్వాన్ని తయారుచేసుకుంటారు లేదా పిలవబడతారు. కానీ మిమ్మల్ని ఉన్నతోన్నతమైన పరమాత్మ శ్రేష్టవ్యక్తిత్వం కలిగినవారిగా తయారుచేసారు. కనుక మీ యొక్క ఉన్నతమైన వ్యక్తిత్వం యొక్క ఆత్మికనషా ఉంటుందా? ఉంటే కనుక చేతులు ఊపండి.

ఇంత శ్రేష్ట వ్యక్తిత్వం కలిగినవారిని చూసి బాప్‌దాదాకి ఎంత సంతోషంగా ఉంటుంది! మీకు కూడా సంతోషం ఉంటుందా? బాప్‌దాదా పిల్లల యొక్క ఇటువంటి శ్రేష్టతను చూసి ఏ పాట పాడుతున్నారో తెలుసా? మీరు కూడా పాడుతున్నారు, బాబా కూడా పాడుతున్నారు. బాబా యొక్క పాట వినిపిస్తుందా లేక టేప్‌రికార్డర్‌లో వచ్చే పాట వినిపిస్తుందా? బాప్‌దాదా యొక్క టేప్‌రికార్డర్ అతీతమైనది, ఆటోమేటిక్‌గా పనిచేసేది, ప్రత్యేకించి పెట్టే శ్రమ చేయవలసిన అవసరం లేదు. మనస్సులోని పాటను మనస్సులో ఉన్నవారే వినగలరు, కేవలం చెవులు ఉన్నవారు వినలేరు, మనస్సు ఉన్నవారే వినగలరు. అందరు మనస్సు ఉన్నవారే కదా? దిల్‌వాలా మండలంలో

Created by Universal Document Converter

మీ చిత్రం ఉంది కదా? అందరు మీ చిత్రాన్ని చూసుకున్నారా? బాప్‌దాదా సదా పిల్లల యొక్క చిత్రం మరియు చరిత్రను చూస్తూ ఉంటారు, ఈరోజు వ్యక్తిత్వాన్ని చూస్తున్నారు. ఈ వ్యక్తిత్వం సదా స్మృతిలో ప్రత్యక్షంగా ఉండాలి. ఉండనే ఉంటుంది అని కాదు, ఉండాలి మరియు కనిపించాలి, అనుభవంలోకి రావాలి. సదా ఇటువంటి వ్యక్తిత్వంలో ఉండేవారి గుర్తులు ఏమిటి? ఆ గుర్తుల ద్వారా వీరు వ్యక్తిత్వంలో ఉన్నారు అని తెలుస్తుంది. ఈ ఆత్మిక వ్యక్తిత్వం ప్రత్యక్షరూపంలో ఉంటే వారి నయనాలు, వారి ముఖం, నడవడిక, సంకల్పం మరియు సంబంధం అన్నీ ప్రసన్నంగా ఉంటాయి. సదా ప్రసన్నచిత్‌గా ఉంటారు, ప్రశ్నచిత్‌గా కాదు. ప్రశ్నచిత్‌గా ఉంటే నడవడిక కూడా వ్యక్తిత్వంగా ఉండదు. ముఖంలో కూడా ప్రసన్నత యొక్క మెరుపు కనిపించదు. ఏది ఏమైనా కానీ వ్యక్తిత్వం గలవారి ప్రసన్నత దాగి ఉండదు, గుప్తం అవ్వదు. ప్రసన్నచిత్ ఆత్మ, ఏ ఆత్మ ఎటువంటి అలజడిలో ఉన్నా, అశాంతిగా ఉన్నా తన ప్రసన్న దృష్టితో వారిని ప్రసన్నం చేస్తుంది. బాబా యొక్క మహిమ – " దృష్టితో అద్భుతం చేసేవారు". ఇది కేవలం బాబా యొక్క మహిమయే కాదు, మీ యొక్క మహిమ కూడా ఇదే. మరియు ఇప్పుడు సమయం ఎంత సమీపంగా వస్తూ ఉందో అంతగా దృష్టితో అద్భుతం చేసే సేవ చేసే సమయం వస్తుంది. 7 రోజుల కోర్స్ చెప్పరు, ఒక దృష్టితోనే ప్రసన్నచిత్‌లు అయిపోతారు. వారి మనస్సులోని ఆశ మీ ద్వారా పూర్తి అయిపోతుంది. అందరు ఏమని భావిస్తున్నారా? ఆది సేవారత్నాలు ఏమని భావిస్తున్నారు? ఇలాంటి సేవ చేయగలరు కదా?

ఇప్పుడు చూడండి మీరందరు 40 సం॥లు సేవ చేసారు లేదా ఇంకా ఎక్కువ కూడా చేసి ఉండవచ్చు. కొందరికి 1, 2 సం॥లు తక్కువ ఉండవచ్చు. కొంతమందికి ఎక్కువ ఉండవచ్చు. ఇప్పుడు మీరందరు మీ సహయోగులకు ఈ సేవ నేర్పించారు మరియు నిమిత్తంగా కూడా చేసారు. ఇప్పుడు మీరు ఏమి చేస్తారు? ఆ సేవ అయితే వారు కూడా చేస్తున్నారు. ఆది రత్నాలైన మీరు అతీతమైన, ప్రియమైన సేవ చేస్తున్నారు కదా? ఇప్పుడు దృష్టి ద్వారా అద్భుతం ఎంతమంది చేసారో వారికి ఉత్సవం జరుగుతుంది. 9 లక్షలలో ఎంతమందిని తయారుచేసారు? ఇక ముందు అయితే 33 కోట్లు వస్తారు 9 లక్షలు వారి ముందు చాలా తక్కువ, బీజం అయితే ఇక్కడే వేయాలి కదా? ఇప్పుడు ఆదిరత్నాలు ఏమి అద్భుతం చేసి చూపిస్తారో చూస్తాను. సేవా కేంద్రాలు తెరిచారు, మంచి, మంచి ప్రోగ్రామ్స్ చేసారు దీనిలో అద్భుతం చేసి చూపించారు, దీనికైతే శుభాకాంక్షలు. రెండు రకాలైన పిల్లలు ఉన్నారు, మొదటి వారు స్థాపనకి నిమిత్తమైన పిల్లలు, మరియు మీరు విశేషసేవకి ఆది పిల్లలు, వీరు (దాదీలు) బీజాన్ని నాటేవారు, మరియు మీరు (సేవ యొక్క ఆదిరత్నాలు) మొట్టమొదటి కాండం. కాండం గట్టిగా ఉంటుంది కదా! కాండం పైనే మొత్తం ఆధారపడి ఉంటుంది. కాండం నుండే అన్ని శాఖలు వస్తాయి. బీజం నాటినవారు సూక్ష్మంగా శక్తి ఇస్తారు. కానీ ప్రత్యక్షంగా కనిపించేది కాండమే. దాదీలు ఇప్పుడు గుప్తం అయిపోయారు, శక్తి ఇస్తున్నారు. మరియు ప్రత్యక్షంలో స్టేజ్‌పైకి రావడానికి మీరు నిమిత్తం అయ్యారు. (సమారోహానికి వచ్చిన పెద్ద అన్నయ్యలు, పెద్ద అక్కయ్యలతో బాప్‌దాదా చేతులు ఎత్తించారు) అందువలనే బాబా పని ఇస్తున్నారు. సమారోహం చాలా మంచిగా జరుపుకున్నారు కదా! బాప్‌దాదా అన్నీ చూసారు. అలంకరించండి ఉన్న మూర్తులను చూసారు. ఆ సమయంలో కూడా మీ అందరికీ ఇదే అనుభవం అవుతుంది కదా మేము చైతన్యమూర్తులం అని. అలంకరించబడిన మూర్తులు మండపం నుండి

Created by Universal Document Converter

శాంతివనం చేరుకున్నట్లు ఉంది. బాప్‌దాదా ఇప్పుడు పిల్లల నుండి ఇదే కోరుకుంటున్నారు - ఇప్పుడు తీవ్రమైన సేవ ప్రారంభించండి అని. ఇప్పటి వరకు ఏదైతే జరిగిందో అదిచాలా మంచిది. ఇప్పుడు సమయప్రమాణంగా ఇతరులకు వాణీ యొక్క అవకాశం ఇవ్వండి. ఇప్పుడు ఇతరులను మైక్‌గా తయారు చేయండి. మీరు మైట్ (శక్తి) అయ్యి శక్తి ఇవ్వండి. అప్పుడే 9 లక్షలు స్వతహాగా తయారవుతారు. ఇప్పుడు ఎవరైతే ఫంక్షన్‌లో కూర్చున్నారో, ఇంకా ఎవరైతే మహారథీలు ఉన్నారో ఇప్పుడు వారందరి సేవ ఇదే - కేవలం శక్తిని ఇవ్వాలి. బేహద్ సేవ యొక్క మైదానంలోకి రావాలి. బాబా ఎలాగైతే అవ్యక్తవతనంలో ఒకే చోట కూర్చుని నలువైపుల పిల్లలను పాలన చేస్తున్నారో అదేవిధంగా పిల్లలు కూడా బాబా సమానంగా ఒకే చోట ఉంటూ బేహద్ సేవ చేయలేరా? ఆదిరత్నాలు అంటే తండ్రిని అనుసరించేవారు. బేహద్‌లో శక్తిని ఇవ్వండి. కొంతమంది పిల్లలు తమలో తాము మరియు పరస్పరంలో కూడా ఇదే అడుగుతున్నారు - బేహద్ వైరాగ్యం ఎలా వస్తుంది? అని. కనిపించటంలేదు కానీ బేహద్‌సేవలో బిజీగా ఉంటే బేహద్‌వైరాగ్యం స్వతహాగానే వస్తుంది. ఎందుకంటే శక్తి ఇచ్చే సేవ నిరంతరం చేయవచ్చు. దీనిలో ఆరోగ్యం యొక్క విషయం, సమయం యొక్క విషయం - అన్నీ సహజం అయిపోతాయి. రాత్రి, పగలు ఈ బేహద్‌సేవలో ఉండవచ్చు. బ్రహ్మాబాబాని చూసారు కదా - రాత్రి కూడా కళ్ళు తెరుచుకునే ఉండేవి, బేహద్‌శక్తిని ఇచ్చే సేవ చేస్తూ ఉండేవారు. బేహద్‌సేవ ఎంత బిజీ చేస్తుందంటే బేహద్‌వైరాగ్యం స్వతహాగా మనస్సుతో వస్తుంది. ప్రోగ్రామ్‌తో కాదు. ఇది చేయాలి, అది చేయాలి - ఈ ప్లాన్ తయారుచేస్తున్నారు, కానీ బేహద్‌సేవలో ఉండటం అనేది అన్నింటికంటే సహజసాధనం ఎందుకంటే బేహద్‌గా శక్తి ఇస్తూ ఉంటే సమీపంగా ఉన్నవారు స్వతహాగానే శక్తి పొందుతారు. బేహద్‌శక్తి ఇవ్వటం ద్వారా వాయుమండలం స్వతహాగానే తయారవుతుంది. ఇది ఈ సెంటర్ యొక్క భాధ్యత, ఈ జోన్ యొక్క భాధ్యత అని అనుకోవటం కాదు మీరందరు ఒక దేశానికి రాజుగా అవ్వాలా లేక విశ్వానికి రాజుగా అవ్వాలా? ఎలా అవ్వాలా? ఆదిరత్నాలు కనుక విశ్వానికి శక్తి ఇచ్చేవారు అవ్వండి. మాకు 20 సెంటర్స్, 30 సెంటర్స్, లేక 200 సెంటర్స్‌కి లేక ఒక జోన్‌కి ఆధారం ఇవి బుద్ధిలో ఉండకూడదు ఎందుకంటే ఇది కాండం యొక్క పని కాదు. ఈ పని కొమ్మలు, రెమ్మలు వారు కూడా చేస్తారు. మీరయితే కాండం కదా! కాండం నుండే అందరికీ శక్తి మీరందరు ఇదే ఆలోచిస్తున్నారు బేహద్ వైరాగ్యం రావాలి అని. ఇది చాలా మంచిది, ఇప్పుడు వినాశనం అయిపోతుంది, కానీ 9 లక్షలు కూడా తయారుకాలేరు, సత్యయుగం ఆది ఆత్మలే తయారుకాకుండా వినాశనం అయిపోతే సత్యయుగంలోకి ఎవరు వస్తారు? 2-3 వేల పైన రాజ్యం చేస్తారా? 4-5 లక్షల పై రాజ్యం చేస్తారా? అందువలన ఇప్పుడు బేహద్‌సేవ ప్రారంభించండి. పాండవులు ఏమని భావిస్తున్నారు? బేహద్‌సేవ చేస్తారు కదా? పాండవులు తయారేనా? బేహద్‌లోకి వెళ్ళటం ద్వారా హద్దు యొక్క విషయాలు స్వతహాగానే తొలగిపోతాయి. విడిపించుకోవటం ద్వారా తొలగవు. బేహద్‌శక్తి ద్వారా తొలగించుకోవటం ఇది తీవ్రమైన సేవ యొక్క ఫలితం.

బాప్‌దాదాకి తెలుసు నాజూకు పరిస్థితులలో కూడా నిమిత్తమైన ఆత్మలు సేవ యొక్క ప్రత్యక్ష ఉదాహరణ చూపించారు. కానీ మీ అందరి పునాది లేక సెకను పరివర్తన యొక్క మూల అనుభవం ఇదే - బ్రహ్మాబాబాని చూసారు బ్రాహ్మణులుగా అయిపోయారు. సేవ యొక్క వరదానం లభించింది, మరియు సేవలో నిమగ్నం అయిపోయారు. బాప్‌దాదా అందరి అనుభవం కూడా

Created by Universal Document Converter

విన్నారు. మంచి అనుభవాలు విన్నారు. మీ అందరి అనుభవం ఏమిటంటే బ్రహ్మాబాబాని చూసారు ఆలోచించను కూడా ఆలోచించలేదు. సహిస్తున్నాము అని సహనంగా కూడా అనిపించలేదు, పెద్దవిషయంగా అనిపించలేదు. అలాగే ఇప్పుడు ప్రతి ఒక బ్రాహ్మణ ఆత్మలో బ్రహ్మాబాబాని చూడాలి. ఇదే సేవ యొక్క తీవ్రతకు సాధనం బ్రహ్మాబాబా మీకు ఏమైనా కోర్స్ చెప్పారా? కోర్స్ తర్వాత చెప్పారు కానీ మొదట చూడగానే బాబా పిల్లలు అయిపోయారు. బ్రహ్మాబాబాలో బాబా ఉన్నారు కనుక శ్రమ అనిపించలేదు. అలాగే మీరందరు కూడా బాప్‌దాదాను మీలో నింపుకుని దృష్టి ద్వారా అద్భుతం చేయండి. మీ అందరికీ ఇది అనుభవమే, అనుభవీలే కదా! చూసారు, బాబా అయిపోయారు. ఇప్పుడు ఆలోచిస్తున్నారు, ట్రైనింగ్ తీసుకుంటున్నారు. మరలా ట్రైల్‌కి వస్తారు ఆ తర్వాత కొంతమంది ఉంటున్నారు. కొంతమంది వెళ్ళిపోతున్నారు. మీరు ఇంత శ్రమను తీసుకున్నారా? ట్రైనింగ్ పొందారా? ట్రైల్‌కి వచ్చారా? వచ్చారు మరియు అర్పణ అయిపోయారు. ఇలాంటి సేవ బ్రహ్మాబాబా ఒక్కరే చేయగలిగారు మరి మీరందరూ చేయలేరా? మీ వ్యక్తిత్వాన్ని మీరు తయారుచేసుకోండి. బ్రహ్మాబాబాకి వ్యక్తిత్వం ఉండేది కదా! ముఖంలో అయినా లేక నడవడికలో అయినా వ్యక్తిత్వం ఉండేది అందుకే ఆకర్షితం అయ్యారు. కనుక బాబాని ఫాలోచేయండి. బాబా ఆదిలో మిమ్మల్ని నిమిత్తం చేసారు ఆదిలో సేవకి, స్థాపనకి నిమిత్తమైన మీరు అంతిమం వరకు సేవలోనే ఉండాలి. ఆరోగ్యపరంగా శరీరంతో తిరగలేకపోయినా కానీ మనస్సుతో తిరగగలరు కదా? దీనిలో ఖర్చు కూడా ఉండదు, వీసా తీసుకోవలసి పనిలేదు, పరుగుపెట్టవలసిన అవసరం కూడా ఉండదు. పడుకుని కూడా చేయవచ్చు. ఏమని భావిస్తున్నారా? ఇప్పుడు ఇలాంటి ప్లాన్ ఏదైనా తయారుచేయండి. కొత్తపాఠం ప్రారంభించండి. ఇప్పుడు ఒక ఫంక్షన్ అయితే చేసారు. సేవకి ప్రత్యక్షఫలం లభించింది, ఇప్పుడు కొత్తసేవ ప్రారంభించండి.

బాప్‌దాదా కేవలం ఎదురుగా కూర్చున్నవారికే కాదు, అందరికీచెప్తున్నారు. విదేశాలలో వినేవారికి కూడా చెప్తున్నారు. ఎక్కడ వింటున్నా, శాంతివనంలో వింటున్నా, పైన పాండవభవనంలో వింటున్నా, విదేశంలో వింటున్నా అందరికీ బాప్‌దాదా చెప్తున్నారు - ఇప్పుడు బేహద్‌సేవాధారి అవ్వండి. బేహద్ సేవలో సమయం ఉపయోగించండి. బేహద్‌సేవలో సమయం ఉపయోగించటం ద్వారా సమస్యలు స్వతహాగానే తొలగిపోతాయి. ఎందుకంటే అజ్ఞాని ఆత్మలైనా, జ్ఞాని ఆత్మలైనా సమయాన్ని సమస్యలలో ఉపయోగిస్తున్నారు. ఇతరులు సమయం తీసుకుంటున్నారు అంటే వారు బలహీన ఆత్మలు, వారికి శక్తి లేదు అని రుజువు అవుతుంది. ఎవరికైతే శక్తి లేదో, కుంటిగా ఉన్నవారిని మీరు పరుగుపెట్టమంటే వారు పరుగుపెట్టగలరా లేక పడిపోతారా? బ్రాహ్మణ ఆత్మ అయినా కానీ సమస్యకి వశమై శక్తి లేకపోతే ఆ సమయంలో బలహీన ఆత్మయే అప్పుడు ఎక్కడినుండి శక్తి తీసుకుంటుంది? స్వయంగా బాబా నుండి శక్తి తీసుకోలేదు ఎందుకంటే బలహీన ఆత్మ, కనుక ఏమి చేస్తారు? బలహీన ఆత్మకి వేరేవారి రక్తాన్ని ఎక్కించి శక్తినిస్తారు. ఏదైనా శక్తిశాలి ఇంజక్షన్ చేసి శక్తి ఇస్తారు. అలాగే మీరు కూడా శక్తుల యొక్క, గుణాల యొక్క సహాయోగం ఇవ్వండి. వారిలో లేనే లేదు కనుక మీది ఇవ్వండి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - దాత అవ్వండి అని. వారు అసమర్థులు వారికి సమర్థతను ఇవ్వండి. గుణాలు, శక్తులను సహయెగంమివ్వటం ద్వారా మీకు ఆశీర్వాదాలు లభిస్తాయి. ఆ ఆశీర్వాదాలు అనేవి లిఫ్ట్ కంటే వేగవంతమైన రాకెట్ వంటివి. అప్పుడు మీ పురుషార్ధానికి సమయం ఉపయోగించవలసిన అవసరం

Created by Universal Document Converter

కూడా ఉండదు. ఆశీర్వాదాల రాకెట్‌లో ఎగిరి వెళ్ళిపోతారు. పురుషార్థం యొక్క శ్రమకి బదులు సంగమయుగి ప్రాప్తులను అనుభవం చేసుకుంటారు. ఆశీర్వాదాలు తీసుకోవటం నేర్చుకోండి మరియు నేర్పించండి. మీ సహజ ధ్యాస మరియు ఆశీర్వాదాలు, ధ్యాస కూడా ఒత్తిడిగా మారిపోకూడదు, సహజంగా ఉండాలి. జ్ఞానమనే దర్పణం సదా ఎదురుగా ఉండనే ఉంది. దీనిలో స్వతహాగానే సహజంగా మీ చిత్రం కనిపిస్తూనే ఉంటుంది. అందువలనే వ్యక్తిత్వానికి గుర్తు – ప్రసన్నత అని చెప్పాను. ఇది ఎందుకు, ఏమిటి, ఎలా ఇలాంటి ఎ, ఏ అనే భాషను సమాప్తి చేయండి. ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం నేర్చుకోండి. ప్రసన్నంగా ఉండటం మరియు ప్రసన్నంగా చేయటమే ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం. ఎవరు ఎలా ఉన్నా కానీ మీ మనస్సు నుండి ప్రతి ఆత్మ పట్ల ఆశీర్వాదాలు రావాలి – వీరికి కూడా కళ్యాణం జరగాలి అని. వీరి బుద్ధి కూడా శాంతి అవ్వాలి అని. వీరు ఇలా ఉన్నారు, వారు అలా ఉన్నారు ఇలా కాదు అందరు మంచిగా ఉండాలి. ఆశీర్వాదాలు ఇవ్వటం వస్తుందా? ఆశీర్వాదాలు తీసుకోవటం వస్తుంది కానీ ఇవ్వటం వస్తుందా? ఇవ్వకపోతే తీసుకునేది ఎలా? ఇవ్వండి మరియు తీసుకోండి. వీరు చేయాలి అని అనుకోకూడదు, నేను చేయాలి అని అనుకోవాలి. బ్రహ్మాబాబా యొక్క ఒక స్లోగన్ ఉంది, బ్రహ్మాబాబా మాటిమాటికి అనేవారు – " ఏ కర్మ నేను చేస్తానో నన్ను చూసి అందరూ చేస్తారు" అని. ఇతరులు చేస్తే నేను చేస్తాను అనేది స్లోగన్ కాదు. నేను ఏది చేస్తే నన్ను చూసి అందరూ చేస్తారు, లేకపోతే స్లోగన్ మార్చేయండి. జగదంబ సరస్వతి యొక్క విశేష స్లోగన్ – యజమాని యొక్క ఆజ్ఞ నన్ను నడిపిస్తుంది, మేము నిమిత్తంగా నడుస్తున్నాము. ఈ రెండు సూక్తులను సదా ప్రత్యక్షంగా స్మృతిలో ఉంచుకోండి. అవును, వింటున్నాము, గుర్తు ఉంటుంది.... అని అనటం కాదు, కర్మలో కనిపించాలి. అయితే ఏమి చేస్తారు? ఆశీర్వాదాలు తీసుకుని ఆశీర్వాదాలు ఇస్తారా లేక గ్లాని చేస్తే ఫీల్ అవుతారా? వీరు ఇలా, వారు అలా అని అనకండి, వారికి కూడా ఆశీర్వాదాలు ఇవ్వండి. వారు బలహీనులు మరియు వశీభూతం అయ్యి ఉన్నారు. భాషను మరియు సంకల్పాన్ని మార్చండి. వీరు మారరు అని సంకల్పమాత్రంగా కూడా ఉండకూడదు. నేను మారాలి అనుకోవాలి. ఇతర విషయాలలో అయితే నేను, నేను అని వస్తుంది కానీ ఈ విషయంలో నేను అని రావాలి. ఆ విషయాలలో అయితే వారు చేస్తే నేను చేస్తాను అని అనుకుంటారా ఏమిటి? మంచి పని అయితే నేను అంటారు, ఇలాంటి పని అయితే వీరు చేసారు, వారు అన్నారు అని అంటారు. వ్యతిరేఖత అయ్యింది కదా? ఎవరు ఏమి చేసినా కానీ నేను ఏమి చేయాలి, నేను ఏమి ఆలోచించాలి, నేను ఏమి చెప్పాలి అని ఈ విషయంలో నేను అనే భావాన్ని తీసుకురండి. దేహాభిమానంతో కూడిన నేను కాదు, సేవాభావంతో నేను అనాలి. ఇలా శ్రేష్ట తరంగాలను వ్యాపింపచేయండి. ఇప్పుడు వాచా యొక్క ఉపయోగం తక్కువ, మనస్సు యొక్క సహయోగం, మనస్సు యొక్క తరంగాలు త్వరగా పనిచేస్తాయి. ఇది చేయగలనా?

చేయగలిగినప్పుడు శుభకార్యానికి ఆలశ్యం ఎందుకు? ఇప్పటి నుండే జరుగుతుందా? పాండవులు చెప్పండి? మరలా అక్కడికి వెళ్ళిన తర్వాత మారిపోకూడదు. అక్కడికి వెళ్ళి బాప్‌దాదా అయితే చెప్తారు, సాకారంలో ఉన్నది మేము, బాప్‌దాదాకి ఏమి తెలుసు, ఏమి అవుతుందో... అని అనకండి. మాతలు ఏమంటారు? బాప్‌దాదాకి పిల్లలను సంభాళించమని చెప్తే తెలుస్తుంది అనుకుంటున్నారా, ఇలా ఆలోచిస్తున్నారా? బాప్‌దాదా పెద్దవారైన మిమ్మల్నే సంభాళిస్తున్నారు,

Created by Universal Document Converter

పిల్లలను సంభాళించటం పెద్దపనా? అక్కడికి వెళ్ళి మారిపోకండి. మీకు పాట ఒకటి ఉంది కదా – ప్రపంచం మారిపోయినా కానీ మేము మారము అని. ఈ పాట గట్టిగా ఉందా? నిజమేనా? అయితే చేతులు ఎత్తండి? తర్వాత మీకు 21వ శతాబ్దపు కాన్ఫరెన్స్ కదా అప్పటికి ప్రత్యక్షంలోకి వచ్చేస్తుంది కదా. సరేనా! సృష్టి అంతటికీ ప్రత్యక్ష పటాన్ని చూపించండి. ఇలా అవుతాం, అలా అవుతాం అని కాదు, అయిపోయాము అనాలి. ఉదాహరణకి మీరు నిందని లేదా అలజడిని సహించారనుకోండి, సహించటమే కాదు, ఇముడ్చుకున్నారు కూడా. మీరు సహించటం, ఇముడ్చుకోవటం అంటే మీ కోసం మీ రాజధానిని నిశ్చితం చేసుకోవటం. మీకు వచ్చిన నష్టం ఏమిటి? లాభమే అయ్యింది కదా! చూడడానికి చాలా కష్టంగా అనిపిస్తుంది. విషయం ఎంత పెద్దది అయినా కానీ మీరు సహించారు, ఇముడ్చుకున్నారంటే మీ రాజధాని తయారైపోయింది అనే స్టాంప్ పడిపోయింది, అంటే అది నష్టమా లేక లాభం అయ్యిందా?

ఇప్పుడు ఈ సీజన్‌లో బాప్‌దాదా నలువైపుల స్వరూపాన్ని చూడాలనుకుంటున్నారు. ప్రతి సీజన్‌లో ఇవే విషయాలు వినటం మంచిగా అనిపించటం లేదు. అవే కథలు, కథలు, కథలు...... బాప్‌దాదా కూడా పిల్లలను ప్రశ్నిస్తున్నారు – ఈ విషయాలు కూడా ఎప్పటివరకు? లేకపోతే ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాలు కావాలి అని సమయం అడగండి. ఈ తారీఖుని కూడా నిర్ణయించండి. ఫంక్షన్ యొక్క తారీఖు అయితే త్వరగా నిర్ణయం చేసేసారు, ఇప్పుడు ఈ ఫంక్షన్ యొక్క తారీఖు ఏమిటి?

అందరూ దూరదూరాల నుండి ప్రేమతో వచ్చారు. బాప్‌దాదా విదేశీయులను కూడా చూస్తున్నారు. రకరకాల సమయం అయినా కానీ చాలా ప్రేమతో సమయం ఇచ్చి వింటున్నారు. (విదేశంలో 200 స్థానాలలో శాటిలైట్ ద్వారా మురళి వింటున్నారు) చూడండి, ఇది కూడా తీవ్రవేగం కదా! ఇక్కడి ధ్వని విదేశాలలో 200 స్థానాలకు చేరుతుంది. ఇది కూడా ధ్వని యొక్క వేగం కదా! ఇది కూడా ఆవిష్కరణ కదా! మరి మీ శాంతిశక్తిని తీవ్రం చేసుకోలేరా? విజ్ఞానం భారతదేశం యొక్క ధ్వనిని విదేశాల వరకు చేరుస్తుంది, మరి మీ శాంతిశక్తి ద్వారా మనస్సు యొక్క శుభభావనలు ఇతర ఆత్మల వరకు చేర్చలేరా? చేర్చగలరు కదా? లేకపోతే సైన్స్ ముందుకు వెళ్ళిపోతుంది, సైలెన్స్ పవర్ తక్కువ అయిపోతుంది. అందువలన ఇప్పుడు శాంతిశక్తిని ప్రత్యక్షం చేయండి. అందరిలో ఉంది. నాలో శాంతిశక్తి లేదు అని ఒక బ్రాహ్మణ ఆత్మ కూడా అనదు, ఎంతమంది బ్రాహ్మణులు ఉన్నారు? ఇంతమంది బ్రాహ్మణుల శక్తి చేయలేనిది ఏమి ఉంది? అందరిలో శాంతిశక్తి ఉందా? ఇప్పుడు ఒక నిమిషంలో మీ శాంతిశక్తిని ప్రత్యక్షం చేయండి. ఒక్కసారిగా మనస్సు ద్వారా, తనువు ద్వారా ప్రత్యక్షం చేయండి. (బాప్‌దాదా పూర్తి శాంతి యొక్క డ్రిల్ చేయించారు) మంచిది!

**నలువైపుల ఉన్నటువంటి సర్వ విశేష ఆత్మలకి, సదా ఆత్మిక వ్యక్తిత్వం యొక్క నషాలో ఉండేవారికి, సదా బేహద్‌సేవలో స్వయాన్ని నిమిత్తంగా చేసుకునే విశ్వకళ్యాణకారి ఆత్మలకు, సదా బ్రహ్మాబాబా మరియు జగదంబ యొక్క స్లోగన్స్ సాకారంలో తీసుకువచ్చేవారికి, ఉన్నతోన్నతమైన దృష్టి ద్వారా అద్భుతం చేసే సేవ చేసే బాబా సమాన ఆత్మలకు బాప్‌దాదా మరియు జగదంబ తల్లి యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# వ్యర్థం మరియు వ్యతిరేఖాన్ని తొలగించుకుని అవార్డు పొందే యోగ్యులుగా అవ్వండి ...14-12-97

ఈరోజు బాప్‌దాదా పరమాత్మ ప్రేమకి పాత్రులైన తన పిల్లలను చూస్తున్నారు. పరమాత్మ ప్రేమ యొక్క ఆనందమయ ఊయలలో సదా ఊగుతూ ఉంటున్నారు. పరమాత్మ ప్రేమ అనేక జన్మల దు:ఖాన్ని ఒక సెకనులో సమాప్తి చేస్తుంది. పరమాత్మ ప్రేమ సర్వశక్తి సంపన్నమైనది, నిర్బల ఆత్మలను శక్తిశాలిగా తయారుచేస్తుంది. ఈవిధమైన పరమాత్మ ప్రేమకి ఇంత కొద్దిమంది ఆత్మలే పాత్రులు. ఈవిధమైన శ్రేష్ట పాత్రులైన పిల్లలను బాప్‌దాదా చూసి సంతోషిస్తున్నారు. బాబా ఎలాగైతే సంతోషపడుతున్నారో అలాగే పిల్లలు కూడా సంతోష పడుతున్నారు కానీ నెంబర్‌వారీ. బాప్‌దాదా ప్రతి ఒక బిడ్డకి మనస్సుతో వరదానం ఇస్తున్నారు - సదా పరమాత్మ ప్రేమ యొక్క ఊయలలో ఊగే అవినాశి రత్నభవ! ఈ ప్రేమ యొక్క ఊయల నుండి మనస్సు అనే పాదాన్ని క్రింద పెట్టకండి ఎందుకంటే మొత్తం విశ్వ ఆత్మలలో పరమాత్మకి గారాభమైన, ప్రియమైన పిల్లలు, బాప్‌దాదా ఈ పిల్లలకే ఆశీర్వాదం ఇస్తున్నారు - ఈ పరమాత్మ ప్రేమలో లవలీనం అయ్యి ఉండండి. ఇలా లవలీనం అయిన ఆత్మల దగ్గర ఏ పరిస్థితి లేదా అలజడి రాలేదు. పాదం క్రింద పెడుతున్నారు కనుకనే మాయ కూడా రకరకాల ఆటలు ఆడడానికి వస్తుంది. రకరకాల రూపాలను ధరించి ఆకర్షిస్తుంది. లవలీన ఆత్మల సర్వశక్తుల ముందు మాయ తలెత్తి కూడా చూడలేదు. మీ యొక్క మూడవనేత్రం. జ్వాలాముఖి నేత్రం మాయని శక్తిహీనంగా చేసేస్తుంది. మీరందరూ విశేష ఆత్మలు, బ్రాహ్మణ ఆత్మలందరికీ జన్మతోనే మూడవనేత్రం లభించింది. కానీ బాబా చూస్తున్నారు - అప్పుడప్పుడు పిల్లల యొక్క మూడవనేత్రం చాలా పురుషార్ధం యొక్క శ్రమ చేసి చేసి అలసిపోతుంది, అలసిపోయిన కారణంగా అది నేత్రం మూసుకుపోతుంది. మాయకు కూడా చూసేటువంటి నేత్రం దూరదేశీగా ఉంటుంది. దూరం నుండే చూసేస్తుంది. ఇప్పుడు మాయకి కూడా అర్ధం అయిపోయింది ఇప్పుడిక నా రాజ్యం పోయింది అని అందువలన మాయతో భయపడకండి. సంతోషంగా, సర్వశక్తుల ఆధారంగా మాయకి వీడ్కోలు ఇవ్వండి. వచ్చే అవకాశం ఇవ్వకండి. అది కూడా బ్రాహ్మణ ఆత్మలతో, శ్రేష్ట ఆత్మలతో యుద్ధం చేసి, చేసి అలసిపోయింది. మీరు స్వయం బలహీనంగా ఉన్న కారణంగా మాయని ఆహ్వానం చేస్తున్నారు, అది అలసిపోయింది కానీ మీరు ఆహ్వానం చేయటంవలన అది అవకాశం తీసుకుంటుంది. ఇప్పుడు శక్తిహీనంగా అయిపోయింది. మీరందరు అనుభవం ఏమి చెప్తున్నారు? ఇప్పుడు మాయకి ఆదిలో ఉన్నంత శక్తి ఉందా? దానిలో శక్తి ఉందా లేక మీరు శక్తిశాలియా? అది ప్రయత్నం అయితే చేస్తుంది, మీరు అవకాశం ఇస్తే అది మాత్రం ఎందుకు తీసుకోదు! ఎందుకు బలహీనంగా అయిపోతున్నారు? బాబాకి ఈ ప్రశ్న వచ్చింది - మీరు మాస్టర్ సర్వశక్తివంతులేనా, కాదా? అందరూ మాస్టర్ సర్వశక్తివంతులేనా? అప్పుడప్పుడు సర్వశక్తివంతులా లేక సదా సర్వశక్తివంతులా? ఏమిటి? సదా శక్తిశాలియేనా? మాయకు చెప్పనా - ఇప్పుడు రమ్మని! మీరు దానిని పిలవకండి. బాబా మాయకి చెప్తున్నారు సమాప్తి అయిపో అని. కానీ మాయ చెప్తుంది నన్ను ఆహ్వానం చేస్తున్నారు అని. కనుక బాబా ఏమి చేస్తారు? ఒకవేళ ఏ రకంగా అయినా మనస్సులో అయినా, వాచాలో అయినా, సంబంధ, సంపర్కంలో అయినా బలహీనత వస్తే

Created by Universal Document Converter

మాయని ఆహ్వానం చేసినట్లే. దానికి కూడా ఆహ్వానం యొక్క తరంగాలు త్వరగా చేరిపోతాయి. ఈ మహా ఉత్సవాన్ని చాలా బాగా జరుపుకుంటున్నారు. కానీ ఉత్సాహం సదా ఉండాలి అందువలనే ఉత్సవం జరుపుకుంటున్నారు. ఈ సంవత్సరం చాలా ఉత్సవాలు జరుపుకుంటున్నారు కదా? (ఈ గ్రూప్‌లో ఈశ్వరీయసేవ యొక్క ఆది రత్నాలైన అన్నయ్యల యొక్క సమారోహం మరియు టీచర్స్ యొక్క సిల్వర్ జూబ్లీ కార్యక్రమం జరుగుతుంది) ప్రతి గ్రూప్‌కి ఉత్సవం జరుగుతుంది అంటే బాప్‌దాదా ఈ సంవత్సరం ఉత్సవం జరపటం అంటే మాయకి వీడ్కోలు ఇవ్వటం అని భావిస్తున్నారు. కేవలం గోల్డెన్ చున్నీ ధరించి కూర్చోవటం కాదు గోల్డెన్‌చున్నీ వేసుకోవటం అంటే గోల్డెన్ యుగాన్ని తీసుకురావటం. దృశ్యం చాలా బావుంది. కానీ గోల్డెన్ చున్నీ ధరించినంత సేపు ఆనందంగా ఉండి తర్వాత సమాప్తి అయిపోవటం కాదు. సదా గోల్డెన్ స్థితి యొక్క చున్నీ ధరించి ఉండాలి. ఉత్సాహం ఇప్పించే ఫంక్షన్ ఇది. ఎవరైతే ఉత్సవం జరుపుకున్నారో, జరుపుకోవడానికి వచ్చారోవారు చేతులు ఎత్తండి. బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు. మంచిగా జరుపుకోండి కానీ జరుపుకోవటం అంటే తయారవ్వటం మరియు ఇతరులను తయారుచేయటం. ఉత్సవం జరుపుకునే సమయంలో ఇదే స్మృతిలో ఉంచుకోండి, అండర్‌లైన్ చేసుకోండి – "సదా స్మృతి మరియు సేవ యొక్క ఉత్సాహంలో ఉండే ఆత్మను నేను". బాప్‌దాదాకి కూడా దృశ్యం మంచిగా అనిపిస్తుంది. ఈ సంవత్సరం బాప్‌దాదా మాయకి వీడ్కోలు ఇచ్చే సంవత్సరంగా జరుపుకోవాలి అనుకుంటున్నారు. ఇలా ఉత్సవం జరుపుకుంటున్నారు కదా? నిన్న జరుపుకున్నట్లే జరుపుకుంటారా? సిల్వర్‌జూబ్లీ జరుపుకుంటారు కదా? గోల్డెన్‌జూబ్లీ అయినా, సిల్వర్‌జూబ్లీ అయినా ఉత్సవమే కదా? మేము సిల్వర్‌జూబ్లీ జరుపుకుంటున్నాము, మొదట గోల్డెన్ జూబ్లీ వారు తయారవుతారు తర్వాత మేము తయారవుతాము అనుకోకండి. అలాగే ఉత్సవం జరుపుకోని ఆత్మలు బాప్‌దాదా ఉత్సవం జరుపుకునే పిల్లలకు చెప్తున్నారు అని అనుకోకండి. అందరి కోసం చెప్తున్నాను. బ్రాహ్మణజీవితం యొక్క ఉత్సవం అయితే జరుపుకున్నారు కదా! బ్రాహ్మణులుగా అయితే అందరూ అయిపోయారు లేక బ్రాహ్మణులుగా కూడా అవ్వాలా? అయిపోయారు కదా !కనుక బ్రాహ్మణజన్మ యొక్క ఉత్సవం జరుపుకునేవారు అంటే సదా ఉత్సాహంలో ఉండాలి ఇతరులను ఉత్సాహంలోకి తీసుకురావాలి. ఇదే బ్రాహ్మణుల వ్యాపారం. అక్కడ బ్రాహ్మణులు అయితే నోటితో కథ చెప్తారు. మీరు నోటితో మాట్లాడినా ఉత్సాహం ఇచ్చే మాటలు మాట్లాడతారు. ఎలాంటి ఆత్మ అయినా, విరోధి ఆత్మ అయినా, బ్రాహ్మణుల పని ఏమిటంటే ఉత్సాహంతో నిండిన కథ వినిపించాలి. ఎందుకంటే అన్ని కర్మలఖాతాలు ఇక్కడే పూర్తి చేసుకోవాలి. కనుక ఎటువంటి ఆత్మకైనా ఉత్సాహంతో నిండిన విషయాలు వినిపించాలి. వారు ఏడుస్తుంటే వారిని మీరు ఉత్సాహంలోకి తీసుకురావాలి. ఎవరికైనా మనస్సులో ఉత్సాహం ఉంటే ఏమి చేస్తారు? పాదాలు నాట్యం చేస్తాయి. ఇప్పుడు ఫంక్షన్ చేసుకుంటున్నారు కదా, చివరిలో ఏమి చేస్తారు? అందరూ నాట్యం చేస్తారు కదా? ఇది పాదాల నాట్యం. కానీ ఉత్సాహంలో ఉండటం, ఉత్సాహం ఇవ్వటం అనేది బ్రాహ్మణులు తప్ప ఎవరూ చేయలేరు. ఈ సంవత్సరంలో బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు – ఉత్సాహం తొలగించే విషయాలు వస్తాయి మరియు రావచ్చు కూడా కానీ జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించండి. ఇప్పటినుండి ఎలాంటి ఆత్మలు సంబంధ, సంపర్కంలో ఉన్నా, వ్యతిరేఖం చేసేవారైనా, ఎదుర్కొనేవారైనా, బ్రాహ్మణజీవితాన్ని చలింపచేసే వారైనా, కానీ ఈ సంవత్సరంలో వ్యతిరేఖిత మరియు వ్యర్థం యొక్క దృష్టిని సమాప్తి చేయండి.

Created by Universal Document Converter

స్నేహం, శక్తి ఇవ్వండి. ఒకవేళ స్నేహం, శక్తి ఇవ్వలేకపోతే వ్యర్థం మరియు వ్యతిరేఖ విషయాలు వింటూ మనస్సులో ధారణ చేయకుండా వాటిని తొలగించుకోండి. మనస్సు, బుద్ధిలో ధారణ చేయకూడదు, తొలగించుకోవాలి, పరివర్తన చేసుకోండి. వ్యతిరేఖాన్ని, వ్యర్థాన్ని పరివర్తన చేసుకుని మనస్సుతో ఇముడ్చుకోండి. ఇలా ఈ రెండు విషయాలు తొలగించుకున్నవారికి బాప్‌దాదా ద్వారా, బ్రాహ్మణపరివారం ద్వారా అవార్డ్ లభిస్తుంది. ఇతర ఆత్మలకైతే అవార్డ్ ఇచ్చేవారు ఉంటారు కానీ ఇది పరమాత్మ అవార్డ్. కనుక వాటిని తొలగించుకుని అవార్డ్ తీసుకోండి. ధైర్యం ఉందా? మంచిది!

పాండవులు ఎవరైతే ఫంక్షన్ జరుపుకుంటున్నారో వారికి ధైర్యం ఉందా? అవార్డ్ తీసుకుంటారా? అందరు చేతులు ఎత్తారు, ఈరోజు తారీఖు నోట్ చేసుకోండి. ఈరోజు తారీఖు ఏది? (14 డిశంబర్) ప్రతి నెల 14వ తారీఖున పరిశీలించుకోండి. మంచిది - సిల్వర్‌జూబ్లీ వారిలో అవార్డ్ తీసుకునేవారు చేతులు ఎత్తండి! అలా కనిపించనట్లు ఎత్తకండి. సిగ్గుతో ఎత్తకండి! బాప్‌దాదా అవకాశం ఇస్తున్నారు ఎవరికైనా ధైర్యం లేకపోతే ఎత్తకండి. ఏమి పర్వాలేదు. బాప్‌దాదా మరింత శక్తినిస్తారు, దీనిలో ఏమి లేదు. కొద్దిగా ధైర్యం కావాలి అని ఎవరైనా భావిస్తున్నారా? సిల్వర్‌జూబ్లీ టీచర్స్ ఎవరైనా ఇలా ఉన్నారా? ఒకవేళ సిగ్గుతో ఇక్కడ చేతులు ఎత్తకపోయినా, తర్వాత వ్రాసి ఇవ్వండి. ఫంక్షన్ జరుగుతుంది కదా అప్పుడు ఇవ్వండి. ధైర్యం కావాలి అన్నవారికి విశేషట్యూషన్ పెడతాను. చదువులో బలహీనంగా ఉన్నవారికి ఏమి చేస్తారు? ట్యూషన్ పెడతారు కదా? మంచిది! మధువనం వారు చేతులు ఎత్తండి? మధువనం వారు అవార్డ్ తీసుకుంటారా? అందరూ ఎత్తారా? ట్యూషన్ అవసరం లేదా? తెలివైనవారు. మంచిది - బాప్‌దాదా లెక్క తీస్తారు. మధువనం వారికి శుభాకాంక్షలు. కోనకోనల నుండి స్నేహి, సహయోగి, సంబంధంలో ఉండే క్రొత్త, పాత పిల్లలు ఎవరైతే వచ్చారో వారికి బాప్‌దాదా మొదట వచ్చినందుకు శుభాకాంక్షలు ఇస్తున్నారు, రెండు మర్యాదలలో నడుస్తున్నందుకు కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. కొంతమంది చతురులు కూడా ఉంటారు కానీ ఎక్కువమంది మర్యాదలు పాలన చేసేవారే. ప్రవృత్తిలో ఉంటూ మర్యాదలలో నడిచేవారికి, మర్యాదలలో ఉండేవారికి మర్యాద యొక్క శుభాకాంక్షలు.

మంచిది - మాతలు మేము మాయకి వీడ్కోలు ఇస్తాము అని ధైర్యం పెట్టుకుంటున్నారా? ఒకవేళ అవును అంటే ఒక చేతితో చప్పట్లు కొట్టండి (చేతులు ఊపటం) . మంచిది - ప్రవృత్తిలో ఉండే పాండవులకు ధైర్యం ఉందా? అవార్డ్ తీసుకుంటారా? ఒక చేతితో చప్పట్లు కొట్టండి. బాప్‌దాదాకి కూడా సంతోషంగా ఉంది. బేహద్‌హాల్ కదా! బేహద్‌నషా ఎక్కుతుంది. విశ్రాంతిగా కూర్చునే స్థలం ఉంది కదా? దూరం నుండి చూడలేకపోతున్నాము అని నిందిస్తున్నారు. కానీ ఇప్పుడైతే ఇంకా విశ్రాంతిగా కూర్చుని వింటున్నారు, టి.వి లో చూస్తున్నారు. 9 లక్షలమంది తయారైపోతే ఏం చేస్తారు? అప్పుడు కూర్చోవడానికి స్థలం లభిస్తుందా? అందువలన ఎవరు ఎంత ముందు వచ్చారో అంత భాగ్యవంతులు. ఎలా అయితే మీరు ఇప్పుడు మొదటి వారి మహిమ చేస్తున్నారు కదా మీరు చాలా మంచివారు అని అదేవిధంగా అంతిమంలో వచ్చేవారు మీరు చాలా అదృష్టవంతులు అని మీ మహిమ చేస్తారు. వృద్ధి అయితే అవుతుంది కదా? లేకపోతే రాజధాని ఎలా తయారవుతుంది?

ఈ సంవత్సరం వీడ్కోలు మరియు శుభాకాంక్షలు యొక్క సంవత్సరం. మరియు ఈ సంవత్సరంలో ఏ పిల్లలైతే సంకల్పం చేసి ఆ సంకల్పాన్ని ప్రత్యక్షంలోకి తీసుకువస్తారో వారికి

Created by Universal Document Converter

బాప్‌దాదా యొక్క ఎగ్స్ట్రా సహయోగం లభిస్తుంది. మధ్యమధ్యలో డ్రామా పేపర్ తీసుకుంటుంది కానీ సంకల్పంలో ధృడత ఉండాలి. సంకల్పరూపి పాదం కదలకూడదు. అచంచలంగా ఉంటే కనుక బాప్‌దాదా యొక్క ఎగ్స్ట్రా సహాయం అనుభవం అవుతుంది. కేవలం తీసుకునే శక్తి ఉండాలి. ఒకే బలం, ఒకే నమ్మకం..... ఏది ఏమైనా తయారవ్వవలసిందే అనే సంకల్పరూపీ పాదం కదలకూడదు గట్టిగా ఉండాలి. అనేక రకాల విషయాలు వస్తాయి కానీ విమానంలో వెళ్తున్నప్పుడు మేఘాలు కిందే ఉండిపోతాయి మీరు పైకి ఎగిరిపోతారు. మేఘాలు ఒక మనోరంజన దృశ్యంగా అనిపిస్తాయి. అలాగే ఎన్ని కారు మేఘాల్లాంటి పరిస్థితులు వచ్చినా, దానిలో ఏ సమస్యకి అయినా సమాధానం కనిపించకపోవచ్చు కానీ ఈ మేఘాలు వచ్చింది వెళ్ళిపోవడానికే అనే ధృఢ నిశ్చయం ఉండాలి. ఈ మేఘాలు తొలగిపోయేవే కానీ ఉండిపోయేవి కాదు. ఇలా ఎగిరేకళ యొక్క స్థితిలో స్థితులవ్వండి. ఎంత దట్టమైన, కారు మేఘాలు వచ్చినా మీ ధృడతాబలంతో విజయం పొందండి. ఇది ఎలా అవుతుంది అని భయపడకండి. మంచే జరుగుతుంది ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు – ఎంత సమయం సమీపంగా వస్తుందో అంత క్రొత్త, క్రొత్త విషయాలు, సంస్కారాలు, కర్మలఖాతా పూర్తి చేయడానికి నల్లని మేఘాల రూపంలో వస్తాయి. ఇక్కడే అన్నీ పూర్తి అవ్వాలి. కొంతమంది పిల్లలు అంటున్నారు రోజురోజుకి ఇలాంటి విషయాలు ఎందుకు పెరిగిపోతున్నాయి? అని. ఏ పిల్లలకైతే ధర్మరాజుపురి దాటవలసిన అవసరం ఉండదో వారు సంగమయుగంలోనే అంతిమసమయంలో స్వభావ, సంస్కారాల రూపంలో ఇక్కడే కర్మలఖాతా పూర్తి చేసుకోవాలి. ధర్మరాజుపురికి వెళ్ళవలసిన అవసరం ఉండదు. మీ ఎదురుగా యమదూతలు రారు. ఈ విషయాలే యమదూతలు. ఇక్కడే సమాప్తి అవ్వాలి. జబ్బు బయటికి వస్తుంది అంటే సమాప్తి అవుతున్నదానికి గుర్తు, పైకి తెలియటం లేదు కానీ సమయం సమీపంగా వచ్చేకొలది వ్యర్ధసంకల్పాలు ఇంకా పెరిగిపోతున్నాయి అని అనుకోకండి. కానీ ఇవి సమాప్తి అయిపోవడానికి బయటికి వచ్చేస్తున్నాయి. వాటి పని బయటికి రావటం మరియు మీ పని ఎగిరేకళ ద్వారా, శక్తి ద్వారా పరివర్తన చేయటం. భయపడకండి. కొంతమంది పిల్లల యొక్క విశేషత ఏమిటంటే పైకి భయపడుతున్నట్లు కనిపించరు కానీ లోపల మనస్సులో భయపడిపోతూ ఉంటారు. బయటికి ఏమి లేదు, ఏమి లేదు అంటారు. కానీ లోపల దాని సెగ తగులుతూ ఉంటుంది. బాప్‌దాదా ముందే చెప్తున్నారు – భయానక విషయాలు వస్తాయి కానీ భయపడకండి. మీ శస్త్రాలను వదలకండి. భయపడేవారు చేతిలో ఏ వస్తువు ఉంటే ఆ వస్తువు కింద పడేస్తారు. అలాగే మనస్సులో భయం వచ్చినప్పుడు శస్త్రాలు, శక్తులు ఏవైతే ఉన్నాయో అవి క్రింద పడిపోతున్నాయి అంటే గుప్తం అయిపోతున్నాయి. ముందే తెలుసు కనుక భయపడకండి. త్రికాలదర్శి అవ్వండి, నిర్భయంగా అవ్వండి. బ్రాహ్మణ ఆత్మల సంపర్కంలో నిర్భయంగా అవ్వటం కాదు, మాయతో నిర్భయంగా అవ్వండి. సంబంధంలో స్నేహం మరియు నిర్మాణత ఉండాలి. ఎవరు ఎలా ఉన్నా మీరు మనస్సుతో స్నేహం ఇవ్వండి, శుభభావన ఉంచుకోండి దయ చూపించండి. నిర్మాణంగా అయ్యి వారిని ముందు పెట్టి ముందుకు తీసుకువెళ్ళండి. దీనినే కారణం అనే అశుభాన్ని సమాధానం అనే శుభంలోకి మార్చుకోండి. ఇది కారణం, కారణం, కారణం అని అనకండి. కారణం లేదా సమస్యను సమాధానంగా తయారు చేస్కోండి. బాప్‌దాదాకి ఒక విషయంలో అప్పుడప్పుడు నవ్వు వస్తుంది. ఏ విషయం గురించో తెలుసా? ఒకవైపు ప్రతిజ్ఞ చేస్తున్నారు – బాబా మేము ప్రకృతిజీత్ అని. ప్రకృతిని కూడా మార్చేస్తాము

Created by Universal Document Converter

అని చెప్తున్నారు కదా! ప్రకృతిని మారుస్తారు కదా? ఇలా ప్రతిజ్ఞ చేసేవారు ప్రకృతిని మారుస్తారు కానీ సంబంధ, సంపర్కంలో ఏవైనా విషయాలు వస్తే వాటిని సమాధాన పరుచుకోలేకపోతున్నారు. పరివర్తన చేసుకోలేకపోతున్నారు. నవ్వు వచ్చే విషయం కదా – ప్రకృతి జడం దానిని మార్చడానికి ప్రతిజ్ఞ చేస్తున్నారు. కానీ బ్రాహ్మణ ఆత్మలను పరివర్తన చేయలేకపోతున్నారు. మరలా ఏమి ఆలోచిస్తున్నారు? వారు అవ్వటంలేదు. వీరు తయారవ్వరు, మారరు అంటున్నారు. కనుక ప్రకృతిని ఎలా మారుస్తారు? స్వయం మారి ఇతరులను మార్చండి. వారు 100% తప్పు అయినా కానీ మీ ప్రతిజ్ఞ ఏమిటి? బాబాతో ఏమి ప్రతిజ్ఞ చేసారు? స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేస్తాము అని. ఇది జ్ఞాపకం ఉందా లేక మర్చిపోయారా? ఉంది అని అందరు అంటున్నారు. ఎలాంటి విషయాలు అయినా విషయాలను మార్చడానికి సహయోగం ఇవ్వండి కానీ వీరు మారరు అని మాత్రం సర్టిఫికెట్ ఇవ్వకండి. ఈ సర్టిఫికెట్ ఇచ్చే అధికారం ఎవరిచ్చారు మీకు? ఇలా అవ్వకూడదు, ఇది సరైనది కాదు అని అంటున్నారు. మిమ్మల్ని ఎవరు న్యాయమూర్తిగా చేశారు? మీకు మీరే న్యాయమూర్తి సీట్‌లో కూర్చుండిపోతున్నారా? అయితే ఇలా అవుతున్నారు లేకపోతే న్యాయవాది అయిపోతున్నారు చాలా చట్టాలు, నియమాలు చెప్తున్నారు, ఇలా కాదు అలా, అలా కాదు ఇలా అని వాదిస్తున్నారు. ఇలా న్యాయవాదిగా కాకండి మరియు న్యాయమూర్తిగా కూడా కాకండి. ఈ అధికారం బాబా ఎవరికీ ఇవ్వలేదు. నిమిత్తం అయినవారి సహయోగం తీసుకోండి. ఆ నిమిత్త ఆత్మలు కూడా బాబా సలహా ప్రకారం చేస్తారు. తమ మన్మతానుసారం చేయరు.

ఈ సంవత్సరంలో ఈ విషయాలన్నింటినీ సమాప్తి చేయండి అంటే మనస్సుతో పరివర్తన చేయండి. తొలగించండి. పెద్దవారికి విషయాన్ని చెప్పారు, మీ భాధ్యత అయిపోయింది అంతే. మీరు పరివర్తన చేయలేకపోతే నిమిత్త ఆత్మలకు చెప్పటం మీ కర్తవ్యం. అంతేకానీ నియమాన్ని మీ చేతుల్లోకి తీసుకోకండి. అప్పుడే అవార్డుకి పాత్రులుగా అవుతారు. కనుక సదా ఉత్సాహంలో ఉండండి, ఉత్సాహం పెంచుకోండి. ఇదే స్మృతిని బాప్‌దాదా ప్రత్యక్షం చేస్తున్నారు. ఎప్పుడైతే స్వయం ఉత్సాహంలో ఉంటారో అప్పుడు అందరి చేతిలో చేయి అంటే మనస్సు స్నేహం యొక్క చేతిలో చేయి కలిసి నాట్యం చేస్తారు, సంతోషంగా ఉంటారు. దీనినే చేతిలో చేయి కలవటం అంటారు. స్నేహం ఏమైనా చేయగలదు. పరమాత్మ స్నేహం, పరమాత్మ ప్రేమ చేయలేనిది ఏది? అసంభవం అనేది బ్రాహ్మణుల డిక్షనరీలోనే లేదు. ఉత్సాహం ఉన్నవారు ఎప్పుడూ ఏ విషయంలో నిరాశ చెందరు, బలహీనం అవ్వరు.

**నలువైపుల పరమాత్మ ప్రేమ యొక్క సుఖమయ, ఆనందమయ ఊయలలో ఊగేవారికి, లక్కీ మరియు లవ్లీ ఆత్మలకు, సదా ధృడసంకల్పం ద్వారా సమాధాన స్వరూప శ్రేష్ఠ ఆత్మలకు, సదా పరమాత్మ అవార్డు తీసుకోవడానికి పాత్రులు అయ్యే హీరో పాత్రధారి ఆత్మలకు, సదా బాప్‌దాదా యొక్క పాలనకు రిటన్ ఇచ్చే హృదయసింహాసనాధికారి అయ్యే ఆత్మలకు, బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల కంటే ఎక్కువ ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

## ఈ క్రొత్త సంవత్సరాన్ని ముక్తి సంవత్సరంగా జరుపుకోండి సఫలం చేసుకోండి, సఫలత పొందండి ...31-12-97

ఈరోజు బాప్‌దాదా తన నవజీవితం గల శ్రేష్ట ఆత్మలకు, నవయుగ రచయితలు అయిన ఆత్మలకు నవ సంవత్సరం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రపంచం వారికి క్రొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది, పిల్లలైన మీకు క్రొత్తయుగం స్మృతి వస్తుంది. ఎలా అయితే క్రొత్త సంవత్సరం రేపు రానున్నదో అదేవిధంగా క్రొత్తయుగం కూడా రేపు రానున్నది. మా క్రొత్తయుగం వచ్చేస్తుంది అని స్మృతి వస్తుందా? ఎలా అయితే ఈనాటి క్రొత్త సంవత్సరం గురించి మనుష్య ఆత్మలకి మనస్సులో సంతోషం, అల్పకాలిక ఉత్సాహం ఉందో అదేవిధంగా మీకు క్రొత్తయుగం రానున్నది అని సదాకాలిక సంతోషం ఉంది. డ్రామానుసారం ఈరోజు మరియు రేపటి విషయం, ఇలా స్పష్ట స్మృతి అవుతుందా? లేక కేవలం క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికే వచ్చారా? క్రొత్త సంవత్సరం క్రొత్త యుగం యొక్క స్మృతినిస్తుంది, రేపు మనం ఏవిధంగా అవుతాము అని మనస్సులో ఉత్సాహ, ఉల్లాసాలు ఉన్నాయా? మీ క్రొత్త శరీర రూపి వస్త్రం సదా ఎదురుగా వస్తుందా? క్రొత్తయుగంలో మీ క్రొత్త శరీరం ఎంత సుందరంగా ఉంటుందో జ్ఞాపకం ఉందా? ఎటువంటి యుగం, ఎటువంటి రాజ్యం ఎలా ఉండేది, ప్రకృతి దాసీగా ఎలా ఉండేదో, సతోప్రదానంగా ఉండేదో ఆ రాజ్యాధికారి స్థితి యొక్క స్మృతి స్పష్టంగా ఉందా? ఆ క్రొత్త ప్రపంచం ఎంత సుందరంగా ఉండేదో కనిపిస్తుందా? ఒక సెకనులో మీ రాజ్యాధికారి స్థితి అనుభవం చేసుకోగలుగుతున్నారా? ఒక సెకనులో క్రొత్త ప్రపంచంలోకి వెళ్ళిపోండి. వెళ్ళటం వస్తుందా? ఎన్నిసార్లు ఆ రాజ్యాధికారం పొందారో స్మృతి ఉందా? మీ రాజ్యం ఎంత ప్రియమైనదో అనుభవం చేసుకోండి, అతీతమైనది కూడా, ప్రియమైనది కూడా! ఒక సెకనులో మీ యొక్క రాజ్యం, మీ యొక్క విశ్వ రాజ్యాధికారం స్మృతిలోకి రావాలి, వారు క్రొత్త సంవత్సరంలో ఒకరికొకరు అల్పకాలిక బహుమతులు ఇచ్చుకుంటారు. మరియు బాబా మీకు క్రొత్తయుగాన్ని, విశ్వరాజ్యాధికారాన్ని బహుమతిగా ఇస్తున్నారు. బాబా ద్వారా మీకు ఈ అవినాశి బహుమతి లభించటం అనేది స్థిరమైన విధిగా అవుతుంది, ఈ విధిని ఎవరూ తప్పించలేరు. అచంచలమైనది మరియు అఖండితమైనది. ఇటువంటి బహుమతి లభించింది కదా? ఈ బహుమతిని జాగ్రత్తగా ఉంచుకోవాలి. దొంగలెవరూ ఈ బహుమతిని తీసుకువెళ్ళకూడదు. అందరి దగ్గర డబల్‌లాక్ ఉంది కదా! ఈరోజులలో సింగిల్‌లాక్ పని చేయటంలేదు డబల్‌లాక్ కావాలి. గాడ్రేజ్ లాక్ కాదు, గాడ్ (దేవుని) యొక్క లాక్ కావాలి. ఎవరు తీయలేనటువంటి లాక్ గాడ్ ఇచ్చారు. ఒకవేళ బలహీనంగా ఉంటే దొంగలు వచ్చేస్తారు. దొంగలు కూడా తెలివైనవారు ఈరోజు వీరి లాక్ బలహీనంగా ఉంది అని వారికి కూడా తెలిసిపోతుంది అందువలన బలహీనంగా అవ్వకూడదు. ఈ క్రొత్త సంవత్సరంలో స్వయం పట్ల, ఇతరుల పట్ల ఏదైనా కొత్త ప్లాన్ తయారుచేసారా? కాన్ఫరెన్స్ చేయటం, డైలాగ్ చేయటం ఇవన్నీ అయిపోయాయి. ఏదైనా కొత్త ప్లాన్ తయారుచేసారా? బాప్‌దాదా ఈ క్రొత్త సంవత్సరంలో దేశ, విదేశాలలో వైరైటీ వర్గాల, విశేష ఆత్మల యొక్క పుష్పగుచ్ఛం చూడాలని అనుకుంటున్నారు. వర్గాల యొక్క సేవ చాలా చేసారు కదా! ఇప్పుడు ప్రతి వర్గం యొక్క ఒక్కొక్క రత్నాన్ని తయారు చేయండి ఒక వర్గం కూడా మిస్ అవ్వకూడదు. ఎందుకు? ఇప్పుడు అంతిమ సమయం సమీపంగా

Created by Universal Document Converter

వస్తుంది కనుక మా వర్గం ఉండిపోయింది అని ఏ వర్గం వారు కూడా నిందించకూడదు. ఒక్కొక్క వర్గంలో విశేష ఆత్మలను తయారుచేయాలి, వారు మైక్‌గా పని చేయాలి, ఎందుకంటే సమయం సమీపంగా వచ్చేకొలదీ అన్ని ధర్మాల వారి, అన్ని వర్గాల వారి నోటినుండి ఒకే ధ్వని వస్తుంది – తండ్రి వచ్చారు అని. ఎందుకంటే ఈ సంగమయుగంలోనే సర్వ ధర్మస్థాపక ఆత్మలకి, అన్ని వర్గాల వారికి బీజం వేయాలి. ఇంత శక్తి వారిలో వచ్చిన తర్వాత మరలా తమతమ సమయాలలో ఆ వర్గం లేక ధర్మం యొక్క స్థాపనకి నిమిత్తం అవుతారు. అన్ని బీజాలు మీరే తయారుచేయాలి. అప్పుడు వారు తమ తమ సమయాలలో ఆయా వర్గాలకు నిమిత్తం అవుతారు. ఎందుకంటే బీజం బాబా మరియు బ్రాహ్మణ ఆత్మలు కాండం, సర్వ ఆత్మలు బీజం మరియు కాండం నుండే వస్తాయి. విదేశీయులు మరియు దేశీయులు ఈవిధమైన పుష్పగుచ్ఛం బాబా దగ్గరకి తీసుకురండి. ఒక్కొక్క ఉదాహరణని తీసుకురండి, వారి ద్వారా అనేకులు స్వతహాగానే వస్తారు. కానీ ఒక్కొక్క పవర్‌ఫుల్ మైక్‌ని తయారుచేయాలి. ఇలా బీజం అనండి లేక ధర్మం లేక వర్గం వారిని ఇలా వెరైటీ పుష్పగుచ్ఛాన్ని తయారుచేయాలి. ఒకరు కూడా మిస్ అవ్వకూడదు అప్పుడే విశ్వకళ్యాణకారి లేదా సర్వాత్మల ఉద్ధరణకి నిమిత్తమైన ఆత్మలు అని అంటారు. ఒక శాఖ కూడా తక్కువ అవ్వకూడదు. అన్ని శాఖలూ కావాలి. మీ క్రొత్త ప్రపంచంలో ఏ వర్గాలు ఉండవు కానీ ఆ ఆత్మలు కూడా ద్వాపరయుగంలో లేక కలియుగంలో స్థాపనకి నిమిత్తం అవుతారు కనుక వారికి కూడా శక్తి మీ నుండే లభించాలి. ఎలా అయితే ధర్మపితలందరు బాబా ప్రత్యక్షత జెండా ఎగరవేయడంలో సహయోగి అవుతారో అదేవిధంగా అన్ని వర్గాల వారు కూడా ప్రత్యక్షతా జెండా ఎగురవేయడంలో సహయోగి అవుతారు. అప్పుడే సర్వుల సహయోగంతో సుఖమయ ప్రపంచం అంటారు. సహయోగి అవుతున్నారు కానీ ఇప్పుడు విశేష ఆత్మలను సహయోగిగా చేయండి. నిమిత్తంగా చేయండి. ఏమి చేయాలో అర్థమైందా? విదేశంలో కూడా ఇప్పుడు వి.ఐ.పి, లేక ఐ.పిల సంబంధం సహజం అయిపోయింది కదా! కష్టం కాదు కదా? కష్టమా లేక సహజమా? మీరందరు మరలా రెండవ క్రొత్త సంవత్సరంలోకి వచ్చేసరికి బాప్‌దాదా ఆ సంవత్సరం యొక్క బహుమతిగా ఈ పుష్పగుచ్ఛాన్ని చూడాలని అనుకుంటున్నారు. ఒక సంవత్సర సమయం ఇచ్చాను, తక్కువ కాదు. దేశీయులు మరియు విదేశీయులు కూడా చేస్తారా? (అలాగే) తప్పకుండా చేస్తాము. అయిపోయే ఉంది అని చెప్పండి మీరు కేవలం నిమిత్తం అవ్వాలి అంతే. డబల్‌విదేశీయులు చెప్పండి? విదేశీయులు అందరూ చప్పట్లు కొట్టండి. మొదట దేశీయులు తయారుచేస్తారో లేక విదేశీయులు తయారు విదేశీయులు తయారు చేస్తారో చూస్తాను. ఎంత పెద్ద పుష్పగుచ్ఛం తయారుచేస్తారో కూడా చూస్తాను. సరేనా? నలువైపుల వింటున్నారు. విదేశం వారు, దేశం వారు కూడా వింటున్నారు. ఇప్పుడు ఉత్సాహం వస్తుంది. ఇది చేస్తాము, ఇది చేస్తాము అని మనస్సులో ప్లాన్ తయారుచేసుకుంటున్నారు. మంచిది – ఇది విశ్వసేవ గురించి.

స్వయం కోసం ఏమి చేస్తారు? అది కూడా ప్లాన్ తయారుచేసుకుంటారు కదా? ఎందుకంటే స్వ కళ్యాణం యొక్క ప్లాన్ శ్రేష్టంగా తయారు చేసుకోకపోతే విశ్వకళ్యాణంలో శక్తి లభించదు. బాప్‌దాదా అందరి మనస్సులో ఉత్సాహ, ఉల్లాసాలను చూసి చెప్తున్నారు – గోల్డెన్‌జూబ్లీ వారైనా, సిల్వర్ జూబ్లీ వారైనా, ఇక ఏ జూబ్లీ వారైనా అందరు మనస్సుతో ఉత్సాహ ఉల్లాసాలతో ప్రతిజ్ఞ చేశారు – మేము బాబా సమానంగా అయ్యి చూపిస్తాము అని. ఈ ప్రతిజ్ఞ చేసారు కదా?

Created by Universal Document Converter

డబల్‌విదేశీయులు చేశారా? (అందరూ చేతులు ఊపారు) మంచిది, శుభాకాంక్షలు. ప్రతిజ్ఞ అయితే చాలా మంచిగా, చాలా మధురంగా, చాలా ప్రియంగా, చాలా శక్తిశాలిగా చేసారు. ఇప్పుడు కేవలం నిలుపుకుంటూ ఉండాలి. ప్రతిజ్ఞ చేసేవారు ఆ సమయంలో చాలా మంచిగా చేస్తున్నారు, చాలా ఉత్సాహ ఉల్లాసాలతో చేస్తున్నారు. ధైర్యం కూడా చాలా మంచిగా పెట్టుకుంటున్నారు, కానీ మరలా ఏమి అవుతుంది? అప్పుడప్పుడు మాయ ఎలుక రూపంలో వస్తుంది, అప్పుడప్పుడు పిల్లి రూపంలో వస్తుంది. పిల్లి ఏమి చేస్తుంది? మ్యావ్, మ్యావ్ అంటుంది కదా! పిల్లలు ఏమి చేస్తున్నారు? నేను, నేను, నేను, (మై మై) ఇలా పిల్లిలా మ్యావ్, మ్యావ్ అనకూడదు. ఎలుక ఏమి చేస్తుంది? తెలివిలో లేనివారిని కరుస్తుంది. అలాగే మాయ కూడా పిల్లల ఖజానాను కరిచి తినేస్తుంది. అప్పుడప్పుడు సింహంరూపంలో వస్తుంది, సింహం ఏమి చేస్తుంది? నిర్భయంగా ఉన్నవారిలో భయం పుట్టిస్తుంది అలాగే సర్వశక్తివంతుని పిల్లలను బలహీనంగా చేసేస్తుంది. ఇలా రానివ్వకండి, డబల్‌లాక్ వేసి ఉంచండి. ఈ సంవత్సరం దేనినీ రానివ్వకూడదు. ఈ సంవత్సరాన్ని అన్ని విషయాలనుండి ముక్తి సంవత్సరంగా జరుపుకోండి. ఎప్పుడైతే ముక్తి సంవత్సరం జరుపుకుంటారో అప్పుడు ముక్తిధామానికి వెళ్తారు. దీని కొరకు ఏమి చేస్తారు? చాలా చిన్న విషయం, పెద్దవిషయం కాదు. బాప్‌దాదా కేవలం చిన్న స్లోగన్ ఇస్తున్నారు – " సఫలం చేసుకోండి, సఫలత పొందండి" అర్థమైందా! ఏమి సఫలం చేసుకోవాలి? మీ దగ్గర ఏవైతే ఉన్నాయో, మీ ఆస్తి ఉంది కదా – సమయం, సంకల్పం, శ్వాస లేదా తనువు, మనస్సు, ధనం సఫలం చేసుకోండి, వ్యర్థంగా పోగొట్టుకోకండి, జీవితం కోసం దాచుకుని ఉంచుకోకండి. సంకల్పాన్ని కూడా సఫలం చేసుకోండి. ఒక్కొక్క సంకల్పం మీ యొక్క ఆస్తి. ఎలా అయితే స్థూలధనం ఆస్తియో అదేవిధంగా సూక్ష్మ ఆస్తి – సమయం, శ్వాస, సంకల్పం. ఒక సంకల్పం కూడా వ్యర్థంగా పోకూడదు, సఫలం చేసుకోవాలి. మనస్సు ద్వారా, వాచా ద్వారా, కర్మ ద్వారా – ఎంత సఫలం చేసుకున్నాను అని పరిశీలించుకోండి. ఎంత జమ చేసుకున్నాను? మరియు బాప్‌దాదా ఈ సంవత్సరం వరదానం ఇస్తున్నారు – సఫలం చేసుకోండి మరియు కోటిరెట్లు సఫలత అనుభవం చేసుకోండి. ఈ ప్రత్యక్షఫలం స్వతహాగా లభిస్తుంది. సత్యమైన మనస్సు ఉంటే చాలు. సత్యమైన మనస్సుకి భోళానాథ్ బాబా సహజంగా రాజీ అవుతారు. అందువలన సఫలం చేసుకోండి. జ్ఞానధనం, శక్తులధనం, గుణాలధనం ప్రతి సమయం జమ చేసుకోండి. సఫలం చేసుకోవటం వస్తుందా లేక దాచుకోవటం, సంభాళించుకోవటం వస్తుందా? దాచుకోకండి. సఫలం చేసుకోండి. అకస్మాత్తుగా అన్నీ జరుగుతాయి, ఎవరెడీగా ఉండాలి. మీ దగ్గర ఏవైతే ఉన్నాయో వాటిని సఫలం చేసుకోండి. బాప్‌దాదాకి అవసరం లేదు కానీ మీ కోసం మీరు జమ చేసుకోండి. బాప్‌దాదా అయితే దాత. సఫలం చేసుకోవటం అంటే జమ చేసుకోవటం ఎందుకంటే బాప్‌దాదా సమయప్రమాణంగా ప్రతి బిడ్డ యొక్క జమాఖాతా చూసారు, ప్రతి ఒక్కరి జమాఖాతా బాబా దగ్గర ఉంది. కనుక జమాఖాతాలో ఏమి చూసారు? కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు – మేము చాలా జమ చేసుకున్నాము, అది జమ చేసుకున్నాము, ఇది జమ చేసుకున్నాము అని చాలా వర్ణన చేస్తున్నారు కానీ బాబా యొక్క ఖాతాలో వారు ఎంత భావిస్తున్నారో, ఎంత చెప్తున్నారో దానికంటే తక్కువ జమ అవుతుంది. ఎందుకు? అదే మొదటి పాఠం – " నేను మరియు నాది" నేను చేసాను, ఇది నా సేవ, ఇది నా కార్యం. కనుక ఇలా జమ చేసుకునే సమయంలో చాలా జమ చేసుకుంటున్నాము

Created by Universal Document Converter

అని భావిస్తున్నారు కానీ అది స్వతహాగా జమఖాతా నుండి తొలగి వ్యర్థఖాతాలో జమ అయిపోతుంది. ఇది ఆటోమేటిక్ సూక్ష్మ మిషనరీ. బాబా చేయించారు, బాబా సేవ, నా సేవ కాదు, నేను చేసాను అని కాదు. నేను ఇది చేసాను, నేను ఇది చేస్తాను ఇలా నేను, నేను అని వర్ణన చేయకండి. బాబా, బాబా అంటే కోటిరెట్లు జమ అవుతుంది. నేను, నాది అంటే అది ట్రాన్స్‌ఫర్ అయ్యి వ్యర్థఖాతాలో జమ అయిపోతుంది. ఈ ఆటోమేటిక్ మిషనరీ చాలా వేగంగా పని చేస్తుంది. మీకు తెలియదు కూడా. దీని యొక్క పరిశీలన కూడా సత్యమైన మనస్సుతో చేసుకోవాలి. నేను అనే భావానికి అతీతం అయ్యి చేయించేవారు చేయిస్తున్నారు. ఆదిరత్నాలకు ఆదిలో సేవలోకి వచ్చినప్పుడు ఏ భావం ఉండేది? ఏ మాట వచ్చేది? నేను అనే బావం ఉండేదా? బాబా అన్నారు అప్పుడే వారసులుగా అయ్యారు. ఈనాడు సేవకు ఆది అయ్యారు అంటే అది బాబా, బాబా అని అనిన దాని యొక్క ఫలితానికి రుజువు. ఇప్పుడు బాప్‌దాదా దగ్గరికి వారసుల క్వాలిటీ తక్కువ వస్తున్నారు. ఎందుకు? బాబా మరియు నేను అనేది కలిసిపోతుంది. అందువలన బాప్‌దాదా ఈ సంవత్సరం విశాల మనస్సుతో వరదానం ఇస్తున్నారు – ఎంత జమ చేసుకోవాలంటే అంత జమ చేసుకోండి, జమ చేసుకోండి, జమ చేసుకోండి. సఫలం చేసుకోండి, సఫలతామూర్తి అవ్వండి. మంచిది!

సర్వ నవయుగ విశ్వ అధికారులకు, నవజీవితం ద్వారా విశ్వాన్ని పరివర్తన చేసు ఆత్మలకు, సదా సఫలం చేసుకోవటం ద్వారా సఫలతామూర్తి అయ్యే ఆత్మలకు, సదా స్వయం చేసిన ప్రతిజ్ఞలను సాకారంలోకి తీసుకువచ్చే అచంచల, అఖండ స్వరూప ఆత్మలకు, సదా క్రొత్త సంవత్సరం మరియు క్రొత్త యుగం స్థాపన యొక్క శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. వెనువెంట ధైర్యం పెట్టుకుని ధైర్యం ద్వారా ముందుకు వెళ్ళి సహాయం పొందేవారికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter